/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ | సోమవారం • 13-3-2022 • సంపుటి:7 • సంచిక:42 • పేజీలు:12 • వెల:రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

ఫాల్గుణమాసం, సోమవారం, తిథి: షష్ఠి, సా.9.27 వరకు, నక్షత్రం: అనురాధ, ఉ.8.21 నుంచి రేపు ఉ.8.13 వరకు, వర్జ్యం: మ.12.20-1.55 వరకు, దుర్ముహూర్తం: మ.12.01-12.49 వరకు, రాహుకాలం: ఉ.7.58-9.27 వరకు

## స్వలింగ సంపర్కుల వివాహానికి చట్టబద్ధత కల్పించలేం..

### సుప్రీంకోర్టులో కేంద్రం అఫిడవిట్



**న్యూఢిల్లీ, మార్చి 12:** స్వలింగ సంపర్కుల వివాహానికి చట్టబద్ధత కల్పించలేమని కేంద్రం స్పష్టం చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. స్వలింగ సంపర్కుల వివాహాలు, భిన్న లింగాలకు చెందిన వారి పెళ్లిళ్లు వేర్వేరుగా ఉంటాయని పేర్కొంది. స్వలింగ సంపర్కులు భాగస్వాములుగా జీవించడం నేరం కాదని, అయితే దీన్ని భర్త, భార్య పిల్లలతో కూడిన భారతీయ కుటుంబ యూనిట్‌తో ..మిగతా 2లో

## ఎస్వీబీ పతనం భారత స్టార్టప్‌లకు పెద్ద దెబ్బే..

### నిపుణుల అంచనా!




**వాషింగ్టన్, మార్చి 12:** ప్రధానంగా అంకుర సంస్థలకు నిధులు సమకూర్చే సిలికాన్ వ్యాలీ బ్యాంక్ పతనం భారత స్టార్టప్ రంగంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ ఉదంతం ఒక్క రాత్రిలోనే దేశ అంకుర పరిశ్రమలో తీవ్ర అస్థిరతను నింపిందని ప్రముఖ వెంచర్ క్యాపిటలిస్ట్ ..మిగతా 2లో



## భారత ప్రజాస్వామ్యంపై ప్రశ్నలు లేవనెత్తడం దురదృష్టకరం..

### రాహుల్‌పై ప్రధాని మోదీ ధ్వజం

**బెంగళూరు, మార్చి 12:** భారతదేశంలో ప్రజాస్వామ్యంపై తాను చేసిన వ్యాఖ్యలు కర్ణాటక, భారతదేశం, దేవుడిపై దాడి అని ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై మండిపడ్డారు. లండన్ నేలపై భారత ప్రజాస్వామ్యంపై ప్రశ్నలు తలెత్తడం దురదృష్టకరం అని కర్ణాటక పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ అన్నారు. ఈ వ్యక్తులు భగవాన్ బసవేశ్వరుడిని, కర్ణాటక ప్రజలను, భారతదేశ ప్రజలను అవమానిస్తున్నారు. అలాంటి వారికి ..మిగతా 2లో

# బీఆర్ఎస్‌ను బలోపేతం చేయాలి



వీలైనంత వరకు ప్రజల్లోనే వుండాలి

పార్టీ శ్రేణులతో ఆత్మీయ సమ్మేళనాలు

ఏప్రిల్లో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాటికి ఈ ఆత్మీయ సమ్మేళన నిర్వహణ పూర్తి కావాలి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ కీలక ఆదేశాలు

**హైదరాబాద్, మార్చి 123 (మనం న్యూస్):** భారత రాష్ట్ర సమితిని మరింత బలోపేతం చేయాలని, ప్రజాప్రతినిధులు వీలైనంత వరకు ప్రజల్లోనే ఉండాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులతో ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించాలని సూచించారు. ఈ మేరకు కేటీఆర్ ఆదివారం పార్టీ జిల్లా అధ్యక్షులు, జనరల్ సెక్రెటరీలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. భారత రాష్ట్ర సమితిని మరింత బలోపేతం చేస్తూ.. 60 లక్షల పార్టీ శ్రేణులను మరింత చైతన్యపరిచేలా విస్తృతంగా కార్యక్రమాలను చేపట్టాలని పార్టీ నిర్వహించిందని, సీఎం కేసీఆర్ సూచనల మేరకు పార్టీ కొన్ని కార్యక్రమాలను రూపొందించినట్లు తెలిపారు. పార్టీలో పనిచేసే కిందిస్థాయి కార్యకర్త నుంచి మొదలుకొని ప్రజాప్రతినిధులు, రాష్ట్ర స్థాయి నాయకులందరి మధ్య ఒక ఆత్మీయ అనుబంధాన్ని బలోపేతం చేయనున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలమన్న ఆయన.. వారితో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలన్నారు. ఇందుకు ఎమ్మెల్యేలు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రతీ పది గ్రామాలను యూనిట్‌గా తీసుకొని ఎమ్మెల్యేలు పార్టీ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించాలని కోరారు. పట్టణాల్లో ఒక్కో పట్టణానికి, లేదంటే డివిజన్లను కలుపుకుని ఈ సమ్మేళనాలు నిర్వహించాలన్నారు. సమ్మేళనాల్లో స్థానిక ఎంపీలను, ఎమ్మెల్సీలను, ఎమ్మెల్యేలను, కార్పోరేషన్ చైర్మన్లను, డీసీసీబీ, డీసీఎంఎస్ తదితర పార్టీ ముఖ్యులను కలుపుకొని పోవాలన్నారు.

**ఆవిర్భావ దినోత్సవం నాటికి పూర్తయ్యేలా..**

ఆత్మీయ సమ్మేళనాలను రెండు నెలల్లోగా పూర్తి చేయాలని, ఏప్రిల్లో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాటికి ఈ ఆత్మీయ సమ్మేళన నిర్వహణ పూర్తి కావాలన్నారు. ఈ దిశగా జిల్లా అధ్యక్షులు తమ పరిధిలోని అన్ని గ్రామాలను కవర్ చేసేలా, పది గ్రామాలకు ఒక యూనిట్లుగా విభజించి, ఆయా యూనిట్లలో జరిగే ఆత్మీయ సమ్మేళనాలకు సంబంధించిన సంపూర్ణమైన షెడ్యూల్ (క్యాలెండర్) పార్టీకి వెంటనే అందించాలన్నారు. ఏ రోజు ఏయే యూనిట్లో, ఎక్కడ ..మిగతా 2లో



## వ్యూహాలతో అధికార, విపక్షాలు సిద్ధం

### నేటి నుంచి రెండో విడత బడ్జెట్ సమావేశాలు..

**న్యూఢిల్లీ, మార్చి 12:** పార్లమెంట్ బడ్జెట్ రెండోవిడత సమావేశాలు సోమవారంనుంచి మొదలుకానున్నాయి. దీంతో ఉభయసభల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై అధికార, విపక్ష పార్టీలు సిద్ధమయ్యాయి. ముఖ్యంగా ఫైనాన్స్ బిల్లు ఆమోదం పొందడమే ప్రాధాన్యంగా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంటే.. ప్రతిపక్షాలు మాత్రం కేంద్ర దర్యాప్తు సంస్థల తీరు, అదానీ వ్యవహారం, ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి అంశాలతో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు సన్నద్ధమయ్యాయి. రెండోదఫా బడ్జెట్ సమావేశాలు మార్చి 13న మొదలై ఏప్రిల్ 6వరకు కొనసాగనున్నాయి. ఇందులో భాగంగా ఉభయసభల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు ప్రతిపక్ష పార్టీలు సోమవారం ఉదయం 10గంటలకు పార్లమెంట్ ప్రాంగణంలో సమావేశం కానున్నాయి. ముఖ్యంగా అదానీ-హిండెన్‌బర్గ్ అంశంపై ప్రభుత్వం నుంచి సమాధానం రాబట్టేందుకు పోరాటం చేస్తామని కాంగ్రెస్ నేత కె.సురేష్ పేర్కొన్నారు. దీనిపై సంయుక్త పార్లమెంటరీ సంఘం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. బీజేపీ ప్రత్యర్థి పార్టీలకు చెందిన నేతలనే లక్ష్యంగా కేంద్ర దర్యాప్తు సంస్థలను ..మిగతా 2లో



## కారు టైరు పేలడం మానవ నిర్లక్ష్యమే..

### బీమా సంస్థ పరిహారం చెల్లించాల్సిందే..! బాంబే హైకోర్టు తీర్పు

**ముంబయి, మార్చి 12:** వాహనం టైరు పేలడం యాక్ట్ ఆఫ్ గాడ్ కాదని.. అది మానవ నిర్లక్ష్యమేనని బాంబే హైకోర్టు అభిప్రాయపడింది. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి బీమా సంస్థ పరిహారం అందించాలని ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పును సమర్థించింది. కారు ప్రమాదంలో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోవడం విపత్తు కిందకే వస్తుందని, అందుకు పరిహారం చెల్లించేందుకు నిరాకరిస్తూ ఓ బీమా ..మిగతా 2లో

# సీఎం కేసీఆర్‌కు స్వల్ప అస్వస్థత..

### గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు



**హైదరాబాద్, మార్చి 12 (మనం న్యూస్):** ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివారం ఉదయం స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. కడుపులో కొంచెం నొప్పిగా ఉందని చెప్పడంతో కుటుంబసభ్యులు ఆయనను గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ ఏఐజీ ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి సీఎంకు కావాల్సిన అన్ని వైద్య పరీక్షలు చేయించారు. సీటీ స్కాన్, ఎండోస్కోపీ పరీక్షలు కూడా నిర్వహించారు. ఈ పరీక్షల్లో సీఎంకు కడుపులో చిన్న అల్సర్ ..మిగతా 2లో

# ఉగ్రవాదాన్ని అణచివేస్తాం

### కలిసికట్టుగా పనిచేస్తే తెలంగాణలో అధికారం తథ్యం

కేంద్ర హోం మంత్రి అమిత్‌షా

అమిత్‌షా విమానానికి సాంకేతిక లోపం




**హైదరాబాద్, మార్చి 123 (మనం న్యూస్):** పటిష్ఠ భద్రతతో దేశ ఆర్థిక ప్రగతిలో పారిశ్రామిక భద్రతా బలగాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. హైదరాబాద్ హకీంపేటలో నిర్వహించిన సీఐఎస్ఎఫ్ 54వ రైజింగ్ డేకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత భద్రతా బలగాల నుంచి అమిత్‌షా గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదం, వేర్పాటువాదం సహా దేశ వ్యతిరేక కార్యకలాపాలను ఉక్కుపాదంతో అణచివేసే వైఖరిని రానున్న రోజుల్లోనూ కొనసాగిస్తామని స్పష్టం చేశారు. జమ్మూకశ్మీర్, ఈశాన్య రాష్ట్రాలు, వామపక్ష ప్రభావిత ప్రాంతాల్లో హింస గణనీయంగా తగ్గుతూ వస్తోందని.. అందుకే ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని అమిత్‌షా చెప్పారు. ఉగ్రవాదులు, వేర్పాటువాదుల సంఖ్య తగ్గడమే కాకుండా లొంగిపోయి జనజీవన స్రవంతిలో వారు కలిసిపోతున్నారన్నారు. రైజింగ్ డే సందర్భంగా సీఐఎస్ఎఫ్ ..మిగతా 2లో



## ఆయనతో నాకు ఆత్మీయ అనుబంధం ఉంది

### వెంకయ్యను మరికొన్నాళ్లు కేంద్ర మంత్రిగా కొనసాగించాల్సింది

### సూపర్‌స్టార్ రజనీకాంత్

**చెన్నై, మార్చి 12:** మాజీ ఉపరాష్ట్రపతి, తన స్నేహితుడు వెంకయ్యనాయుడును ఉద్దేశిస్తూ సూపర్‌స్టార్ రజనీకాంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2017లో వెంకయ్యకు ఉపరాష్ట్రపతి పదవి ఇవ్వడం తనకు నచ్చలేదన్నారు. శనివారం రాత్రి చెన్నైలోని మ్యూజిక్ అకాడమీలో జరిగిన సేఫియన్స్ హెల్త్ ఫౌండేషన్ రజతోత్సవాల్లో వెంకయ్యనాయుడితో కలిసి పాల్గొన్న ఆయన ఈ మేరకు తన మనసులోని ..మిగతా 2లో

## పారిపోయిన ఎమ్మెల్యే ఎవరో చెప్పుకోండి చూద్దాం?

### కిషన్‌రెడ్డికి కేటీఆర్ కౌంటర్..




**హైదరాబాద్, మార్చి 12 (మనం న్యూస్):** సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే మంత్రి కేటీఆర్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మధ్య ట్వీట్ వార్ నడుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై కిషన్ రెడ్డి ట్వీట్ చేయగా.. కేంద్ర ప్రభుత్వ పనితీరుపై మంత్రి కేటీఆర్ అదే విధంగా కౌంటర్ ఇచ్చారు. అసలు మ్యాటర్‌లోకి వస్తే.. మిలియన్ మార్చ్ గుర్తు చేస్తూ మంత్రి కిషన్ రెడ్డి ట్వీట్ చేశారు. మిలియన్ మార్చ్‌కు సుభిక్ష కాలం గడిచిందన్నారు. కేసీఆర్ నియంతృత్వ పాలనలో కనీస గుర్తింపు లేకపోవడం ..మిగతా 2లో

## కేసీఆర్ ప్రజలను దోచుకుంటున్నాడు



లిక్కర్ స్కామ్‌లో కేసీఆర్ బిడ్డ కవిత ప్రధాన సూత్రధారి

బీజేపీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ తరుణ్ చుగ్

**మహబూబాబాద్ టౌన్, మార్చి 12 (మనం న్యూస్) :** మహబూబాబాద్ టౌన్ స్థానిక ఎస్వీఎం ఫంక్షన్ హాల్‌లో జరిగినటువంటి బిజెపి పార్లమెంట్ కోర్ కమిటీ పార్లమెంటు ..మిగతా 2లో



## మోడీ ఏ రాష్ట్రానికి వెళ్ళాలన్న ముందు అక్కడికి ఈడీ వస్తుంది

ఢిల్లీ లిక్కర్ స్కాం అనేది ప్రభుత్వ పెద్దలు ఆడిన వింత నాటకం

కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ 2



## టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారం..

రూ.10లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు పోలీసులకు ప్రాథమిక సమాచారం 2

పోలీసులకు కీలక సమాచారం

**మంచిమాట**

ఏ పనైనా కష్టపడితేనే పూర్తవుతుంది. కలలు కంటూ కూర్చుంటే అణువంతైనా ముందుకెళ్ళదు.

**శుభోదయం**




## నేను రాజకీయాల్లోనే ఉన్నాను..

## నా దృష్టిలో ప్రజా సేవే రాజకీయం

మనమందరమూ ఈ లోకంలో టూరిస్టులమే

కొత్తగూడెం మహిళా శక్తి

మహిళా సాధికారత అవార్డుల ప్రదానం

బాహ్య సౌందర్యంతో పాటు అంతః సౌందర్యం ముఖ్యం

రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు 2

# పసుపు బోర్డు తెస్తానని పత్తా లేకుండా పోయారు

తెలంగాణలో కుటుంబానికి ఉద్యోగాలు ఇచ్చారు..

కానీ యువతకు ఉద్యోగాలు మాత్రం ఇవ్వడం లేదు

100 రోజుల్లో చెరుకు పరిశ్రమ తెరుస్తానని చెప్పి మాట తప్పారు

టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి 2



## స్వలింగ సంపర్కుల వివాహానికి చట్టబద్ధత కల్పించలేం..

(మొదటిపేజీ తరువాయి)

పోల్చలేమని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. స్వలింగ సంపర్కుల వివాహాన్ని ప్రత్యేక వివాహచట్టం కింద గుర్తించాలని కోరుతూ గతంలో సుప్రీంకోర్టులో గతంలో పిటిషన్లు దాఖలయ్యాయి. హైదరాబాద్‌కు చెందిన అభయ్ దాంగ్, సుప్రియో చక్రవర్తి పిటిషన్ దాఖలు చేశారు. అలాగే పార్థ్ ఫిరోజ్, ఉదయ్ రాజ్ అనే మరో స్వలింగ సంపర్కుల జంట కూడా ఇదే విషయమై సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఒకే లింగానికి చెందిన వారనే కారణంతో ఇద్దరి వివాహానికి గుర్తింపు ఇవ్వకపోవడం రాజ్యాంగంలోని 14, 21వ అధికరణల కింద సమానత్వ హక్కును ఉల్లఘించడమేనని పిటిషనర్లు ఆరోపించారు. స్వలింగ సంపర్కుల వివాహాలకు గుర్తింపు కోరుతూ సుప్రీంకోర్టు కోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు అభిప్రాయాన్ని కోరుతూ చెప్పాలరి కోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. ఈ క్రమంలో కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసింది. భారతీయ వ్యక్తి పెళ్లి తర్వాత భర్త అవుతాడని, స్త్రీ భార్య అవుతుందని, దంపతులిద్దరు పిల్లలు పుట్టాక తల్లిదండ్రులవుతారని పేర్కొంది. వివాహచట్టానికి అనేక హక్కులు, బాధ్యతలున్నాయని, నిర్దిష్ట సామాజిక సంబంధాల కోసం గుర్తింపు పొందడం ప్రాథమిక హక్కు కాదని కేంద్రం స్పష్టం చేసింది. అలాగే స్వలింగ వివాహ కేసుల్లో గృహహింస చట్టంతో సహా అనేక చట్టపరమైన నిబంధనలను అమలు చేయడం సాధ్యం కాదని చెప్పింది. దేశంలోని వివిధ హైకోర్టుల్లో స్వలింగ వివాహాల పిటిషన్లు దాఖలయ్యాయి. అయితే, సుప్రీంకోర్టు న్యాయమూర్తి సీజేఐ డీవై చంద్రచూడ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జేబీ పార్దివాలాలతో కూడిన ధర్మాసనానికి బదిలీ చేసుకున్నది. ఈ మేరకు సుప్రీంకోర్టు ఆయా పిటిషన్లపై కేంద్రానికి నోటీసులు జారీ చేయగా.. ఈ మేరకు కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసింది.

## ఎస్వీబీ పతనం భారత స్టార్టప్‌లకు పెద్ద దెబ్బే..

(మొదటిపేజీ తరువాయి)

ఆశు గార్గ్ తెలిపారు. త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అయినప్పటికీ.. స్టార్టప్ రంగానికి ఇది పెద్ద దెబ్బ అని పేర్కొన్నారు. భారత స్టార్టప్ పరిశ్రమకు ఎస్వీబీ మద్దతుగా నిలిచిందని గార్గ్ తెలిపారు. బ్యాంకింగ్ సేవలను కూడా అందించిందని పేర్కొన్నారు. అమెరికాలో వ్యాపారం చేయాలనుకుంటున్న భారత అంకుర సంస్థల్లో చాలా వరకు ఈ బ్యాంకు సేవలనే వినియోగించుకుంటున్నాయని తెలిపారు. ఎస్వీబీ భారత బ్యాంకులతో కలిసి పనిచేయడానికి ముందుకు రావడమే అందుకు కారణమన్నారు. అక్కడి చాలా బ్యాంకులు విదేశీ కస్టమర్లతో పనిచేయడానికి సుముఖంగా లేవని గుర్తుచేశారు. ఎస్వీబీ మాత్రం అమెరికా ఉద్యోగులులేని అంకురాలకు సైతం తమ సేవలను విస్తరించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎస్వీబీ పతనమైతే అది భారత అంకుర సంస్థలపై తీవ్ర ప్రభావం చూపుతుందని గార్గ్ వివరించారు. సిలికాన్ వ్యాలీలో గత కొన్నేళ్లుగా చాలా వరకు స్టార్టప్‌లు, టెక్ పరిశ్రమలు ఎస్వీబీవైపే మొగ్గుచూపాయని పేర్కొన్నారు. అంకుర సంస్థల పనితీరును ఎస్వీబీ బాగా అర్థం చేసుకుందని.. వాటితో ఎలా డీల్ చేయాలో దానికి తెలిసి ఉండడమే అందుకు కారణమన్నారు. ఓ ప్రముఖ సంస్థ అంచనా ప్రకారం.. సిలికాన్ వ్యాలీలో ప్రతి మూడు స్టార్టప్‌లలో ఒకటి భారతీయ అమెరికన్లు స్థాపించినదే. ఆయా అంకురాలన్నీ వచ్చే వారం రోజుల్లో తీవ్ర సంక్షోభం ఎదుర్కోనున్నాయని టెక్ నిపుణులు అంచనా వేస్తున్నారు. వీటిలో చాలా వరకు ఉద్యోగుల వేతనాలు సహా ఇతర అవ్యవసర చెల్లింపులు కూడా చేయలేకపోవచ్చని చెబుతున్నారు. అమెరికాలో కనీసం ఆఫీసు, ఒక్క ఉద్యోగి కూడా లేని స్టార్టప్లు సైతం ఎస్వీబీలో ఖాతాల తెరిచాయని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ బ్యాంక్ పతనం వల్ల ఒక్క అమెరికాలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా బ్యాంకింగ్ వ్యవస్థపై ప్రతికూల ప్రభావం ఉండొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## భారత ప్రజాస్వామ్యంపై ప్రశ్నలు లేవనెత్తడం దురదృష్టకరం..

(మొదటిపేజీ తరువాయి)

కర్ణాటక దూరంగా ఉండాలి అని ఈ ఏడాది చివరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రంలో ఆయన ప్రసంగించారు. ప్రపంచం మొత్తం ఈ ప్రజాస్వామ్య వ్యవస్థను అధ్యయనం చేస్తోందని, భారత్ అతిపెద్ద ప్రజాస్వామ్యం మాత్రమే కాదు.. ప్రజాస్వామ్యానికి తల్లి అని మనం చెప్పగలమని.. భారత ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే శక్తి ఏదీ లేదని ప్రధాని మోదీ అన్నారు. భారత ప్రజాస్వామ్యంపై దాడి చేసేందుకు కొందరు నిరంతరం ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారని ఆయన మండిపడ్డారు. భారత ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని, తనతో సహా పలువురు రాజకీయ నాయకులు నిఘాలో ఉన్నారని రాహుల్ గాంధీ కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్, బీజేపీల మధ్య తాజా చర్చనీయాంశంగా మారాయి. పదేపదే ఎన్నికల్లో ఓటమి పాలైన ఆయన దేశ విదేశాల్లో పరువు తీశారని బీజేపీ ఆరోపించింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి దేశం సాధించిన విజయాలను ప్రధాని మోదీ అప్రతిష్టపాలు చేశారని ఆరోపిస్తూ రాహుల్ గాంధీ ఎదురుదాడికి దిగారు. గతవారం ఇండియన్ జర్నలిస్టుల సంఘం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాహుల్ గాంధీ విలేకరులతో మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చిన 60 లేదా 70 ఏళ్లలో ప్రధాని మోదీ విదేశాలకు వెళ్లి ప్రకటించడం నాకు గుర్తుంది. భారతదేశంలో అపరిమిత అవినీతి ఉందని.. విదేశాల్లో ఇలా మాట్లాడడం నాకు గుర్తుంది.. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి భారతదేశంలో ఏమీ చేయలేదని, ప్రతి భారతీయుడిని అవమానిస్తూ ఆయన ప్రసంగం మీరు వినలేదా. అంటూ రాహుల్ గాంధీ అన్నారు. తానెప్పుడూ దేశ పరువు తీయలేదన్నారు.

## కారు టైరు పేలడం మానవ నిర్లక్ష్యమే..

(మొదటిపేజీ తరువాయి)

సంస్థ చేసిన అప్పీలును బాంబే హైకోర్టు తోసిపుచ్చింది. ముంబయికి చెందిన పట్వర్ధన్ (38).. తన స్నేహితులతో కలిసి 2010లో పుణె నుంచి ముంబయికి కారులో వెళ్తున్నారు. కారు యజమాని అయిన పట్వర్ధన్ స్నేహితుడు వాహనాన్ని అతివేగంగా నడిపించారు. దాంతో టైరు పేలి కారు ప్రమాదానికి గురయ్యింది. ఆ ఘటనలో పట్వర్ధన్ అక్కడికక్కడే మృత్యువాతపడ్డారు. ఈ కేసును విచారించిన వాహన ప్రమాదం క్లెయిమ్‌ల ట్రైబ్యునల్.. పట్వర్ధన్ కుటుంబానికి రూ.1.25 కోట్ల రూపాయల పరిహారం అందించాలని న్యూ ఇండియా అస్యూరెన్స్ బీమా కంపెనీని 2016లో ఆదేశించింది. అతడి కుటుంబానికి అతనొక్కడే ఆర్థిక ఆధారమని వ్యాఖ్యానించింది. అయితే, ఆ పరిహారం చాలా అధికంగా ఉందని పేర్కొంటూ ట్రైబ్యునల్ తీర్పును సవాలు చేస్తూ బీమా సంస్థ బాంబే కోర్టులో అప్పీలు చేసింది. వాహన టైరు పేలడం అనేది విపత్తు కిందకు వస్తుందని బీమా సంస్థ హైకోర్టులో వాదనలు వినిపించింది. వాదనలు విన్న జస్టిస్ ఎస్ డి డిగే ఏకసభ్య ధర్మాసనం.. బీమా సంస్థ చేసిన వాదనతో ఏకీభవించేందుకు నిరాకరించింది. టైరు పేలడం అనేది విపత్తు కిందకు రాదని.. అది నియంత్రించగలిగే చర్యేనని స్పష్టం చేసింది. అతివేగం, టైరులో గాలి హెచ్చు తగ్గులు లేదా సెకండ్ హ్యాండ్ టైర్, ఉష్ణోగ్రత వంటివి టైరు పేలడానికి కారణాలై ఉండవచ్చని పేర్కొంది. అందుకే ఇది మానవ తప్పిదం కిందకే వస్తుందని స్పష్టం చేస్తూ ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పును సమర్థించింది.

# బీఆర్ఎస్‌ను బలోపేతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నారో తేదీలతో సహా పార్టీ వివరాలు అందించాలని చెప్పారు. దీంతోపాటు జిల్లా పార్టీ కార్యాలయాలు అన్నింటిని ప్రారంభించుకోవాలని, కార్యక్రమం కూడా ఏప్రిల్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాటికి పూర్తి కావాలన్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను వెంటనే సిద్ధం చేయాలన్నారు. ఈ విషయంలో పార్టీతో సమన్వయం చేసుకొని, కార్యాలయాల ప్రారంభోత్సవ తేదీలను నిర్ణయించాలని ఆదేశించారు.

### అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం, పార్టీ నిర్ణయించిందని కేటీఆర్ తెలిపారు. జయంతి ఉత్సవాల కార్యక్రమాలను రూపొందించుకోవాలన్నారు. దేశంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని, మరో వైపు పరిపాలన ఆత్మగౌరవ చిహ్నమైన నూతన సచివాలయనికి సైతం అంబేద్కర్ పేరు పెట్టినట్లు గుర్తు చేశారు. దళితబంధు కార్యక్రమాన్ని ప్రారంభించి, విజయవంతంగా ముందుకు తీసుకుపోతున్నామన్నారు. దేశ చరిత్రలో ఏ పార్టీ కూడా బీఆర్ అంబేద్కర్ వారసత్వాన్ని, స్ఫూర్తిని ఇంత గొప్పగా గౌరవించుకోలేలేదన్నారు. ప్రభుత్వం, పార్టీ చేపట్టిన ఈ అద్భుతమైన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ఆయన జయంతి ఉత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా జరుపుకోవాలన్నారు. అలాగే జూన్ 1న అమరవీరుల స్థూపం ఆవిష్కరణ నేపథ్యంలో విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. దాంతో పాటు 2023-24 విద్యా సంవత్సరం జూన్ నెల నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను చేపట్టాలని ఆదేశించారు.

### కలిసికట్టుగా పని చేద్దాం..

పార్టీ విద్యార్థి విభాగ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాల్సి ఉంటుందన్నారు. పార్టీ విద్యార్థి విభాగం నూతన కమిటీలను వేసుకోవడం ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజినీరింగ్ వంటి వృత్తి విద్య కళాశాలలలో నూతన విద్యార్థులకు స్వాగత సభల పేరుతో కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. ఏప్రిల్ 25న నియోజకవర్గాల వారీగా పార్టీ ప్రతినిధుల సమావేశాలను నిర్వహించుకోవాలని, బీఆర్ఎస్ ఆవిర్భావం నేపథ్యంలో ఏప్రిల్ 25న పార్టీ జెండాల ఆవిష్కరణ అనంతరం నియోజకవర్గ కేంద్రాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజాప్రతినిధుల సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. టెలీకాన్ఫరెన్స్‌లో ఇచ్చిన కార్యాచరణపై వారంలో నేరుగా పార్టీ కార్యాలయంలో సమావేశం ఉంటుందని, ఈ మేరకు ఆయా కార్యక్రమాలపై స్థూలమైన ప్రణాళికను సిద్ధం చేసుకురావాలని సూచించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లేలా అందరం కలిసికట్టుగా పని చేద్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# నేను రాజకీయాల్లోనే ఉన్నాను...

భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 12 (మనం ప్రతినిధి) : మహిళలే మహారాణులని, సీఎం కేసిఆర్ నేతృత్వంలో మహిళల కోసం ప్రత్యేక ఆరోగ్య కార్యక్రమం అమలులోకి తీసుకొచ్చారని, తెలంగాణ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు తెలిపారు. అవకాశాల్లో సగం కాదు – మహిళలు సగానికి పైగా ఉండాలని, ఇది కేవలం మానవ జాతికి మాత్రమే కాదని అన్ని జాతుల్లో ఇదే నియమమని తెలంగాణ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం కొత్తగూడెం సింగరేణి మహిళా కళాశాల ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కొత్తగూడెం మహిళాశక్తి – మహిళా సాధికారత అవార్డుల కార్యక్రమంలో అవార్డు గ్రహీతలు, స్థానిక మహిళా నాయకులు, ఇతర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్య వైద్యం ఉపాధి ఉజ్వల భవిష్యత్తు కోసం అనే నినాదంతో అనేక కార్యక్రమాలు చేపట్టామని, ముఖ్యంగా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కుట్టుమిషన్లు పంపిణీ, తెలంగాణ సంస్కృతికి నిదర్శనమైన బతుకమ్మ పండుగ నిర్వహణ, సంక్రాంతి పండుగ సందర్భంగా సెల్ఫీ విత్ రంగోలి అనే వినూత్న ముగ్గుల పోటీ నిర్వహించామని ఆయన గుర్తుచేశారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం, అనేకమంది మహిళలు కృషి చేస్తూ, ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని, వారి సేవలు గుర్తించి, వారిని గౌరవించి, మరిన్ని సేవలందించే విధంగా అవకాశం కలగడం అదృష్టంగా భావిస్తున్నానని జీఎస్సార్ తెలిపారు. చావు పుట్టుకలు మధ్య ఉన్న చిన్న ప్రయాణమే జీవితమని, ఈ చిన్న జీవితాన్ని ఆనందమయంగా చేసుకున్నప్పుడే జీవితానికి సార్థకత చేకూరుతుందనీ, అటువంటి సార్థకత చేకూర్చటంలో స్త్రీ పాత్ర అనన్య సామాన్యమైనదని ఆయన పేర్కొన్నారు. ఆకాశంలో సగం, అవనిలో సగం అయిన మహిళలకు అవకాశాల్లో సగం మాత్రం అండటంలేదని, ఆ దిశగా ఎందరో మహిళలు కృషి చేస్తున్నారని, ఎందరికో స్ఫూర్తిగా నిలిచిన అటువంటి మహిళలను సత్కరించి, ప్రోత్సహించటం కొరకే ఈ కార్యక్రమాన్ని ఏర్పటు చేశామని ఆయన పేర్కొన్నారు. టీవీలు, స్మార్ట్ ఫోన్లు యువతను, ముఖ్యంగా మహిళలను నిర్వీర్యం చేస్తున్నాయి.. వాటితో తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని గుడల సూచించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు, అవార్డు గ్రహీతలు పాల్గొన్న ప్రతిఒక్క మహిళా మూర్తులకు డాక్టర్ గడల అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన పలువురు వక్తలు, మహిళా సాధికారతకు కృషి చేసిన మహిళలను గుర్తించి వారిని గౌరవించాలనే గొప్ప సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పటు చేసిన ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గడల శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

### ప్రతి పురుషుడి విజయం వెనక మహిళా శక్తి

ప్రతి పురుషుడి విజయం వెనక మహిళా శక్తి ఉంటుందని తన ఎదుగుదలకు తోడ్పడుతూ, తనకు ధైర్యాన్ని నింపింది తన తల్లి, చెల్లి, భార్య, బిడ్డలని గుర్తు చేశారు. కొత్తగూడెం ప్రజానీకానికి మరీ ముఖ్యంగా మహిళలకు రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసుకునే ఏ చిన్న అవకాశాన్ని వదులుకోనని తెలియజేశారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని, వాటికి అందరి సహకారం కావాలని అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కో-ఆర్డనేటర్ మోదుగుజోగారావు, ట్రస్ట్ మేనేజర్ ప్రభాకర్, చంద్రగిరి అంజి బాబు, బోడ హరి, ఉజ్జీవ్ రావు, పిఆర్ ఓజ్యోతుల శివ తదితరులు పాల్గొన్నారు.

# పసుపు బోర్డు తెస్తానని పత్తా లేకుండా పోయారు

హైదరాబాద్, మార్చి 12 (మనం న్యూస్): పసుపు బోర్డు తెస్తానని చెప్పి బాండు పేపర్ రాసి ఇచ్చి పత్తా లేకుండా పోయారని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రేవంత్ రెడ్డి హత్ సే హత్ జోడో యాత్ర నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లికి చేరుకుంది. ఉదయం బెంగాల్ లింబాద్రి నర్సింహస్వామిని దర్శించుకున్న అనంతరం కమ్మర్ పల్లిలో రైతులతో రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. అనంతరం రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఈ ప్రాంత రైతులను అదుకోలేదన్నారు. బోర్డు తెస్తానని చెప్పి మాట తప్పారని మండిపడ్డారు. పసుపు, ఎర్రజొన్న, చెరుకు పంటలకు గిట్టుబాటు ధరలు లేవన్నారు. తెలంగాణలో కుటుంబానికి ఉద్యోగాలు ఇచ్చారు కానీ యువతకు ఉద్యోగాలు మాత్రం ఇవ్వడం లేదని తెలిపారు. కల్వకుంట్ల కుటుంబానికి వేలకోట్ల ఆస్తుల వచ్చాయి, ఫామ్ హౌస్ భూములు వచ్చాయని ఆరోపించారు. ఆదాని, అంబానీలకు దేశ సొత్తును మోదీ దోచి పెడుతున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. హర్యానా, పంజాబ్ రైతుల స్ఫూర్తి నిజామాబాద్ రైతులకు పోరాటం చేసె సత్తా ఉందని అన్నారు. పసుపు బోర్డు తెస్తానని చెప్పి బాండు పేపర్ రాసి ఇచ్చి పత్తా లేకుండా పోయిందని అన్నారు. 100 రోజుల్లో చెరుకు పరిశ్రమ తెరుస్తానని చెప్పి మాట తప్పారని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాంత రైతులను మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఎందుకు ఆదుకోవడం లేదు? అని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ కు ప్రజలు అండగా నిలవాలన్నారు. 60 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటం చూసి పార్టీ నష్టపోయిన తెలంగాణను కాంగ్రెస్ ఇచ్చిందని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఆదివారం పాదయాత్రకు బ్రేక్ ఇచ్చిన రేవంత్ కమ్మర్ పల్లిలో రైతులతో సమావేశమయ్యారు. నిజామాబాద్ నియోజకవర్గంలోనే 13 నుంచి 17 వరకు పాదయాత్ర కొనసాగనుంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో క్లీన్ స్వీప్ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కింది. కాగా.. జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి నేటి స్ట్రాంగ్ క్యాడర్ ఉండటంతో..తిరిగి జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తెచ్చే విధంగా రేవంత్ రెడ్డి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపేలా తన యాత్ర షెడ్యూల్ ను రూపొందించారు. రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

# మోడీ ఏ రాష్ట్రానికి వెళ్ళాలన్న ముందు అక్కడికి ఈడీ వస్తుంది

హైదరాబాద్, మార్చి 12 (మనం న్యూస్): దేశ వ్యాప్తంగా సంచలన ప్రచారం జరుగుతున్న ఢిల్లీ లిక్కర్ ఫైల్స్ సినిమా బీజేపీ పార్టీ సూపర్‌గా తీసిందని వ్యాఖ్యానించారు టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నిన్న ఢిల్లీలో జరిగిన డ్రామా ప్రపంచ వ్యాప్తంగా వింత నాటకంగా కనిపించిందన్నారు. లిక్కర్ ఫైల్స్ సినిమాకు కథ స్క్రీన్ ప్లే దర్శకత్వం కేంద్ర మంత్రి అమిత్ షా అని ఆయన అన్నారు. మోడీ ఏ రాష్ట్రానికి వెళ్ళాలన్న ముందు అక్కడికి ఈడీ వస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. అదానీ 14 లక్షల కోట్ల అక్రమాలు కనుమరుగు అయ్యే విధంగా లిక్కర్ కేసును తెర మీదకు తీసుకువచ్చారని ఆయన విమర్శించారు. లిక్కర్ కేసుకు సంబంధించి అన్ని ప్రసార మాధ్యమాలను బుల్లెట్ పాయింట్స్ కూడా ప్రభుత్వాలే వేశాయని ఆయన అన్నారు. రేవంత్ పాదయాత్రతో బీఆర్ఎస్ వేగవంతంగా పతనం అవుతోందని ఆయన తెలిపారు. ఆప్ బీఆర్ఎస్ పార్టీలు మోడీ వ్యతిరేకంగా పని చేస్తున్నాం అనే విధంగా ప్రచారం చేసుకుంటున్నారని ఆయన విమర్శించారు. ఢిల్లీ లిక్కర్ స్కాం అనేది ప్రభుత్వ పెద్దలు ఆడిన వింత నాటకమని, వైసీపీ, బీజేపీ, ఆప్, బీఆర్ఎస్ పార్టీలు అన్ని ఒక్కటే అని ఆయన ఆరోపించారు. 2009 ఆగస్ట్ 9 కేసీఆర్ పై పెట్టిన సీబీఐ కేసు ఇప్పటికి విచారణకు రాలేదని ఆయన వ్యాఖ్యానించారు. మొన్న వచ్చిన లిక్కర్ స్కాం తెరమీదకు తెచ్చి అందరూ గెలిచే విధంగా ప్లాన్ చేశారని, సౌత్ గ్రూప్ ఢిల్లీలో ఏజెన్సీలకు బెన్ఫిట్ అయ్యే విధంగా చట్టం తీసుకొచ్చారన్నారు. బీఎల్ సంతోష్ కేసు నుంచి రక్షించారని, పవిత్ర రాజకీయాలు రామ రాజ్యం మధ్య నిషేధం చేస్తా అని చెప్పిన మోడీ.. ఈరోజు దేశ వ్యాప్తంగా మద్యం ఏరులై పారుతోందన్నారు. సోనియా గాంధీని ఈడీ విచారణ సమయంలో మా నేతలను ఈడ్చుకెళ్లి పోలీసు స్టేషన్లో వేశారు.. నిన్న కవిత విచారణలో అది కనిపించలేదన్నారు. ఈ కేసులో లెఫ్టినెంట్ గవర్నర్ పాత్ర ఉందని, అవినీతి రాజకీయాలను ఊడ్చేస్త అని చీపురు పట్టిన కేజ్రీవాల్ నేడు తట్ట బుట్ట సద్దుకునే పరిస్థితి ఉందన్నారు.

# టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారం..

హైదరాబాద్, మార్చి 12 (మనం న్యూస్): టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారంలో పోలీసులు కీలక సమాచారం సేకరించారు. ఓ పక్క అనుమానితుల్ని విచారిస్తూనే మరో వైపు సైబర్ క్రైమ్ పోలీసుల సహకారంతో బేగంబజార్ పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నారు. తెలియని వ్యక్తులు సర్వర్‌లోకి వెళ్లి లాగిన్ అయినట్టు పోలీసులకు అధికారులు తెలపడంతో ఆ కోణంలో విచారణ కొనసాగుతోంది. దళారుల వ్యవహారం కూడా బయటకు రావడంతో అనుమానితుల వేటలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిమగ్నమయ్యారు. ఈరోజు జరగాల్సిన పట్టణ భవన ప్రణాళిక పర్యవేక్షణ అధికారి, ఈనెల 15న జరగాల్సిన వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పరీక్షలకు సంబంధించిన పేపర్ లీకేజీ వ్యవహారం దుమారం రేపుతోంది. ఇప్పటికే ఈ కేసులో అనుమానితుడిగా ఉన్న ప్రవీణ్ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్న పోలీసులు.. అతని నుంచి పేపర్ కొనుగోలు చేసినట్టు ఆరోపణలు వచ్చిన ముగ్గురిని కూడా అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. వీరి నుంచి పేపర్లు కొనుగోలు చేసినట్టు సమాచారమున్న నలుగురు అభ్యర్థులను సైతం పోలీసులు విచారిస్తున్నారు. ఈకేసులో మరికొందరు పరారీలో ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. ఇందుకోసం టాస్క్‌ఫోర్స్ పోలీసులను రంగంలోకి దించారు. టీఎస్పీఎస్సీ కార్యదర్శికి వ్యక్తిగత సహాయకుడిగా పనిచేస్తున్న ప్రవీణ్.. విచారణలో పలు విషయాలు పోలీసులకు తెలిపినట్టు సమాచారం. ముగ్గురు దళారులతో కలిసి పేపర్ లీకేజీకి కుట్రపన్నాడని, ఇందుకోసం రూ.10లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు పోలీసులకు ప్రాథమిక సమాచారం అందింది.

## ఆయనతో నాకు ఆత్మీయ అనుబంధం ఉంది

(మొదటిపేజీ తరువాయి)

మాటలు బయటపెట్టారు. ''వెంకయ్యనాయుడితో నాకు ఎంతోకాలం నుంచి ఆత్మీయ అనుబంధం ఉంది. ఆయన గొప్ప రాజకీయ పరిజ్ఞానం ఉన్న వ్యక్తి. ఆయనకు ఉపరాష్ట్రపతి పదవి ఇవ్వడం వ్యక్తిగతంగా నాకు నచ్చలేదు. రాజకీయాలపై ఎంతో పట్టు ఉన్న ఆయనను మరికొంతకాలం పాటు కేంద్రమంత్రిగా కొనసాగించాల్సింది. ప్రస్తుతం ఆయన ఆ పదవిలో లేరు కాబట్టే నా మనసులోని మాటలను బయటపెడుతున్నాను'' అని రజనీకాంత్ వెల్లడించారు. తనకు మూత్రపిండాల సమస్య ఉండటం వల్లే రాజకీయాలకు దూరమయ్యానని రజనీకాంత్ తెలిపారు. మరోవైపు, ఇదే కార్యక్రమంలో పాల్గొన్న వెంకయ్య నాయుడు.. రాజకీయాల్లోకి రావొద్దని రజనీకాంత్‌కు తాను సూచించినట్లు గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో తనను రజనీ అపార్థం చేసుకున్నారని తెలిపారు.

## వ్యూహాలతో అధికార, విపక్షాలు సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని విపక్ష పార్టీలు మండిపడ్డాయి. దీంతో ఇటీవల జరుగుతోన్న సీబీఐ, ఈడీ దాడులు, అరెస్టుల అంశాన్ని ఉభయసభల్లో లేవనెత్తేందుకు సిద్ధమయ్యాయి. మరోవైపు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ మాట్లాడుతూ.. ఆర్థికబిల్లును ఆమోదించుకోవడమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్య అంశమన్నారు. తొలుత ఇది ఆమోదం పొందిన తర్వాతే విపక్షాల డిమాండ్లపై చర్చిస్తామన్నారు. ఇదిలా ఉంటే, పార్లమెంట్ తొలివిడత బడ్జెట్ సమావేశాలు జనవరి 31న మొదలై ఫిబ్రవరి 13వరకు కొనసాగాయి. అనంతరం నెలపాటు వచ్చిన విరామంలో వివిధ శాఖలకు కేటాయించిన బడ్జెట్ పద్దులను అన్ని స్థాయీ సంఘాలు నిశితంగా పరిశీలించాయి. అవి సమర్పించిన నివేదికలపై చర్చ, ఆమోదం జరుగుతుంది. సోమవారం (మార్చి 13) నుంచి రెండో విడత సమావేశాలు ప్రారంభమై ఏప్రిల్ 6 వరకు ఇవి కొనసాగుతాయి. ఈ నేపథ్యంలో రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ అఖిలపక్ష సమావేశం నిర్వహించారు.

## సీఎం కేసీఆర్‌కు స్వల్ప అస్వస్థత..

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నట్లుగా తేలింది. మందులతో ఆ అల్సర్ తగ్గిపోతుందని వైద్యులు తెలిపారు. అల్సర్ మినహా మిగతా అన్ని పారామీటర్స్ నార్మల్‌గా ఉన్నట్లు పరీక్షల్లో వెల్లడైంది. దాంతో అల్సర్ తగ్గడానికి అవసరమైన మెడికేషన్‌ను ప్రారంభించారు. కాగా, సీఎం కేసీఆర్ ఆరోగ్య పరిస్థితికి సంబంధించి ఏఐజీ ఆస్పత్రి ఛైర్మన్ నాగేశ్వర్ రెడ్డి ఒక ప్రకటన చేశారు. ప్రస్తుతం సీఎం ఆరోగ్యం సాధారణంగానే ఉందని తెలిపారు. సీఎంకు సీటీ స్కాన్, ఎండోస్కోపీ నిర్వహించామని, ఆయన గ్యాస్ట్రిక్ ప్రాబ్లంతో ఇబ్బంది పడ్డారని పేర్కొన్నారు. అల్సర్ ఉన్నట్టుగా పరీక్షల్లో తేలిందని, సంబంధిత వైద్య చికిత్స అందిస్తున్నామని చెప్పారు.

## ఉగ్రవాదాన్ని అణచివేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

బలగాలు ప్రత్యేకంగా ప్రదర్శించిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అనంతరం దేశవ్యాప్తంగా సీఐఎస్ఎఫ్ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు అమిత్‌షా రివార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, గవర్నర్ తమిళిసై, డీజీపీ అంజనీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### అమిత్‌షా విమానానికి సాంకేతిక లోపం

అమిత్‌షా ప్రయాణించాల్సిన విమానంలో సాంకేతికలోపం తలెత్తింది. హైదరాబాద్ నుంచి కేరళలోని కొచ్చికి ఆయన వెళ్లాల్సి ఉంది. విమానంలో సాంకేతికలోపంతో కాసేపు హకీంపేట విమానాశ్రయంలోనే అమిత్‌సా నిరీక్షించారు. విమానం బయల్దేరేందుకు మరో గంట సమయం పట్టే అవకాశం ఉంది. పర్యటన ఆలస్యం కావడంతో రాష్ట్ర రాజకీయాలపై అమిత్‌షా చర్చించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ఎంపీ లక్ష్మణ్‌తో ఆయన మాట్లాడారు.

### కలిసికట్టుగా పనిచేస్తే తెలంగాణలో అధికారం తథ్యం

కేంద్ర హోంమంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటనలో భాగంగా రాష్ట్ర భాజపా నేతలతో భేటీ అయ్యారు. విమానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్‌తో సమావేశమై రాష్ట్ర రాజకీయాలతో పాటు, దేశ రాజకీయలపైనా సుదీర్ఘంగా చర్చించారు. తెలంగాణ రాజకీయాలపై బండి సంజయ్.. అమిత్ షాకు ఒక నోట్ అందించినట్టు సమాచారం. సంజయ్ అందించిన నోట్‌పై లోతైన చర్చ జరిగినట్టు తెలుస్తోంది. తెలంగాణలో అధికారంలోకి వచ్చే అవకాశం ఉందని, నేతలు మరింత కలిసికట్టుగా పనిచేస్తే అధికారం తథ్యమని చెప్పినట్టు సమాచారం. రాష్ట్ర నేతల పనితీరుకు కితాబు ఇచ్చిన అమిత్ షా.. చేరికలపై దృష్టి పెట్టాలని సూచించినట్టు తెలుస్తోంది.

## పారిపోయిన ఎమ్మెల్యే ఎవరో చెప్పుకోండి చూద్దాం?

(మొదటిపేజీ తరువాయి)

దురదృష్టకరమన్నారు. కల్వకుంట్ల కుటుంబంతో పాటు మిలియన్ మార్చ్‌కు బాధ్యులైన నాయకులు, ఉద్యమంలో అసువులు బాసిన అమరులకు, విమోచన దినోత్సవానికి సరైన గుర్తింపు లభించలేదన్నారు.ఉద్యమం పేరుతో అధికారంలోకి వచ్చి ఉద్యమాన్ని అణిచివేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఆశయాలను నీరుగార్చేలా కేసీఆర్ పాలన సాగిస్తున్నారని అన్నారు. ఇక కిషన్ రెడ్డి ట్వీట్‌పై మంత్రి కేటీఆర్ ఘాటుగా స్పందించారు. తెలంగాణ ఉద్యమంలో రాజీనామా చేయకుండా పారిపోయిన ఎమ్మెల్యే ఎవరో చెప్పాలని ట్విట్టర్లో ప్రశ్నించారు. తల్లిని చంపి బిడ్డను ఇచ్చి తెలంగాణా పుట్టిందని ఎన్నోసార్లు అవమానించిన మోడీకి, గుజరాతీ బాసుల చెప్పుతో కొట్టుకునే బీజేపీ సన్యాసులకు తెలంగాణ ప్రగతి అర్థం కావడం లేదని కేటీఆర్ ట్వీట్ చేశారు. 'మోదీకి వ్యాక్సిన్ కనిపెట్టమని చెప్పకండి.. పనికొచ్చే పనులు చేయండి' అని సూచించారు. తెలంగాణ ఉద్యమంలో రాజీనామా చేయకుండా పారిపోయిన ఎమ్మెల్యే ఎవరో చెప్పండి. తల్లిని చంపి బిడ్డను ఇచ్చారని పదే పదే తెలంగాణా పుట్టుకను అవమానించిన మోడీకి, గుజరాతీ బాసుల చెప్పులు దండుకునే బిజెపి సన్యాసులకు తెలంగాణ ప్రగతి అర్థం కావడం లేదు. మోదీకి వ్యాక్సిన్ కనిపెట్టమని చెప్పడం మానేసి.. పని చేసే పనులు చేయండి..'' అంటూ ట్విట్టర్లో మంత్రి కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు.

## కేసీఆర్ ప్రజలను దోచుకుంటున్నాడు

(మొదటిపేజీ తరువాయి)

టీం అసెంబ్లీ కోర్ కమిటీ మీటింగ్ నకు బిజెపి తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్ చుగ్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణ ప్రజలను దోచుకుంటున్నాడని కెసిఆర్ కుటుంబ సభ్యులంతా తెలంగాణను దోచుకోవడమే ఒక పనిగబెట్టుకున్నారని ఇది అది అని తేడా లేకుండా ప్రతి విషయంలోనూ తెలంగాణను దోచుకోవడమే సరిపోతుందని ఇది చాలదు అన్నట్లు ఇప్పుడు ఢిల్లీనీ దోచుకోవడానికి వచ్చారని ఇప్పుడు పంజాబ్ వైపు చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం కేసీఆర్ 40 దొంగలు అన్నట్లుగా ఉందని ఆయన బిడ్డ కవిత మద్యం కుంభకోణంలో ప్రధాన సూత్రధారి అయిందని లిక్కర్ రాణిగా మారిందని తెలంగాణ ప్రజలు కాంగ్రెస్కు ఓటేస్తే అది మళ్లీ కెసిఆర్ కి పడినట్టే అని కాంగ్రెస్ బిఆర్ఎస్ ఒకే నాణానికి రెండు బొమ్మలు వంటివని కేసిఆర్ ప్రభుత్వం లో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆయన ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో విలేఖరి అడిగిన బ్లాక్ మనీ విషయంలో మోడీ చేసినటువంటి ఎన్నికల హామీ ఐనా ప్రతి మనిషి ఎకౌంట్లో 10 నుంచి 15 లక్షలు వేస్తాను అన్న మాట గురించి మాట్లాడగా దానికి ఆయన నీళ్ల నములుతూ దాటవేశారు.

# విలేకరి అంటేనే ఒక సామాజిక బాధ్యత: మంత్రి

సూర్యాపేట మార్చి 12 మనం ప్రతినిధిః విలేకరి అంటే ఒక సామాజిక బాధ్యత అని, అటు ప్రజలకు, ఇటు ప్రభుత్వానికి వారిధిగా ఉంటు నిత్యం సమాజంలో జరుగుతున్న తప్పొప్పులను ఎత్తి చూపుతు, ఆ సమాజం హితం కోరే వ్యకి అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్వీ డీగ్రీ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల మీడియా అకాడమి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ సభాధ్యక్షతన జిల్లా జర్నలిస్టుల శిక్షణ తరగతులలో భాగంగా రెండో రోజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంరద్భంగా మాట్లాడుతూ...... మీడియాలో పని చేస్తున్న పాత్రికేయులు వార్త సేకరణలో ముఖ్యంగా అక్కడి వాస్తవ పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించి, అన్ని కోణాల్లో ప్రజలను చైతన్య పరిచేవిధంగా, మంచి చెడులను వివరిస్తు శాంతియుత సమాజ నిర్మాణానికి తన వంతు కృషి చేయాలని అన్నారు. ఒక వార్తతో ప్రభుత్వం చట్టాలు చేసే విధంగా ఉండాలని సూచించారు. నేటి సోషల్‌మీడియా యుగంలో పోటి తత్వం కొరకు ఉన్నదిలేనిది ప్రచురించరాదన్నారు. నిజనిజాలు తెలుసుకుని అన్ని విషయాలను వార్తలో ప్రచురించాలని పేర్కొన్నారు. వాస్తవానికి విలేకరి వార్త ప్రచురణ ఎంతో కీలకమైనదని, మారుమూల గ్రామాలలో, వాడలలో




అక్కడి సమస్యలను ప్రజలకు, ప్రభుత్వానికి తెలియజేయడంలో ఎంతో శ్రమతో కూడుకున్న కత్తిమీద సాములాంటిదన్నారు. రాష్ట్ర ఏర్పడంలో కూడా పాత్రికేయుల పాత్ర ముఖ్యమైందని తెలిపారు. బిజేపి పాలనలో ప్రధాని మోడీ వార్త పత్రికలను, మీడియాను తన సొంతానికి వాడుకుంటున్నాడని, మీడియా స్వేచ్ఛను ప్రశ్నర్థకం చేస్తున్నాడన్నారు. కేవలం ఆధానీ, అంబానీల ఎదుగుదల కొరకు వాస్తవాలను ప్రచురించనీయకుండా చేస్తున్నాడని పేర్కొన్నారు.

ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విలేకరుల స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని 20 వేలకు పైగా అక్రిడేషన్ కార్డులను ఇచ్చిందని, ఇంకా ఏమైన సమస్యలు ఉంటే యునియన్లకు అతీతంగా తన వద్దకు ఎప్పుడైన వచ్చి వాటిని పరిష్కరించుకోవచ్చునని, తన సహాకారం ఎల్లప్పుడు ఉంటుందని హామీ ఇచ్చారు. అంతకు ముందు సీనియర్ జర్నలిస్టులు సుధాకర్ రెడ్డి, దిలీప్‌రెడ్డి, బుచ్చన్న జూలురి గౌరీ శంకర్‌లు విలేకరులు వార్తను విధంగా సేకరణ చేయాలో చెబుతు సోషల్ మీడియా ధోరణలు ఫాక్ట్ చెక్, డిజిటల్ యుగంలో విషయ ప్రాధాన్యత, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పరస్పర ఆధారితాలు, గ్రామీణ జర్నలిజం సవాళ్లు వంటి విషయాలను గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రెస్ అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర్రావు, డిపిఆర్ఓ రమేష్, ఇంజనీర్ విభాగం మల్లేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ రశీదుల పట్టవేత



సూర్యాపేట టౌన్ మార్చి 12 మనం న్యూస్ః మున్సిపల్ కార్యలయంలో గత కొన్ని సంవత్సరాలుగా నకిలీ రశీదులను ప్రింట్ చేసి పట్టణంలోని దుకాణాదారుల నుండి బిల్లులు వసూలు చేసుకుంటున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది జవాను హన్మంత్ నాయక్‌ను ఆదివారం విధుల నుండి తొలగిస్తు, పోలీసులకు పిర్యాధు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... మున్సిపల్ కార్యలయ సిబ్బంది ట్రేడ్ లైసెన్స్ చెల్లించాలంటు వ్యాపారుల దుకాణాలకు వెళ్లగా వారు అప్పటికే లైసెన్స్ రుసుం చెల్లించామని, చెప్పి నకిలీ రసీదును చూపడంతో ఆ రసీదు అసలైన రసీదులాగా కనపడకపోవడంతో సంబంధిత జవాను హన్మంతు నిలదీయగా తను చేసిన తప్పును ఒప్పుకున్నాడని పేర్కొన్నారు. గతంలోని కమిషనర్‌ల సంతకాలను ఫోర్జరీ చేసి ఈ తంతును చేసినట్లు ఒప్పుకున్నాడని, ఇంకా ఇందులో ఎవరెవరి పాత్రలు ఉన్నాయో పోలీసు విచారణలో తెలుతుందని, నిందితులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## గ్రామ భారతిలో నూతన భవనం ప్రారంభం



మర్రిగూడ, మార్చి 12 (మనంన్యూస్) : ఆదివారం మండల కేంద్రంలోని గ్రామ భారతిలో దాతల చేత నిర్మించబడిన హార్టికల్చర్ పాలిటెక్నిక్ జూనియర్ కళాశాలకు సంబంధించి నూతన భవనాన్ని పట్టోళ్ళ రాంరెడ్డి స్మారకార్థం నూతన భవనాన్ని ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి మాధవి దేవి పట్టోళ్ళ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్గానిక్ పంటలపై ప్రజలు ఎక్కువ దృష్టి పెట్టాలని ఆర్గానిక్ పంటలు పండించడానికి ముందడుగు వేయాలని కోరారు. ఆర్గానిక్ పంటలు ఆరోగ్యానికి ఎంతో మేలైనవని అన్నారు. ప్రస్తుత కాలంలో వాటి విలువ తెలిసి పెద్ద పెద్ద షాపింగ్ మార్ట్ లలో కూడా ఆర్గానిక్ వస్తువులను అమ్ముతున్నారంటే వాటి ప్రాముఖ్యత ఎంత ఉందో మనం అర్థం చేసుకోవచ్చు అని రాబోయే కాలంలో ఆర్గానిక్ వస్తువులకు ఎంతో ప్రాముఖ్యత ఉంటుందని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి యంత్ర పరికరాలతో ప్రస్తుత కాలానికి అనుగుణంగా వ్యవసాయం చేయాలని కానీ ఎలాంటి కెమికల్స్, పెస్టిసైడ్ వాడకూడదని పూర్తిగా సహజ సిద్ధంగా పంటలు పండించాలని కోరారు. అలాగే విద్యార్థులను ఉద్దేశించి ప్రతి విద్యార్థికి దేశం పట్ల గౌరవం, ప్రేమ ఉండాలని మన అవసరం వచ్చినప్పుడు దేశానికి సేవ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ భారతి గౌరవాధ్యక్షులు పాలాది మోహనయ్య, కేశవ మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి అన్నదానూ వెంకట సుబ్రహ్మణ్యం, హార్టికల్చర్ పాలిటెక్నిక్ జూనియర్ కళాశాల చైర్మన్ సూదిని స్తంభాద్రి రెడ్డి, గ్రామ భారతి అధ్యక్షులు కోమటిరెడ్డి రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి పలుస కరుణాకర్ గౌడ్, కరస్పాండెంట్ యం.సూర్య కళ, కె.మోహన్ తదితరులు ఉన్నారు.

## నగర వాసులకు అన్ని రకాల వసతుల కల్పనే ధ్యేయం

### కరీంనగర్ మేయర్ సునీల్ రావు



కరీంనగర్, మార్చి 12 (మనం న్యూస్)ః నగర వాసులకు అన్ని రకాల వసతులను కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు తెలిపారు. ప్రజల సౌకర్యార్థం నగరంలోని డివిజన్‌లలో ఖాళీ స్థలాలు ఉన్న చోట మహిళ భవనాలు, కమ్యూనిటీ, యూత్ భవనాలకు నిధులు కేటాయించి నిర్మాణం చేస్తున్నట్లు చెప్పారు. కరీంనగర్ అభివృద్ధి లో భాగంగా ఆదివారం 24 వ డివిజన్ శివాజీ నగర్ లో మేయర్ యాదగిరి సునీల్ రావు పర్యటించారు. స్థానిక కార్పొరేటర్ కుర్ర తిరుపతితో కలిసి కాళికామాత దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నగరపాలక సంస్థకు చెందిన 48 లక్షల రూపాయల సాధారణ నిధులతో ఏకలవ్య కమ్యూనిటీ అదనపు అంతస్తు భవనానికి కార్పొరేటర్లు కుర్ర తిరుపతి, గంట కళ్యాణీ శ్రీనివాస్ తో కలిసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం భవన నిర్మాణం డిజైన్ పరిశీలించి నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ చాలా కాలంగా 24 వ డివిజన్ ప్రాంత ప్రజలు చిన్న చిన్న శుభకార్యక్రమాలకు ఇబ్బంది అవుతుందని కార్పొరేటర్ ద్వారా తమ దృష్టికి తేవడంతో నగరపాలక సంస్థ నుండి నిధులు కేటాయించి అదనపు భవనం, నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. మంత్రి గంగుల కమలాకర్, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ వినోద్ కుమార్ సహకారంతో నగరంలోని అన్ని డివిజన్ లలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ, ప్రజలకు వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇ మసూద్ అలీ, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## భూపాలపల్లి రన్-2లో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య



జమ్మికుంట, మార్చి 12 (మనం న్యూస్)ః మనిషి జీవితంలో ఎన్నో మార్పులు వస్తున్న వేళ, జీవన ప్రమాణాలతో పాటు ఆహార, ఆరోగ్యపు అలవాట్లలో వస్తున్న మార్పులతో ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని చాటి చెప్పేందుకు జిఎంఆర్ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో భూపాలపల్లిలో 2023 సెకండ్ ఎడిషన్ ఆఫ్ మారథాన్ పోటీలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి జ్యోతి దంపతులు, జిల్లా కలెక్టర్ బవేష్ మిశ్రాలతో కలిసి జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ కె.సమ్మయ్య ఈ కార్యక్రమంలో పాల్గొని యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపారు. భూపాలపల్లి అంబేద్కర్ స్టేడియం వేదికగా నిర్వహించిన ఆఫ్ మారథాన్ లో వయస్సుతో సంబంధం లేకుండా దాదాపు 700 మంది 5కె, 10కె, 21కె రన్‌లో పాల్గొన్నారు. 21.1కె హాఫ్ మారతాన్ రేసును మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య రెండు గంటల రెండు నిమిషాలలో పూర్తి చేయడం గమనార్హం. ఈ సందర్భంగా కమిషనర్ సమ్మయ్యను అభినందించిన ఎమ్మెల్యే గండ్ర దంపతులు, కలెక్టర్ బావెష్ మిశ్రాలు మెడల్‌ను ప్రదానం చేశారు.

### శ్రీ వాసవి క్లబ్, శ్రీ వాసవీ వనితా క్లబ్

## నూతన కార్యవర్గం పదవీ ప్రమాణ స్వీకారం

### ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

తొర్రూరు, మార్చి 12 (మనం న్యూస్) : వాసవి క్లబ్ నూతన అధ్యక్షుడిగా వజినేపల్లీ అనిల్, వాసవీ వనితా క్లబ్ అధ్యక్షురాలిగా వజినేపల్లి దీప లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక ఓ ఫంక్షన్ హాలు లో జరిగిన నిరాడంబర కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఆర్యవైశ్యులు కేవలం సంపాదన, వ్యాపారమే లక్ష్యంగా కాకుండా సేవా తత్పరతతో పనిచేసే గొప్ప లక్షణం ఉన్న సామాజిక వర్గం అని మంత్రి అన్నారు. సమాజంలో ధనిక వర్గంగా ఉన్న వాళ్ళు వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ సమాజంలో తమకంటూ ఒక మంచి గుర్తింపుని పొందారని చెప్పారు. తనకు ఆర్యవైశ్య సామాజిక వర్గంతో 40 ఏళ్లగా అనుబంధం ఉందని వాళ్ళ అనుబంధంతో తాను ఇంత గొప్ప స్థాయికి ఎదిగానని చెప్పారు. కచ్చి తత్వానికి, నమ్మకానికి, ప్రేమకు, సేవకు మారుపేరుగా ఎదిగారని మంత్రి తెలిపారు. అయితే ఆర్యవైశ్య లను నిరుపేదలు ఉన్నారని ఆ నిరుపేదలను ఆదుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. ఆర్యవైశ్యులు ఈ క్లబ్బుల్లో సభ్యులుగా చేరి తమ సామాజిక వర్గంలోని నిరుపేదలను ఆదుకోవడమే కాక సమాజంలోని ఇతర పేదలను కూడా ఆదుకునే విధంగా చేయాలని మంత్రి సూచించారు. ఇప్పటికే చేస్తున్న సేవలకు మించి తమ సేవలను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. విద్య వైద్యరంగం తో పాటు నిరుపేదలకు పెళ్లిళ్లు చేయడం చదువుకునే వాళ్ళకి ఉన్నత ఇతర చదువులకు అవకాశం కల్పించడం, సాయం చేయడం, నిరుపేదలకు ఇల్లు కట్టించేటువంటి ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని... ఈ దిశగా ఆర్యవైశ్య సంఘాలు వాసవి క్లబ్ వాసవి వనితా క్లబ్ ఆలోచించాలని మంత్రి సూచించారు. తొర్రూరు వాసవి క్లబ్, వాసవి వనితా



క్లబ్ లకు నా చిరకాల మిత్రులు వజినేపల్లి అనిల్ వజినేపల్లి దీపలు ఎన్నిక కావడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించింది అన్నారు.

**తొర్రూరు వాసవీ భవన్ కు రూ.40 లక్షలు**

ఈ రెండు క్లబ్బులకు తను రెండు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని మంత్రి తెలిపారు. తొర్రూరు పట్టణంలో వాసవి భవన్ నిర్మాణానికి 40 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నామన్నారు. అన్ని రంగులతో మంచి భవనాన్ని నిర్మింప చేస్తామన్నారు. ఈ వాసవి భవన కేంద్రంగా విశిష్ట సేవలు అందించాలని చెప్పారు. జిల్లా ఇన్ చార్జి ప్రొద్దుటూరి గౌరీ శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తొర్రూరు వాసవి క్లబ్ అధ్యక్షుడిగా వజినేపల్లి అనిల్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా చిదురాల నవీన్ కుమార్, కోశాధికారిగా చీదర మహేష్ లు పదవీ ప్రమాణం చేశారు. అలాగే వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలిగా వజినేపల్లి దీప, ప్రధాన కార్యదర్శిగా చీదర నీలిమ, కోశాధికారిగా చిదిరాల గీత లు పదవీ ప్రమాణం చేశారు.కాగా ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, వివిధ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

### ఘనంగా పారమిత పాఠశాలలో

## ఘనంగా 'ధర్మ' కార్యక్రమ ముగింపు వేడుకలు



కరీంనగర్ కలెక్టరేట్, మార్చి 12 (మనం న్యూస్)ః నగరంలోని మంకమ్మతోట పారమిత ఉన్నత పాఠశాలలో రెండు రోజుల పాటు కొనసాగిన 'ధర్మ' ఏ హోలీ సత్సంగ్' ఆధ్యాత్మిక కార్యక్రమ ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం జరిగిన ముగింపు వేడుకల్లో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులతో పాటు, కరీంనగర్ పట్టణ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలలోని విషయాలతో పాటు ఆధ్యాత్మిక పరమైన విలువలను తెలియ జేయాలనే ఆలోచనతో అన్ని మతాల్లోని సారాన్ని గ్రహింపజేసేలా వసుదైక కుటుంబం, పంచ ప్రయాగ, గయత్రయ, ధన్వంతరి, గీతామందిరం, వారణాసి దర్శనం, జ్యోతిర్లింగాలు, గ్రహవీక్షణం, ద్వైతం, అద్వైతం, విశిష్టాద్వైతం, పుష్కరబ్రహ్మ, సంస్క ృతి, సైన్స్ మొదలగు అంశాలతో అత్యద్భుతమైన ప్రదర్శనలు నిర్వహించారు. రామాయణం,మహాభారతం మొదలగు కావ్యాలపై విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాలను సందర్శించిన విద్యార్థుల తల్లిదండ్రులు ఇంతకు ముందెన్నడూ, ఎక్కడా ఇటువంటి కార్యక్రమాలను సందర్శించలేదని తెలిపారు. అలాగే ఇక్కడ తెలుసుకున్న సమాచారం ఆధారంగా యాత్రలను సందర్శించినప్పుడు పరిపూర్ణమైన అవగాహన కలుగుతుందని అభివర్ణించారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు మాట్లాడుతూ సమాజ భవిష్యత్తు నేటి యువత పై ఆధారపడి ఉందని, ఈ నేపధ్యంలో పిల్లలకు చదువుతో పాటు ఆధ్యాత్మిక విలువలు నేర్పి వారికి మన మూలాలను తెలుపవలసిన బాద్యత అందరిపై ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో మరిన్ని చేయాలని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు.ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కమలాకర్, బాలాజీ, ప్రశాంత్, కవిత, తిరుపతిరావు, సాగర్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## పండుగలా వజ్రోత్సవాలు

### వజ్రోత్సవాల కార్యక్రమం మిగతా వారికి ఆదర్శం

### ఆకట్టుకున్న చిన్నారుల నాట్యప్రదర్శన

కోహెడ,మార్చి 12, మనం న్యూస్: మండలంలోని తంగళ్ళపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాల స్థాపించి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా వజ్రోత్సవ సంబురాలను ఆదివారం పూర్వ విద్యార్థులు పండుగలా నిర్వహించారు. 75 సంవత్సరాల నుండి చదువుకున్న విద్యార్థులు వివిధ దేశాలలో, వివిధ రంగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమానికి కుటుంబ సమేతంగా హాజరయ్యి వేడుకల్లో పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో కల సరస్వతీ మాత విగ్రహనికి పూజ కార్యక్రమాలు నిర్వహించి, కార్యక్రమ ముఖ్య నిర్వహకులు తడిసిన రాజశేఖర్‌రెడ్డి, గ్రామసర్పంచ్ పాము నాగేశ్వరి-శ్రీకాంత్, ఎంపీటీసీ కొనే శేఖర్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల సందేశాలు, చిన్నారులచే నాట్య ప్రదర్శన, సుప్రసిద్ధ కూచిపూడి నాట్యప్రదర్శన, సాంస్క ృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఆనంతరం వారు మాట్లాడుతూ పాఠశాల ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా వజ్రోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. వజ్రోత్సవాల కార్యక్రమం మిగతా గ్రామాలకు, పట్టణాలకు తంగళ్ళపల్లి ప్రభుత్వ పాఠశాల ఆదర్శంగా




నిలుస్తుందని వారు తెలిపారు. తంగళ్ళపల్లి పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులను, కార్యక్రమ నిర్వహణకు ఆర్థిక సహయం అందజేసిన, నిర్వాహకులను, పాఠశాలకు ఎల్లవేళలా సహకరిస్తున్న వివిధ ట్రస్టు నిర్వాహకులను ఈ కార్యక్రమంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బండమీది రాజమౌళి, బండిపల్లి నారాయణ, పాము శ్రీకాంత్, బండారి మధు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.బాలయ్య, వి.చంద్రశేఖర్, ఎస్ఎంసి చైర్మన్లు బత్తిని సంపత్‌కుమార్, చుక్క సురేశ్, పిల్లి నర్సయ్య, ముప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, తడిసిన నారాయణరెడ్డి, పిల్లి సత్యనారాయణ, పిల్లి సంపత్, వ్యాఖ్యాత ఎల్.జగదీశ్వర్, వివిధ గ్రామాల నుండి వచ్చిన పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులున్నారు.

## బీసీ కులాల ఆత్మగౌరవ భవనాలు పరిశోధనలకు కేంద్ర బిందువులు కావాలి

- ప్రతి పురుషుని విజయంలో స్త్రీ పాత్ర ఎంతో విలువైనది
- అందరికీ విద్యానందించాల సంకల్పంతోనే గురుకుల విద్యాలయాల ఏర్పాటు
- వ్యవస్థీకృతమైన అంశాలకు నల్గొండ విశ్వబ్రాహ్మణ సంస్థ నాంది పలకాలి
- తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్

నల్లగొండ, మార్చి 12 (మనం ప్రతినిధి) : తెలంగాణ ప్రభుత్వం అన్ని కులాలను గౌరవించేలా వివిధ బీసీ సంఘాలకు నిర్మిస్తున్న ఆత్మగౌరవభవనాలు ఆయా కుల వృత్తులను ఆధునికరించేలా తమ జాతి అభివృద్ధికి పరిశోధన కేంద్ర బిందువులు కావాలి. సృష్టికి మూలం స్త్రీ అలాంటి మహిళా మణులను గౌరవించేలా సత్కారం చేయటం అర్షనీయమని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్ అన్నారు. విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాలలో పనిచేస్తున్న విశ్వబ్రాహ్మణ మహిళలకు ఆదివారం నల్గొండలోని హైదరాబాదు రోడ్డులో గల విశ్వకర్మ భవన్ లో. అందించిన విశిష్ట సేవా పురస్కారాల మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైనారు. విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రచురణతో కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మనుషులంతా ఒకటేనని లోకకల్యానార్థం తన బోధనను వ్యాప్తి చేస్తూ బ్రహ్మం తత్వం, జ్ఞానాన్ని వ్యాప్తి చేసిన జగద్గురు శ్రీమద్ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారు చెప్పిన సత్యాలు నేడు అనేక దర్పణాలుగా కనిపిస్తున్నాయన్నారు. సమాజానికి నాగరికత నాగరికతతో పాటు ఎన్నో అంశాలను తెలిపినటువంటి మూలపురుషుడు విశ్వకర్మ అని అన్నారు. తెలంగాణలో అక్షరాస్యతలో చూస్తే ఐదు శాతం విశ్వబ్రాహ్మణులు వంశీలున్నారన్నారు. అయినప్పటికీ పంచదారైనా విశ్వకర బ్రాహ్మణుల చేతురుత్తులు కనుమరుగుతున్నడంతో అనేక ఇబ్బందులను




ఎదుర్కొంటున్నారని తెలిపారు. అలాంటి వంశీయులైనటువంటి విశ్వకర్మ స్త్రీ శక్తిని గౌరవిస్తూ 48 మంది మహిళలకు సన్మానం చేయడం బృహత్తర కార్యక్రమం అని కీర్తించారు. ప్రతి పురుషుని విజయ వెనకాల స్త్రీ ఉంటుందని అలాంటి నారీమలు వెన్ను తట్టి ప్రోత్సహిస్తుండడంతోనే పురుషులు విజయవంతంగా వివిధ హోదాల్లో కొనసాగుతున్నారని ఇది సత్యం అన్నారు. చదివే ప్రపంచ జ్ఞానాన్ని నేర్పిస్తుందని సంకల్పంతో బీసీ కులాల పిల్లలు ఉన్నత చదువులు చదివేలా కేజీ టు పీజీ ఉచిత విద్యను అందించేందుకు ప్రభుత్వం గురుకులాలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యతో బోధన సాగిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నేడు సన్మానం పొందినటువంటి ఉపాధ్యాయులు తమవంతుగా ప్రతి ఒక్కరూ ఐదుగురు విద్యార్థులను తెలంగాణ గురుకుల విద్యాసంస్థల లో ప్రవేశానికి నిర్వహించే ఎంట్రన్స్ టెస్టు రాయించి సీటు సాధించేలా ప్రోత్సహించాలన్నారు. మహిళలకు పారిశ్రామిక రంగాలలో రాణించేలా ప్రభుత్వం రూ పది నుంచి 40 లక్షల వరకు రుణ సౌకర్యాలను కనిపిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకొని మహిళలు కూడా పురుషులతో సమానంగా రాణించాలని కోరారు. విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ ఆధ్వర్యంలో యువతకు మహిళలకు ఉపయుక్తమైనటువంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు అందుకు నల్గొండ సేవా సంస్థ వ్యవస్థకులమైన అంశాలతో కేంద్ర బిందువుగా నిలిచి తెలంగాణకు ఆదర్శం కావాలన్నారు. వీటి ఏర్పాటుకు తన వంతుగా సహకారం అందిస్తామని ప్రజలకు అవసరమైన కార్యక్రమాలు నిర్వహిస్తే జిల్లా కలెక్టర్ లాంటి వారు సహకారం అందించడానికి కూడా సిద్ధంగా ఉంటారని ఆ దిశగా ఆలోచనలు చేసి సమాజ నిర్మాణానికి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛందంగా పరిశ్రమను స్థాపించి ఉత్పత్తులు చేసేవారి వస్తువులను ప్రభుత్వమే కొనుగోలు చేసి గురుకుల పాఠశాలలో ఇతర సంస్థలకు అందజేస్తుందని గుర్తు చేశారు. ఇందుకు ఉదాహరణ జైల్లో శాఖ స్వయం సహాయక బృందాల మహిళలు చేస్తున్న ఉత్పత్తులే దర్పణం పడతాయి అన్నారు. ప్రధాన వక్తగా విచ్చేసిన ప్రభుత్వం మహిళా కళాశాల ఘట్కేసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ దాసోజు పద్మావతి మాట్లాడుతూ మహిళల యొక్క అభ్యున్నతి మహిళా విశిష్టత నేటి యువతరం పాటించాల్సిన అంశాలను కండ్ల కట్టినట్టు వివరించారు. వేడుకల్లో చిన్నారులు చేసిన శాస్త్రీయ సంస్క ృతిక నృత్య ప్రదర్శనలు హావభావాలను విశేషంగా ఆకట్టుకున్నాయి. విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు విశ్రాంత సూపరిండెంట్ కృష్ణమాచారి చిన్నారులను అభినందించి నగదు బహుమతులను అందజేశారు. అనంతరం వివిధ రంగాల్లో పనిచేస్తున్న 48 మంది మహిళలను ఉద్యోగులను ఘనంగా సన్మానించి జ్ఞాపిక తో పాటు సర్టిఫికెట్లను అందజేశారు. సభలో స్వాగత ఉపన్యాసాన్ని. అసిస్టెంట్ ప్రొఫెసర్ విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ ప్రచార కార్యదర్శి బొడ్డుపల్లి రామకృష్ణ వివరించారు . విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి పెండోటి సోము మాట్లాడుతూ సేవా సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఉద్దేశము ఇతర అంశాలను నివేదికను సభకు తెలియజేశారు . విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు దాసుజు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ మారోజు నందకుమార్ ఆచారి,. కొండోజు పుల్లయ్య, విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ మహిళా కార్యవర్గ సభ్యులు పర్వతం శోభారాణి , విశిష్ట అతిథులు సినిమా డైరెక్టర్ సూ రోజు మంజుల తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సొల్లేటి పద్మ, దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ బోధనకు సుమతి, అధ్యాపకురాలు కుచ్చెలకంటి పద్మజ, బీబీనగర్ అనురాధ,. డాక్టర్ క్రాంతి,. ప్రముఖ సిద్ధాంతి బేతోలు సత్యనారాయణ, తెలంగాణ గిడ్డంగుల శాఖ రీజినల్ మేనేజర్ అద్దంకి కృష్ణమాచారి, లైన్స్ క్లబ్ గోల్ అధ్యక్షుడు కొల్లోరు శేఖర్, విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ కార్యవర్విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ నిర్వాహకులు దాసోజు బ్రహ్మాచారి శ్రీపాద కృష్ణమాచారి మ్యారేజ్ బ్యూరో కన్వీనర్ పగిడిమర్రి వెంకటాచారి కోశాధికారి పర్వతం నరేంద్రబాబు, కూరల వెంకటేశ్వర్లు దాసోజు యాదగిరి తరుణోజు భీష్మ చారి, కొల్లోజు ఓంకార చారి, మొర్మోజు శ్రీనాథ్, దాసోజు రవికుమార్ , ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక

# కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలు నిర్వీర్యం చేసింది

- మోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క మీ అమలు కాలేదు
- కవిత లిక్కర్ స్కాం నుండి ప్రజల దృష్టి మరల్చడానికే మహిళా రిజర్వేషన్ బిల్లు అంశం
- లిక్కర్ స్కాం కేసులో బిజెపి బిఆర్ఎస్ దొంగనాటకాలు

వరంగల్, మార్చి 12, మనం బ్యూరో : హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదివారం హన్మకొండ జిల్లాలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 57 వ డివిజన్ గోకుల్ నగర్ జంక్షన్ వద్ద కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ చేసి పాదయాత్రను ప్రారంభించడం జరిగింది. గోవా మాజీ పిసిసి అధ్యక్షులు గిరీష్ చోదాంకర్ ముఖ్య అతిథిగా హాజరై పాదయాత్రలో పాల్గొనడం జరిగింది. ఈ పాదయాత్ర సోని బేకరి అశోక కాలనీ, గాంధీ విగ్రహం అశోక కాలని, సమ్మన్న రేషన్ షాప్, వికాస్ నగర్, గాంధీ విగ్రహం టివి టవర్ కాలని, కష్ణా కాలని, వాజపాయి కాలని, పోచమ్మ గుడి మీదుగా సాగుతూ గోకుల్ నగర్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల చార్జ్ షీట్ ను, రాహుల్ గాంధీ సందేశాన్ని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాల రూపంలో చేరవేశారు. కాలనీల్లో తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకోవడం జరిగింది. అనంతరం గోవా మాజీ పిసిసి అధ్యక్షులు గిరీష్ చోదాంకర్ మాట్లాడుతూ 2014 ఎన్నికల సందర్భంగా మోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీ అమలు కాలేదు డిమోనిటైజేషన్ అంటూ పెద్ద నోట్ల రద్దు ను చేసి నల్ల ధనాన్ని రూపుమాపి ఆ డబ్బు పేద ప్రజల ఖాతాలో జమచేస్తానని చెప్పిన నరేంద్ర మోడీ పేద ప్రజల ఖాతాలో నగదు జమచే స్తానని చెప్పిన మోడీ మాటలు ఏమయినాయి, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటైజేషన్ చేస్తూ అదాని అంబానీలకు కట్టబెట్టింది బిజెపి, గత 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రాజెక్ట్ లు చారిత్రిక కట్టడాలు, ప్రభుత్వ రంగ సంస్థల ను, విశ్వ విద్యాల యాలు ఏర్పాటు చేస్తే ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని అమ్మేస్తున్నాయి, ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారు. యూపీఏ 2 ప్రభుత్వంలో నిత్యావసర వస్తువులు పేద ప్రజలకు అందుబాటులో ఉండే ప్రయత్నం చేశారు యూపీఏ దిగిపోయే సమయంలో గ్యాస్ 414, డీజిల్ 55, పెట్రోల్ 71 రూపాయలకు అందుబాటులో ఉంది ఇప్పుడు చరిత్రలోనే ఎప్పుడు లేని విధంగా ప్రతి రోజు పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలను పెంచుతూ సామాన్య మానవును నడ్డి విరిచిన ఘనత బిజెపి పార్టీది టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకీ వచ్చాక కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలు నిర్వీర్యం చేసింది

అనంతరం నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణా వస్తే ప్రజల బతుకులు మారుతాయని, బాధలు పోతాయని నమ్మిన ప్రజలకు కేసిఆర్ చెంది ఏమి లేదు. పోరాడి సాధించుకున్న తెలంగాణాలో పేద ప్రజలకు ఒరిగింది ఏమి లేదు నిరుద్యోగుల చావులు, రైతుల ఆత్మ హత్యలు, సామాన్య ప్రజల నెత్తిపై అప్పులు తప్ప. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టింది. ఈరోజు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటిని తుంగలో తొక్కింది ఈ ప్రభుత్వానికి కమిషన్లపై ఉన్న శ్రద్ధ అభివద్ధిపై లేదు లిక్కర్ స్కాం కేసులో బిజెపి బిఆర్ఎస్ దొంగనాటకాలు కవిత లిక్కర్ స్కాం నుండి ప్రజల దృష్టి మరల్చడానికే మహిళా రిజర్వేషన్ బిల్లు అంశం కేసిఆర్ ప్రభుత్వంలో ఒక్క మహిళను మంత్రి చేయలేదు రెండో మంత్రివర్గంలో కేవలం ఇద్దిరికి అవకాశం కల్పించి చేతులు దులుకున్న మీప్రభుత్వం మహిళా రిజర్వేషన్ గురించి మాట్లాడుతుంటే విడ్డూరంగా ఉంది. కవిత ఎంపి గా ఉన్నప్పుడుపార్లమెంట్లో మహిళల హక్కుల కోసం ఎన్ని సార్లు మాట్లాడారు,



ఇన్నాళ్ళు కవితకు మాహిళా సాధికారత గుర్తుకు రాలేదా ? తెలంగాణాకు ఆమె ఏదో స్వాతంత్ర్యం తీసుకువచ్చినట్టుగా తెలంగాణాలో ఆమె ఏమో సాధించినట్టుగా ఈరోజు ఆమెకు జేజేలు పలుకుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కూడా దేశ సంపదను చరిత్రను కొల్లగోట్టేన్దుకే వచ్చాయి తప్ప ప్రజలకు సేవ చేసేందుకు రాలేదు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కెసిఆర్ అక్కడ మోడీ ఇక్కడ కేడి ఇద్దరు ప్రజలను మోసం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బంక సతీష్ యాదవ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, మాజీ కార్పో రేటర్ నసీం జహాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లలిత, బి భాగ్యలక్ష్మి, చాముండేశ్వరి, విజయ, బొంత సుజాత, బొల్లు కిషన్, మురళి, రాంమూర్తి, బి స్వప్న, సరోజ, రాజు, లక్ష్మణ్, బబ్లు నవీన్, శ్రవణ్, జ్యోతి, ఆదిత్య, శంకర్, సతీష్, నాగరాజు, సీనియర్ నాయకులు మహమ్మద్ అంకుష్, కే ప్రభావతి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అలువాల కార్తిక్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు పల్లకొండ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్టేట్ ఖోఖో నూతన ప్రెసిడెంట్ గా జంగా రాఘవరెడ్డి ఎన్నిక




హనుమకొండ టౌన్, మార్చి 12, మనం న్యూస్ : హనుమకొండ ఆఫీసర్ క్లబ్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆన్యువల్ జనరల్ బాడీ మీటింగ్, ఎలక్షన్ లో తెలంగాణ నూతనంగా స్టేట్ ఖోఖో ప్రెసిడెంట్ గా జంగా రాఘవరెడ్డి ఎన్నికవ్వడం జరిగింది. ఈ ఎన్నికల అధికారిక అడ్వకేట్ గా కురుమ శ్రీనివాస్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఎన్నికల అబ్జర్వర్లుగా మేకల సీతారాం రెడ్డి, ఆలిండియా ఖోఖో ఫెడరేషన్ నుంచి ఒలంపిక్ అసోసియేషన్ అబ్జర్వర్ గా బి కైలాస్ యాదవ్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ అబ్జర్వర్ గా జి అశోక్ కుమార్ డివైస్ వరంగల్ పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన తెలంగాణ ఖోఖో స్టేట్ ప్రెసిడెంట్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్స్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ ఎలక్షన్‌లో నా మీద నమ్మకంతో నన్ను తెలంగాణ స్టేట్ కూకు ప్రెసిడెంట్ గా నియమించినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా నాతోపాటు గెలుపొందిన వారికి పూలదండలతో శాలువ కప్పి ధన్యవాదాలు కతజ్ఞతలు తెలియజేశారు. గెలిచినవారు వారి కర్తవ్యాన్ని తూచా తప్పకుండా నిజాయితీగా పనిచేయాలని తెలియజేశారు. అదేవిధంగా మా సెక్రెటరీ రామకష్ణ మరణించడం తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ ఖోఖో కు తీరని లోటు వారు యువకులు అనంత స్థాయిలో ఎదగాలని ఆలోచనతో ముందుండి ప్రోత్సహించేవాడు వారు ఇప్పుడు లేని లోటును తీర్చడం కష్టంగా ఉంది ఇప్పుడున్న కొత్త సెక్రెటరీ యువకులకు ప్రోత్సహించి వారికి ఉన్నంత స్థాయి కల్పించాలని వారికి స్టేట్ ప్రెసిడెంట్ తరుపున కోకో ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ వాళ్ల ప్రోత్సాహం ఉంటదని, అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం ఖోఖో లో ముందంజలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ పశ్చిమ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడిపాక గణేష్, కాంటెస్ట్ కార్పొరేటర్ మండల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొండూరు ఆలయ ఉత్సవాలకు భిల్ల సుధీర్ రెడ్డీ రూ.50,116/- ల విరాళము

- పూర్ణకుంభంతో స్వాగతం పలికిన పూజారులు



రాయపర్తి, మార్చి 12, మనం న్యూస్ : కొండూరు గ్రామంలోని చారిత్రక శ్రీ సిద్దేశ్వర స్వామి, ధ్వజస్తంభ, బంగారు మైసమ్మ, జంట నాగుల పున:ప్రతిష్ట, కుంభాభిషేక, రజతోత్సవ వేడుకలకు రాయపర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ జిల్లా నాయకుడు, రాయపర్తి పిఎస్‌సిఎస్ మాజీ చైర్మన్ భిల్ల సుధీర్ రెడ్డి రూ 50,116/ లు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా ఆధ్యాత్మిక చింతన పెంపొందించుకోవాలని దీనివల్ల మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్ర సరితా రవీందర్ రెడ్డి, ఉత్సవ కమిటీ ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ఆలయంలో జరిగే ఉత్సవాలకు విరాళం అందజేసేందుకు సోమవారం గ్రామానికి చేరుకున్న సుధీర్ రెడ్డి కి వేద పండితులు పరుశురాం కిరణ్ కుమార ఆచార్యులు, ఆరుట్ల రామకష్ణ ఆచార్య లు గ్రామ పెద్దలంతా కలిసి పూర్ణకుంభం తో స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి ఆలయ అభివద్ధి కమిటీ ఉత్సవ కమిటీ ప్రతినిధులకు డబ్బులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు వీరమనేని సత్యనారాయణ రావు, కరిమెళ్ళ సోమేశ్వరరావు, పులి సోమయ్య, వల్లపు వెంకన్న, నేరెల్లి రాములు, ఆవుల కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పక్షపాతిగా ఆదరణ పొందుతున్న తెలంగాణ ప్రభుత్వం

- 10 లక్షల ఆడపిల్లలకు షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మి
- కెసిఆర్ కిట్స్, ఆరోగ్యలక్ష్మి, అమ్మఒడి లాంటి మహిళలకు పథకాలు....
- మహిళా దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు ..

ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్



కాజీపేట, మార్చి 12, మనం న్యూస్ : మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న వారోత్సవంలో బాగంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహిళలకు సన్మాన కార్యక్రమం, ఆటల పోటీల్లో గెలిచిన వారికి బహుమతుల ప్రధానోత్సవాన్ని ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ విప్ వినయ్ భాస్కర్ మాట్లాడుతూ మహిళలను ప్రోత్సహించడానికి వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో బాగంగా నిర్వహించిన ఆటల పోటలలో గెలుపొందిన ప్రతి ఒక్కరికీ బహుమతులు అందచేస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఏర్పాటైన నాటినుంచి నేటివరకు 10 లక్షల మంది ఆడపిల్లల పెండ్లికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్థికంగా ఆదుకున్నారని, 10 లక్షల మంది తల్లులకు కేసీఆర్ కిట్స్ అందించి ఆర్థికంగా ఆలంబననిస్తూ, ఆరోగ్య లక్ష్మి, అమ్మ ఒడి వంటి పథకాలతో పాటు, వితంతువులు, వద్ధ మహిళలు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలకు నెలనెలా సకాలంలో పెన్షన్లు అందచేస్తూ, షీ టీమ్స్ ద్వారా రక్షణ కల్పిస్తూ ఇంకా అనేక పథకాలను అమలు చేస్తూన్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం, 'మహిళా బంధు'గా మహిళా లోకంచేత ఆదరణ పొందుతున్నదన్నారు. ఈనెల13 నేటి ఉదయం 10:00 నుండి సాయంత్రం 5 గంటల వరకు 8 రకాల వైద్య పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్క మహిళ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈనెల 14 న పారిశ్రామిక రంగంలో మహిళలను ప్రోత్సహించడానికి కేయులో ఆడిటోరియంలో వి హబ్ వారి ఆధ్వర్యంలో వన్డే వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూడామాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు తాళ్లపల్లి జనార్దన్ గౌడ్, మహిళా కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టుదలతో విద్యను అభ్యసించాలి

- ఆన్‌లైన్ మోసాలను విద్యార్థు అరికట్టాలి
- ఒయాసిస్ హై స్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో స్టేషన్ ఘన్‌పూర్ ఏసీపీ రఘుచండర్




స్టేషన్ ఘన్పూర్, మార్చి 12, మనం న్యూస్ : స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రంలోని ఒయాసిస్ హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు స్టేషన్ ఘన్పూర్ ఏసిపి రఘుచందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్ రెడ్డి అధ్యక్షత జరిగిన వేడుకల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తల్లి దండ్రులు, విద్యార్థులు ఆన్లైన్ మొబైల్ ద్వారా జరిగే మోసాలను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు ఈరోజు కన్న తల్లి దండ్రులు మిమ్మల్ని ఉన్నత చదువులు చదివించాలని ఎన్నో కలలు కంటున్నారని ఆ కలల్ని నిజము చేయాలంటే మీరు గురువులు బోధించిన విషయాలను చక్కగా వినాలని ఉన్నత స్థాయికి ఎదగాలని పాఠశాలకు కన్న తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆయన అన్నారు. స్టేషన్ ఘన్పూర్ జడ్పిటిసి మారపాక రవి మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివితే తప్పకుండా లక్ష్యాన్ని చేరుతారని అన్నారు. అతి నిరుపేద కుటుంబంలో పుట్టిన నేను తాటికొండ గ్రామంలో రాజకీయ ఓనమాలు నేర్చుకొని ఒకసారి స్టేషన్ ఘన్పూర్ ఎంపిపి గా మరొకసారి స్టేషన్ ఘన్పూర్ జడ్పిటిసిగా పదవులు చేపట్టానని ఆయన అన్నారు మా వంతుగా తప్పకుండా పాఠశాలకు సహకారం అందిస్తామని అని అన్నారు. సీఐ రాఘవేందర్ మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివిన వారి ఆలోచన విధానాలు వేరే ఉంటాయని ఈరోజు సమాజంలో ఒక స్థాయికి ఎదగాలంటే పాఠశాల నుండే గురువుల నేర్పిన పాఠాలను తప్పకుండా క్రమశిక్షణతో నేర్చుకోవాలని ప్రైవేటు పాఠశాలలు నడపడం అంటే ఆషామాషి కాదని ఈరోజే ఎన్నో కష్టలను ఓర్చుకొని మీకు ఉన్నత విద్యను అందిస్తున్నారని వారన్నారు స్టేషన్ ఘన్పూర్ ఎంఈఓ భగవాన్ మాట్లాడుతూ పట్టుదల ప్రణాళికతో చదివి తమ మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని తమ తల్లి దండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని ఆయన అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడాకారులుగా తయారు చేస్తున్నాము వ్యాయామం, కరాటే, విజ్ఞాన విహార యాత్రలు సైన్స్‌ఫెయిర్ ప్రతి దాంట్లో విద్యార్థులకు అవకాశాలన్నీ కల్పిస్తున్నామని వారు గుర్తు చేశారు పాఠశాల అభివద్ధికి తల్లిదండ్రులే కాకుండా అధికారులు కూడా సహాయ సహకారాలు మాకు అందిస్తే మరింత విద్యను అందిస్తామని అన్నారు అదేవిధంగా మా పాఠశాలలో ఉపాధ్యాయులు క్రమశిక్షణతో విద్యాబోధనను అందిస్తున్నారని అందుకోసమే ఈరోజు ఎన్ని పాఠశాలలో ఉన్నప్పటికీ మాకు ప్రత్యేక స్థానం కల్పిస్తున్నారని వారన్నారు. గత సంవత్సరం పదవ తరగతి విద్యార్థిని జయ సౌమ్య, శ్రీవిద్య పదవ తరగతిలో మండల ఫస్ట్ ర్యాంకు 10/10 సాధించిన వివిధ రకాల టాలెంట్ టెస్టులలో రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులు సాధించిన శ్వేధన్ రెడ్డి, దివ్య, హాసిని, అక్షర, రక్షిత, దేవి, మానస, దినాకర్, మహేష్ లను ప్రత్యేకంగా మోడల్స్ ఏసిపి రఘుచందర్ అందించారు. పాఠశాలలో జరిగిన సాంస్కతిక కార్యక్రమాలలో విద్యార్థులు ఆలరించిన వాటిని ఎంతగానో ఆకట్టుకున్నాయి

## ఘనంగా ఎర్రబెల్లి ఉషమ్మ దయాకర్ రావు వివాహ దినోత్సవ వేడుకలు



రాయపర్తి, మార్చి 12, మనం న్యూస్ : వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని బస్సు స్టాండ్ ఆవరణలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు-ఉషమ్మ దంపతుల వివాహ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రాయపర్తి బస్సు స్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేసి ఎర్రబెల్లి ఉష దయాకర్ రావు దంపతులకు రాయపర్తి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహ నాయక్, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు భిల్లా సుధీర్ రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ లక్ష్మినారాయణ, పార్టీ జిల్లా మహిళా నాయకులు కాంచనపల్లి వనజ రాణి, మండల పార్టీ ఉపాధ్యక్షులు సిరికొండ నవల, రాయపర్తి సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసి లు బిల్లా సుభాష్ రెడ్డి, ఐత రామ్‌చందర్, మండల యూత్ అధ్యక్షుడు ముత్తడి సాగర్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు చెవ్వ్వా కాశి నాథం, పార్టీ సహాయ కార్యదర్శి ఢొడిశెట్టి రామారావు, సర్పంచ్ లు నలామాష సారయ్య, కుక్కల భాస్కర్, బద్రు నాయక్, ఎంపీటీసీ గాడిపెల్లి వెంకన్న, మండల పార్టీ నాయకులు బందెల బాలరాజు, మచ్చ సత్యం, పోగులకొండ వేణు, ఐత కుమార్, ఎండి మోహినుద్దీన్, ఉబ్బని సింహాద్రి, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా

## కట్ల కిషోర్‌ను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేసిన తెలంగాణ వెంకటేశ్వరరావు



మహాముత్తారం, మార్చి 12, (మనం న్యూస్): మహాముత్తారం మండలం ములుగు పల్లి గ్రామానికి చెందిన కట్ల కిషోర్ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు,టిపియూస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు తెలంగాణ వెంకటేశ్వరరావు హాస్పిటల్ వెళ్లి కట్ల కిషోర్ ను పరామర్శించారు.గాంధీ హాస్పిటల్ సూపరింటెండెంట్ రాజారావుతో మరియు అక్కడ ఉన్న వైద్యులతో మాట్లాడుతూ కిషోర్ కు మెరుగైనా వైద్యం అందించాలని కోరారు.వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు.

## మండల కేంద్రంలో మాల భేరి వ్యవస్థాపకురాలి జన్మదిన వేడుకలు



మహాముత్తారం, మార్చి12, (మనం న్యూస్): మాలభేరి వ్యవస్థాపకురాలు జోని కుమారి జన్మదిన వేడుకలు మహాముత్తారం మండలం మాల బేరి మండల అధ్యక్షుడు రేవల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ మహిళ కన్వీనర్,బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు లింగమళ్ళ రమాదేవి హాజరై కేక్ కట్ చేశారు.అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో మాలబేరీ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం



మహాముత్తారం, మార్చి12, (మనం న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలానికి చెందిన మాజీ మండల అధ్యక్షుడు మెండ వెంకటస్వామీని కాళేశ్వర ముక్తేశ్వర స్వామి డైరెక్టర్ గా అధిష్టానం నియమించిన విషయం తెలిసినదే.నేడు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమము జరుగును.కావున మండలంలో ఉన్న సర్పంచులు, ఎంపీటీసీలు, సింగల్ విండో డైరెక్టర్స్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని మెండ వెంకటస్వామీ కోరారు.

## పలువురు యువకులు బీజేపీలో చేరిక



బచ్చన్నపేట, మార్చి 11, మనం న్యూస్ : మండలంలోని ఇటుకాలపల్లి, రామచంద్రాపురం గ్రామాలకు చెందిన కొందర యువకులు బీజేపీ మండల అధ్యక్షులు సద్ది సోమిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప ఆధ్వర్యంలో ఆ పార్టీలో చేరారు. ఆదివారం శాలువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు బీరప్ప, సోమిరెడ్డి లు అనంతరం ఆ యువకులు మాట్లాడుతూ బిజెపి చేస్తున్న అభివద్ధి పనులను చూసి ఆకర్షితులమయ్యామన్నారు. ప్రపంచానికే ఒక దీక్షుచిగా దేశంలో బీజేపీ పాలన ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసికెళ్తామన్నారు. పార్టీలో చేరిన వారు చేవెల్లి శ్రీకాంత్, ఉత్కం నగేష్, కొన్నె నర్సింలు, వేములవాడ భాను, నర్మెట కిషన్, పగిడి నాగరాజు, శ్రీకాంత్, శ్రీను, నాగరాజు, శ్రీనివాసు తదితరులు వున్నారు.

## దుర్గ మాత ఆలయానికి ముక్కెర విరాళం



బచ్చన్నపేట, మార్చి 11, మనం న్యూస్ : మండలంలోని మన్సాన్‌పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన దుర్గా మాత ఆలయానికి 20 వేల రూపాయల అందించారు బీజేపీ రాష్ట్ర నాయకులు ముక్కెర తిరుపతి రెడ్డి. ఆదివారం జరిగిన దుర్గామాత పండగ సందర్భంగా విచ్చేసి అందించిన ఈ సహాయ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవిఎల్ఎన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పంజాల తార శ్రీధర్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు గీసా సందీప్, బూత్ అధ్యక్షులు మ్యాకల రమేష్, బాలకిషన్, సంతోష్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నారాయణ జ్ఞాపకార్థం చలివేంద్రం ప్రారంభం

బచ్చన్నపేట, మార్చి 12, మనం న్యూస్ : ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన దాత జిల్లా శ్రీనుకు అభినందనలు తెలుపాలని ఎస్సై సజన్ కుమార్, సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రానికి చెందిన జిల్లా నారాయణ జ్ఞాపకార్థం తనయులు శ్రీనివాస్ చౌరస్తాలో చలివేంద్రం ఏర్పాటు చేయగా ఎస్సై సజన్, సర్పంచ్ మల్లారెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రానికి వివిధ గ్రామాల నుండి పలు పనులపై వచ్చే గ్రామస్తులకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇలాగే దాతలు ముందుకు వచ్చి స్వచ్ఛంద పనులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు వార్డు మెంబర్ గోలి బుచ్చిరాజు, భరత్ , వెంకటేష్, కైసర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి

- మృతుడు కర్మాగారం ఆసుపత్రి అటెండర్
- కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు





తాండూర్ టౌన్ మార్చ్ 12( మనం న్యూస్) అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన తాండూర్ మండలంలోని ఐ సి ఎల్( ఇండియా సిమెంట్ కర్మాగారం) లో వెలుగులోకి వచ్చింది. కరణ్ కోట్ పోలీసులు, కుటుంబ సభ్యుల తెలిపిన వివరాల ప్రకారం.. తాండూర్ మండలం జిన్గుర్తి గ్రామానికి చెందిన లక్ష్మణ్ చాలా ఏళ్ల క్రితం తాండూర్ పట్టణం ఎన్టీఆర్ నగర్లో ఇల్లు నిర్మించుకొని భార్యా పిల్లలతో జీవనం సాగిస్తుండెను. గత 26 ఏళ్లుగా లక్ష్మణ్ తాండూర్ మండలం మల్కాపూర్ సమీపంలోని ఐసిఎల్ కర్మాగారంలో కొనసాగుతున్న ఆసుపత్రిలో అటెండర్ గా పనిచేస్తుండేవాడు. అయితే శనివారం రాత్రి విధులు ముగించుకొని కర్మాగారంలో తనకు కేటాయించిన గదిలో కొల్లం పెట్టుకుని నిద్రించాడు. ఆదివారం ఉదయం మెడికల్ ఆఫీసర్ లక్ష్మణ్ కు ఫోన్ చేయగా స్పందించలేదు. గది వద్దకు వెళ్లి లక్ష్మణులు పిలిచిన పలకలేదు. అప్పటికే చలనం లేకుండా పడి ఉన్నాడు. ఈ విషయం తన తోటి సిబ్బందికి తెలియడంతో వారు వెంటనే కుటుంబీకులకు మరియు కరణ్ కోట్ పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న ఎస్సై మధుసూదన్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా లక్ష్మణ్ చనిపోయినట్లుగా గుర్తించారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం తాండూర్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే లక్ష్మణ్ గుండెపోటుతో మృతి చెందాడా.. పిడ్స్ వచ్చి మృతి చెందాడ అనే కోణంలో పోలీసులు, కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఎస్సై మధుసూదన్ రెడ్డి తెలిపారు. మరోవైపు లక్ష్మణ్ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు రవి సిందే, గని కార్మిక సంఘం మాజీ వైస్ చైర్మన్ పండరి, మాజీ ఎంపీటీసీ రఘునాథ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వడ్ల మల్లేశం తదితరులు ఆసుపత్రికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా మృతుని కుటుంబాన్ని కర్మాగారం యాజమాన్యం ఆదుకోవాలని వారు కోరారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



వరంగల్ మట్టెవాడ, మార్చి 12, మనం న్యూస్ : 23 వ డివిజన్ కు చెందిన 14,01,624/ రూపాయల విలువగల 14 కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి పథకం పేద ఆడబిడ్డలకు వరంగా మారిందని ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ గొప్పగా అభివృద్ధి చెందుతుందని కేసీఆర్ సంక్షేమ పథకాలు అందని ఇళ్ళు ఈ రాష్ట్రములో ఒక్కటి కూడా ఉండదని ప్రతి ఇంట్లో సంక్షేమం ప్రతి మోమున సంతోషం కొరకే మేము అహర్నిశలు శ్రమిస్తున్నామన్నారు. కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో నియోజకవర్గాన్ని గొప్పగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ యెలగం లీలావతి సత్యనారాయణ, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నన్నపునేని ని గజమాలతో సత్కరించిన డివిజన్ల అధ్యక్షులు



వరంగల్ శివనగర్, మార్చి 12, మనం న్యూస్ : వరంగల్ జిల్లా కలెక్టరేట్ నిర్మాణానికి వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అజంజాహి మిల్స్ గ్రౌండ్ స్థలాన్ని కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిన సందర్భంగా పేదల ఇండ్ల మధ్య కలెక్టరేట్ నిర్మించేందుకు అహర్నిశలు కషి చేసి పట్టువిడని విక్రమార్కుడిలా కష్టపడి సాధించిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ను నియోజకవర్గంలోని డివిజన్ల అధ్యక్షులు గజమాలతో సత్కరించి స్వీట్ తినిపించి కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ల అధ్యక్షులు సోల రాజు, యాకుబ్, రాజేష్, ఉమెందర్,ఇగ్బాల్ పాషా, అనిల్, శివ, సతీష్ కుమార్, శివరాజ్, అల్తాఫ్, విజయ్ భరత్, రమేష్, రవి, సందీప్, వినయ్, సతీష్, యాకయ్య, విజయ్ కుమార్, కట్టమల్ల, నర్సింగమ్, విజయ్, ఏడుల రమేష్, క్ర్ర కుమార్ ఉన్నారు

## ఎన్ఎస్‌యుఐ యూత్ కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనం



బచ్చన్నపేట, మార్చి 11, మనం న్యూస్ : పూర్వ ఎన్ఎస్‌యుఐ కాంగ్రెస్ నాయకుల ఆత్మీయ సమ్మేళనానికి హాజరైనట్లు ఆలింపూర్ ఎంపిటిసి మసూద్ అలీ తెలిపారు. ఆదివారం హైదరాబాద్ గాంధీభవన్ లో జరిగిన పూర్వ ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్ నేతల ఆత్మీయ సమ్మేళనంలో నాతో పాటు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జ్యోతి భాస్కర్, మైనారిటీ నాయకులు నజీర్ పాల్గొన్నారన్నారు. డాక్టర్ రవిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏఐసిసి కార్యదర్శి నదీం జావేద్ రోహిత్ చౌదరి సిఎల్పి నేత బట్టి విక్రమార్క, పిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్ కుమార్, టిపిసిసి మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య పాల్గొని రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపుకు కష్టపడాలన్నారు. భవిష్యత్తు లో ఎన్ఎస్‌యుఐ యూత్ కాంగ్రెస్ లో పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుందని అన్నారు

## బంధనాగారంలో దుర్గామాత ఆలయానికి భూమి పూజ



బచ్చన్నపేట, మార్చి 11, మనం న్యూస్ : మండలంలోని బంధనాగారం గ్రామంలో నూతనంగా నిర్మించబోయే దుర్గామాత ఆలయానికి భూమి పూజ నిర్వహించినట్లు సర్పంచి కవిత రాజనర్సు తెలిపారు. ఆదివారం అన్ని కులాలకు చెందిన వారు జలబోనాలు అర్పించి దుర్గమ్మను వేడుకుంటు నూతన ఆలయనిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అందరిని ఆయురారోగ్యాలతో చూడాలని, పాడి పంటలు సమద్ధిగా అందించాలని కోరుకుంటూ ఆలయ నిర్మాణంలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని అన్ని వర్గాల కుల పెద్దలు గ్రామస్తులు సంతోషంగా పాల్గొన్నట్లు సర్పంచ్ తెలిపారు.

## ఫాసిజాన్ని ఓడిద్దాం... భారత్‌ను రక్షిద్దాం



తాండూరు, మార్చి 12, మనం న్యూస్: నినదించిన కుల నిర్మూలనా పోరాట సమితి తెలుగు రాష్ట్రాల ప్రతినిధులు రెండవ రోజు జరిగిన భారత్ బచావో సదస్సు కార్యక్రమంలో అనేక విషయాలు చేర్చకొచ్చాయి. అనేక అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. పౌర హక్కుల సంఘం నుండి ప్రొఫెసర్ లక్ష్మణ్ గారు మాట్లాడిన విషయాలు ప్రతినిధులందరిని ఉత్తేజపరిచాయి ఆకట్టుకున్నాయి. ప్రొఫెసర్ హర గోపాల్ మాట్లాడిన అంశాలపై మంచి అవగాహన కలిగింది. ఈ క్రమం లో తెలుగు రాష్ట్రాల ప్రతినిధులు మొత్తంగా ఫాసిజం ను ఓడిద్దాం– భారత్ను రక్షిద్దాం. అని నినాదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కె యన్ పి ఎస్, రాష్ట్ర అధ్యక్షులు దుడ్డు ప్రభాకర్,ప్రదాన కార్యదర్శి కే కృష్ణ , ఉపాధ్యక్షులు మిస్క కృష్ణయ్య , ఓర్సు శ్రీనివాస్ రావు, మరియు ప్రకాశం నెల్లూరు పశ్చిమగోదావరి శ్రీకాకుళం గుంటూరు కృష్ణ తదితర జిల్లాల ప్రతినిధులు, తెలంగాణ రాష్ట్ర కే ఎన్ పి ఎస్ ప్రతినిధులు డి. చంద్రశేఖర్, బి కృష్ణ ,కమ్మరి నారాయణ, హనుమంతు, కొత్తూరులక్ష్మయ్య తో పాటు తదితరులు ,ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హక్కుల పోరాట సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కే చంద్రయ్య , స్వరూప రాణి గారు కుసుమ ,మొత్తంగా కలిసి భారత్ బచావో కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్దామని నినదించడం జరిగింది.

## బీజేపీ సాత్ హై.. డర్ నేకా నహీ..!

- మురళీకృష్ణ గౌడ్‌కు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా భరోసా
- తాండూరు నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు
- అమిత్ షాను కలిసిన మురళీకృష్ణ గౌడ్



తాండూరు, మార్చ్ 12 ( మనం న్యూస్): బీజేపీ ఆప్కా సాత్ హై.. డర్ నేకా నహీ.. మురళీకృష్ణ గౌడ్కు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్కు భరోసా అందించారు. శనివారం తెలంగాణ పర్యటనలో భాగంగా సీఐఎస్ ఎఫ్ రైసింగ్ డే పరేడ్ లో అమిత్ షా పాల్గొన్నారు. హకీంపేట్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ లో అమిత్ షాకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, పార్లమెంటరీ బోర్డు సభ్యులు కె. లక్ష్మణ్, రాష్ట్ర ఇంచార్జ్ తరుణ్ చుగ్, రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, సీనియర్ నేతలు డీకే అరుణ, నల్లు ఇంద్రా సేనా రెడ్డి, పొంగులేని సుధాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, విజయశాంతి, వివేక్, వెంకట స్వామి, గరికపాటి మోహన్ రావు, రఘునందన్ రావు తదితరులతో కలిసి స్వాగత కార్యక్రమంలో మురళీకృష్ణ గౌడ్ కూడ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మురళీకృష్ణ గౌడ్ పై శివస్వాముల ఘటన, కుటుంబంపై దాడి విషయాలను అమిత్ షా దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న అమిత్ షా మురళీకృష్ణ గౌడ్ తో మాట్లాడుతూ మురళీకృష్ణాజీ డర్ నేకా నహీ.. బీజేపీ ఆప్ కా సాత్ హై అంటూ అభయం ఇచ్చారు. ఏ విషయంలో అయినా నేతలు అండదండలు ఉంటాయని భరోసా అందించారు. ఈ సందర్భంగా మురళీ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ అధికార పార్టీ దాడులు, దౌర్జన్యాలకు భయపడేది లేదని, తాండూరు నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు.

## తాండూర్ బ్రాహ్మణ సమాజం సభ్యుల ప్రమాణ స్వీకారం

- సన్మానించిన సంఘ సభ్యులు, నేతలు



తాండూర్ టౌన్, మార్చి 10, (మనం న్యూస్): తాండూర్ నియోజకవర్గ బ్రాహ్మణ సమాజ సంఘం నూతన అధ్యక్ష, కార్యదర్శుల ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. ఆదివారం తాండూర్ పట్టణం సీతారాంపేటలోని పాండురంగ దేవాలయంలో సంఘము సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సంఘం నూతన అధ్యక్షులుగా గురు రాజ్ జోష్,( బెన్నూర్) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు ప్రమాణస్వీకారం చేశారు. నూతన అధ్యక్ష కార్యదర్శులను సమాజం సభ్యులు, నేతలు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. తాండూర్ బ్రాహ్మణ సమాజ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. అందరి సహకారంతో ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో సమాజం సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారస్థుల సమస్యల పరిష్కారానికి పూర్తి జిమ్మేదారి నాదే

- వ్యాపారస్తులకు అండగా ఉంటాం...సమస్యల పరిష్కారానికి తప్పక కషి చేస్తా
- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



వరంగల్ టౌన్, మార్చి 12, మనం న్యూస్ : వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వ్యాపరస్తులతో మహేశ్వర గార్డెన్స్ లో కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వ్యాపారస్థుల సమస్యలను ఒక్కొకరిని అడిగి తెలుసుకున్నారు అనంతరం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూవరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వ్యాపరస్తుల సమస్యల పరిష్కారానికి తానెప్పుడూ కట్టుబడి ఉన్నానని వ్యాపారస్తులు వారి వారి సమస్యలను తన దష్టికి తీసుకొచ్చారని వాటన్నింటికి తగిన పరిష్కార మార్గం చూపుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ముఖ్యంగా ట్రాఫిక్, పార్కింగ్ సమస్య అధికంగా ఉన్నట్టు వ్యాపారస్తులు తెలిపారని వాటిని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, చింతాకుల సునీల్, బాలిన సురేష్, టి రమేష్ బాబు, దుబ్బ శ్రీనివాస్, ట్రాఫిక్ సిఐ పాల్గొన్నారు.

## ఆనాటి జ్ఞాపకాలు ఎప్పటికీ మధురస్మృతులే

- ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పర్వతగిరి, మార్చి 12, మనం న్యూస్ : ఆనాటి జ్ఞాపకాలు ఎప్పటికీ మధురస్మృతులే నని (1987–1988) నాటి విద్యార్థులు ఈ నాటి పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987–88 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు దేశ విదేశాలలోను, ప్రభుత్వ, ప్రయివేట్ రంగంలో స్థిరపడిన వారు ఆదివారం చదువుకున్న స్కూల్లో ఒకేచోట కలుసుకుని, పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరికొకరు పలకరించుకొని తమ పాఠశాల నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమకు విద్య నేర్పిన గురువులను సన్మానించారు. అనంతరం ఒకరికొకరు ఫోటోలు సెల్ఫీలు తీసుకొని తమ స్నేహితులకు వీడ్కోలు పలికారు.

## ఎమ్మెల్యే నరేందర్‌ను సత్కరించిన ఓసిటి ఆర్యవైశ్య సంఘ నాయకులు



వరంగల్ శివనగర్, మార్చి 12, మనం న్యూస్ : వరంగల్ తూర్పు నియోజకవర్గ కేంద్రంగా జిల్లా పాలన సముదాయమయినటువంటి కలెక్టరేట్ ఏర్పాటు దిశగా అహర్నిశలు కషి చేసిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ను ఆదివారం ఓసిటీ ఆర్యవైశ్య సంఘ నాయకులు శాలువతో సత్కరించి ఎమ్మెల్యే నరేందర్ కు కతజ్ఞతలు శుభాకాంక్షలు తెలిపారు

## మేడ్చల్ | రంగారెడ్డి వికారాబాద్

## నూతన గహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి, మార్చి 12, మనం న్యూస్ : వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలో టిఎస్ ఈడబ్ల్యుఐడిసి చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి స్వగ్రామం ఊకల్ లో నూతన గహప్రవేశం కార్యక్రమంలో ఆదివారం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి, ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెంట టిఆర్ఎస్ నాయకులు అనిమిరెడ్డి , రంగు కుమార్ గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నరసింహ నాయక్, కార్యదర్శి మధు, సర్పంచ్ హరినాథ్, గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ లు తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లిలో ఇంటింటా టీడీపీ ప్రచారం



మెట్ పల్లి, మార్చి 12 (మనం న్యూస్): జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో ఇంటింటా తెలుగుదేశం పార్టీ ప్రచారాన్ని ఆదివారం టిడిపి కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి మానుక ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణంలోని 6,7,8 వార్డుల్లో మెట్ పల్లి పట్టణ అధ్యక్షులు జేరిపోతుల చందుతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పాలనలోనే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందిందన్నారు. హైదరాబాద్‌ను ఐటి హబ్‌గా రూపొందించిన ఘనత చంద్రబాబు దేనన్నారు. తెలుగుదేశం పార్టీ పట్ల ప్రజల్లో మంచి ఆదరణ ఉందని, పార్టీ ప్రచార కార్యక్రమం సందర్భంగా ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాధిక, రాణవ్వ, లక్ష్మి, సావిత్రి, కనకమ్మ, గౌరమ్మ, విఠల్, మహేష్, అపరంజని, సాయి అనిత, ఏడుకొండలు, గజల్, గణేష్, కటకం మహదేవ్, నజీర్, పాతర్ల విజయ్, కుమార్, బాలే మారుతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమవర్ధంతి వేడకల్లో పాల్గొన్నకాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు



చిగురుమామిడి, మార్చి 12, (మనం న్యూస్): దివంగత చిగురుమామిడి మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్‌పార్టీ నాయకుడు బొల్ల బత్తిని రామ స్వామి సతీమణి ఈశ్వరమ్మ ప్రథమవర్ధంతి కార్య క్రమాన్ని ఆదివారం మండలకేంద్రంలో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి చిటుమల్ల రవీందర్, జిల్లా అధికారప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్‌కుమార్‌నేత, మండలపార్టీ అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి లు పాల్గొని ఈశ్వరమ్మకు నివాళులర్పించారు. వీరి కుటుం బానికి కాంగ్రెస్ పార్టీతో గల అనుబంధాన్ని వారు గుర్తుచేసుకున్నారు.

## రామాలయ చైర్మన్ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్



మధిర, మార్చి 12, (మనం న్యూస్): మధిర శ్రీ సీత రామ చంద్ర స్వామి వారి ఆలయ నూతన ధర్మకర్త మండలి చైర్మన్ పల్లపోతు ప్రసాద్ , ధర్మకర్తల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆదివారం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ముఖ్యఅతిథిగా హాజరై, వారిని సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతో ప్రతిష్ఠ కలిగిన దేవాలయం మధిర రామాలయం అని అలాంటి పవిత్ర దేవాలయాన్ని భద్రాద్రి తరహాలో అభివృద్ధి చేసుకోవాలి, నూతన పాలకమండలి అర్చకులతో కలిసి దాతల సహకారంతో దేవాలయాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా రానున్న శ్రీరామనవమిని భక్తులకు అను గుణంగా అంగరంగ వైభవంగా జరపాలని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి ఆలయ కమిటీ చైర్మన్, పాలకమండలి జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

## ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ప్రారంభం



దమ్మపేట, మార్చి 12 (మనం న్యూస్): ఈరోజు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ గారి పిలుపు మేరకు మెద్దుల గూడెం గ్రామంలో ఇంటింటి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్ కట్రం స్వామి దొర పార్టీ ప్రధాన కార్యదర్శి గుత్తా సీతయ్య దమ్మపేట మండల టిడిపి అధ్యక్షులు ఎండి వలీ పాషా బాల శ్రీనివాసరావు బాల వసంతరావు బాల సుబ్బారావు దొడ్డ నరేష్ మొలకలపాటి శీను నరుకుల్లా ప్రసాదు తదితర తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# నల్గొండ సూర్యాపేట-యాదాద్రి

## మెడికల్ రిప్‌ల సమస్యలు పరిష్కరించాలి

● సంఘం ప్రధాన కార్యదర్శి రాజు



నల్లగొండ, మార్చి 12 (మనం న్యూస్): తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రెసెంటేటివ్స్ యూనియన్ యొక్క రాష్ట్ర జనరల్ కౌన్సిల్ 2 వ రోజుసమావేశాలు మార్చి 12 2023 వ తేదీలలో నల్గొండ పట్టణంలోని (హోటల్ మనోరమలో) మల్లుస్వరాజ్యం నగర్లో సభను ప్రారంభించారు. సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఐ రాజు భట్ గారు , కోశాధికారి కే దుర్గ ప్రసాద్ రావు గారు నివేదికల ప్రవేశ పెట్టారు వాటిని కౌన్సిల్ సభ్యులు సమీక్షించి వారు అడిగిన సందేహాలనింటికి ప్రధాన కార్యదర్శి కోశాధికారి సమాధానం ఇవ్వడంతో ప్రధాన కార్యదర్శి , కోశాధికారి నివేదికలను ఏకగ్రీవంగా ఆమోదించారు ప్రధానంగా సేల్స్ ప్రమోషన్ ఉద్యోగులు ఎదుర్కొంటున్నా సమస్యలతో పటు మందుల రంగంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ కౌన్సిల్ సమావేశాల్లో చర్చించారు.ఈ సమావేశాలలో ఆస్ట్రాజెనెకా అనే బహుళజాతియా సంస్థ పెద్ద ఎత్తున సేల్స్ ప్రమోషన్ ఉద్యోగులను అన్యాయంగా తొలగించింది .తొలగించిన ఉద్యోగులను తిరిగి వెంటనే ఉద్యోగం లోకి తీసుకోవాలిని తీర్మానం చేయుట జరిగినది ఈ తీర్మానాన్ని కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించినది. సంఘము సంయుక ప్రధాన కార్యదర్శి కే సునీల్ కుమార్ గారు కౌన్సిల్ సభ్యులను ఉదేశించి ప్రసంగిస్తూ దిశా నిర్దేశించారు.కౌన్సిల్ సమావేశాలను దిగ్విజయంగా నిర్వహించినందుకు నల్గొండ శాఖను అభినందిస్తు ప్రధాన కార్యదర్శి శ్రీ ఐ రాజు భట్ గారు తీర్మానం ప్రవేశపెట్టారు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించారు .మా సంఘం కౌన్సిల్ సమావేశాలను మీ ప్రసార,ప్రచురణ మాధ్యమాల ద్వారా ప్రజలకు వివరించ వలసిందిగ కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు: కోట సుధాకర్, సోమస్వామి, జిల్లా అధ్యక్షులు; నిరంజన్, కార్యదర్శి: కోశాధికారి: పాలా రమేష్, ఉపాధ్యక్షుడు: ఇజి. మహేష్, గుండాల. నరేష్ పాల్గొన్నారు.

## ఘనంగా కోదండ రామచంద్రస్వామి కళ్యాణం

● ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్



త్రిపురారం, మార్చి 12 (మనం న్యూస్): మండలంలోని జి. అన్నారం గ్రామంలో శ్రీశ్రీశ్రీ సీతా లక్ష్మణ సమేత కోదండ రామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్. ఈ పూజా కార్యక్రమంలో నిడమనూరు మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బహునూతల నరేందర్, మాజీ ఎంపీపీ ధూళిపాల రామచంద్రయ్య, నగిరి శ్రీనివాస్ సర్పంచ్ సుభాష్ రెడ్డి, మహిళా మండల ప్రధాన కార్యదర్శి వనజ, గ్రామ పార్టీ అధ్యక్షులు సత్తయ్య, నాయకులు వెంకట్ రెడ్డి,నర్సింహా రెడ్డి, సంతోష్ రెడ్డి, సతీష్, వెంకట్ రాములు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




అనంతగిరి, మార్చి 12 (మనం న్యూస్): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1980-81 సంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు సమావేశానికి ఉపాధ్యాయులు విద్యార్థులు హాజరై వారు మాట్లాడుతూ సుమారు 42 సంవత్సరాల తరువాత కలుసుకోవడం ఎంతో ఆనందం గా ఉందని అన్నారు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకుని ఆనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు అనంతరం ఉపాధ్యా యులు కొండపల్లి మురళీధర్ రావు బుచ్చిరెడ్డి ఎస్ వెంకటేశ్వర్లు దామోదర్ రెడ్డి జీ ఎస్ ప్రసాద్ షేక్ జానిమియ లను ఘనంగా సన్మానించారు అనంత రం అందరూ కలిసి భోజనాలు చేశారు కార్యక్రమంలో బ్రహ్మానందం పి వీరయ్య సుగుణ పద్మజ కక్కిరేని రాముడు జొన్నలగడ్డ కోటేశ్వరరావు ఐతబోయిన వెంకటేశ్వర్లు బానోతు వెంకటేశ్వర్లు అనంతరావు వెంకటేశ్వర్లు బొర్రా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## హాఫ్ టికెట్ కిడ్స్ వేర్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి

హాలియా, మార్చి 12 (మనం న్యూస్): నల్లగొండ జిల్లా: నాగార్జునసాగర్ నియోజకవర్గం....హాలియా పట్టణం... చీదల్ల లింగయ్య కాంప్లెక్స్...నందు...విక్రమ్ రెడ్డి గారి నూతన హాఫ్ టికెట్ కిడ్స్ వేర్ షాపును ప్రారంభించిన....నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి.వీరితోపాటు.....జిల్లా మున్సిపల్ కౌన్సిలర్ ఫోరం అధ్యక్షుడు వర్ర వెంకట్ రెడ్డి, మాజీ అనుముల మండలం ఎంపీపీ అల్లి పెద్ది రాజు యాదవ్, మాజీ సింగల్ విండో చైర్మన్ బెడుదురు వెంకటరెడ్డి, రామడుగు ఎంపీటీసీ ముఖ్య సలహాదారుడు ఆవుల యాదయ్య యాదవ్, త్రిపురారం రైతుబంధు సమితి కోఆర్డినేటర్ అనుముల శ్యాంసుందర్ రెడ్డి, తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు వడ్డే సతీష్ రెడ్డి,బి.ఆర్ యస్ యువ నాయకులు వినయ్ రెడ్డి,జంపాల దుర్గారావు, కోటపాటి మధుబాబు, పగడాల సైదులు యాదవ్, దుబ్బ శివాజీ, అరుణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో గ్రామీణ వైద్యుల సేవలు ఎనలేనివి

● గ్రామీణ వైద్యుల అసోసియేషన్ భవన నిర్మాణానికి మంజూరు చేస్తా

● కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ, మార్చి 12 (మనం న్యూస్): గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.ఆదివారం కోదాడ పట్టణంలోని వర్తక సంఘం భవన్ లో గ్రామీణ వైద్యుల నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.గ్రామాల్లో ఆపదలో ఉన్న ప్రజలకు గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్స చేసి ఎంతోమంది పేదల ప్రాణాలు కాపాడుతున్నారని వారి సేవలను కొనియాడారు. ప్రాణాలు కాపాడటానికి ప్రథమ చికిత్స ముఖ్యమని గ్రామీణ వైద్యులు పేదలకు గ్రామాల్లో నిత్యం అందుబాటులో ఉంటూ వారి ఆరోగ్యాలను ప్రాణాలను కాపాడుతున్నారని వారి సేవలను కొనియాడారు.గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం తరపున శిక్షణ అందించి వారి సేవలను మెరుగు పరుస్తామన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో గ్రామీణ వైద్యులకు ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం కేసీఆర్ వెంట గ్రామీణ వైద్యులు నడవాలన్నారు.గ్రామీణ వైద్యులకు అండగా ఉంటానన్నారు.గ్రామీణ వైద్యుల అసోసియేషన్ భవనం నిర్మా నానికి స్థలాన్ని కేటాయినుంచి భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేని గజమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యల సమావేశ అధ్యక్షులు భూతం శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు భుజంగారావు, కార్యదర్శి వెంకన్న గౌడ్, నాయకులు నాగరాజు, కాసాని సత్యం, అంజిరెడ్డి, పాలడుగు నాగరాజు, ఖాజా, సౌరి, శ్రీక్రాంత్, ఉద్ధాండు తదితరులు పాల్గొన్నారు.



## ఫీజుల పేరిట ఇంటర్ విద్యార్థులని వేధించవద్దు

● బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జనార్ధన్ గౌడ్



నల్లగొండ, మార్చి 12 (మనం న్యూస్): బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావే శంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అయితగోని జనార్ధన్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్పొరేట్ ప్రైవేట్ ఇంటర్మీడియట్ కళాశాల యజమానులు విద్యార్థులను ఫీజుల చెల్లిస్తేనే హాల్ టికెట్ ఇస్తామని విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు దాంతో విద్యార్థులు ఎంతో శ్రద్ధగా సంవత్సరం పాటు చదువుకున్న చదువు అంత బుగ్గిపాలు అయి పోతుంది. విద్యార్థులను ఫీజుల గురించి కళాశాల యజమానులు ఒత్తిడి తీసుకొచ్చి భయభ్రాంతు లకు గురిచేసి విద్యార్థుల భవిష్యత్తుని కరాబ్ చేసే విధంగా కళాశాల యజమానులు వ్యవహ రిస్తున్నారు విద్యార్థులు కచ్చితంగా ఫీజు చెల్లిస్తేనే ఇంటర్మీడియట్ హాల్ టికెట్లు ఇస్తామని హుకుం జారీ చేయడం కొన్ని కళాశాలలో యజమానులు వ్యవహరిస్తున్న తీరు కనబడుతోంది దీని మీద జిల్లా ఇంటర్మీడియట్ ప్రాంతీయ అధికారి తక్షణమే కళాశాలను సందర్శించి అటువంటి కళాశాలలో ఉంటే వాటి గుర్తింపు రద్దుచేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని చెప్పి బీసీ విద్యార్థి సంఘం తరపున కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కర్నాటి యాదగిరి యువజన సంఘం ఉపాధ్యక్షుడు కారింగు నరేష్ గౌడ్, బిసి దారి సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు మండల యాదగిరి యాదవ్, జిల్లా నాయకుడు కొంపెల్లి రామన్న గౌడ్, భాను ప్రకాష్, శరత్ కుమార్, సందీప్, రాజు, మల్లేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సీతారామచంద్ర స్వామి దేవాలయం వార్షికోత్సవం

● హాజరైన ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్



త్రిపురారం, మార్చి 12 (మనం న్యూస్): సీతారామ చంద్ర స్వామి ఏడవ వార్షికోత్సవం త్రిపురారం మండలంలోని గుంటిపలి జి అన్నారు గ్రామంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయం 7 వ వార్షికోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బహుమతల నరేందర్, మాజీ ఎంపీపీ ధూళిపాల రామచంద్రయ్య, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మండల మహిళా ఉపాధ్యక్షురాలు వనజ, రమేష్, సత్తయ్య, ప్రదీప్ రెడ్డి, ప్రతాపరెడ్డి, పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి

● నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి



నల్లగొండ, మార్చి 12 (మనం ప్రతినిధి): గౌతమ్ గ్రూప్ ఆఫ్ విద్యా సంస్థల 7వ వార్షికోత్సవ వేడుకలను నల్గొండ లో ఘనంగా నిర్వహించారు . ఈ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి జ్యోతి ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎంతో అవసరమని , ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు . అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి . ఈ కార్యక్రమం లో మునిసిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి , జిల్లా పరిషత్ కో అప్షన్ సభ్యుడు జాన్ శాస్త్రి , నల్గొండ వ్యయసాయ మార్కెట్ చైర్మెన్ అభ్యర్థి చీర పంకజ్ యాదవ్ , స్థానిక కౌన్సిలర్ జేరిపోతుల అశ్విని భాస్కర్ , గౌతమ్ స్కూల్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ రమేష్ రెడ్డి, క్రస్పాండెంట్ శిరీష , ఉపాధ్యాయులు ఫిరోజ్ , అమరావతి ,వీరయ్య ,శోభన్ ,ధన లక్ష్మి ,శ్రీలత ,కౌసర్ ,రాధా ,హాజీబాబా తో పాటు విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు .

## వెల్ ఫ్యూజ్ పరిశ్రమ కార్మిక సంఘం అధ్యక్షుడిగా చినగల్ల అశోక్ ఎన్నిక



బీబీనగర్, మార్చి 12 (మనం న్యూస్): మండలంలోని కొండమడుగు గ్రామ పరిధిలోని వెల్ ఫ్యూజ్ పరిశ్రమ కార్మిక సంఘం నూతన అధ్యక్షునిగా చిన్నగల్ల అశోక్ ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శి మంద నరేష్, కోశాధికారి దండెం జహంగీర్, సహాయ కార్యదర్శులు బూడిద యాదగిరి, గాండ్ల రమేష్, వర్క్ ఇంచార్జీలు వెంగల సంజీవరెడ్డి, గోపి మహేష్, పర్రె జనార్ధన్, ముఖ్య సలహాదారులు భువనగిరి రమేష్, జవాజి నగేష్, పచ్చిమట్టల కృష్ణలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వెల్ ఫ్యూజ్ కార్మక సంఘం మాజీ అధ్యక్షులు భాషబోయిన శ్రీనివాస్, కొలచెలిమ కృష్ణ,చిన్నగల్ల గణేష్, దడెం జహంగీర్,వగల్దాస్ శ్రీనివాస్, మంద ఉప్పలయ్య, తదితర నాయకులు, కార్మికులు పాల్గొన్నారు..

## నల్గొండ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన పుల్లెంల సతీష్



మాడుగులపల్లి, మార్చి 12, (మనం న్యూస్): మాడుగుల పల్లి మండల గ్రామపంచాయతీ పరిధిలోని ఆరు వార్డులో గత 40 సంవత్సరాలు పైగా సిసి రోడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతుండగా తెలంగాణ బహుజన రాష్ట్ర సమితి జిల్లా ఇంచార్జ్ పుల్లెంల సతీష్ సమస్యలను నల్గొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా . వెంటనే స్పందించి వెంటనే స్పందించి నిధులను మంజూరు చేయడంతో సీసీ రోడ్లు చక చక చరవేయంగా పూర్తయ్యాయి మాడుగుల పల్లి గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. పుల్లెంల సతీష్ మాట్లాడుతూ గతంలో ఎన్నో ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన మాడుగులపల్లి గ్రామం అభివృద్ధిలోకి రాలేదు అని అన్నారు. రానున్న రోజుల్లో మా పూర్తి మద్దతు అభివృద్ధి చేసిన వారికే అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎం.సి చైర్మన్ దర్శనం ప్రదీప్ కుమార్, లొడంగి సైదులు, శేఖర్ రెడ్డి, వెంకటయ్య,రంజీత్, చంటి, కిట్టు,పాషా, తదితరులు పాల్గొన్నారు

## కోదాడ పశువుల సంతలో అమానుషం

● లేగ దూడ ప్రాణాలు తీసిన వ్యక్తి





కోదాడ, మార్చి 12 (మనం న్యూస్): కోదాడ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ప్రతి ఆదివారం నిర్వహించే పశువుల సంతలో అమానుషం చోటు చేసుకుంది . నిన్న ఆదివారం నిర్వహించిన పశువుల సంతలో అంజి అనే వ్యక్తి తన లేగ దూడను అమ్మేందుకు సంతకు తీసుకొచ్చాడు , అదే క్రమంలో అక్కడ పశువుల వ్యాపారం చేసుకునే అక్బర్ అనే మరో వ్యక్తి ఆ లేగ దూడను అమ్మాలని అడుగగా యాభైవేలైతే అమ్ముతాను అని చెప్పటంతో పది వేలకే అమ్మాలని అతని పై దౌర్జన్యం చేస్తూ పెద్ద కర్రతో లేగ దూడ తో పాటు మరో ఇద్దరి పై దాడి చేయగా దాడిలో లేగ దూడ చనిపోగా , మరో ఇద్దరికి గాయాలయ్యాయి . దీంతో కోపోద్రిక్తులైన స్థానిక రైతులు సంత గేటుకు తాళం వేసి స్థానిక కోదాడ - హుజుర్ నగర్ రోడ్డు పై భైఠాయించి ధర్నాకు దిగటంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని బాధితుడికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు .

## మాధారంలో ఘనంగా దుర్గమ్మ వేడుకలు

బీబీనగర్, మార్చి 12 (మనం న్యూస్): మండలంలోని మాధారం గ్రామంలో ఆదివారం దుర్గమ్మ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షురాలు గునుగుంట్ల కల్పన శ్రీనివాస్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంగెం కాసుల కృష్ణ, గడ్డమీది సురేష్, నాయకులు జ్యోతుల విజయ్ కుమార్, పంజాల నర్సింహ గౌడ్, సర్పంచ్ మందడి అలివేలు రాంరెడ్డి, ఉపసర్పంచ్ పంజాల సతీష్ గౌడ్, వార్డు సభ్యులు, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్ర మిషన్ ద్వారా ఉచిత యోగా ధ్యానం



నాగార్జునసాగర్, మార్చి 12 (మనం న్యూస్): శాస్త్రీయమైన ధ్యానాన్ని మానసిక ప్రశాంతతకు ఆరోగ్యానికి ఉన్నతమైన ఆలోచనలకు వినూత్నంగా రామచంద్ర మిషన్ ద్వారా హార్ట్ ఫుల్ నెస్ ఉచితంగా ధ్యాన యోగాన్ని సమాజానికి అందిస్తుందని సీనియర్ ప్రిసెప్టర్ మెడి కోవర్ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ శరత్ చంద్ర రెడ్డి తెలిపారు. నాగార్జునసాగర్ పైలాన్ లో గల శ్రీ రామచంద్ర మిషన్ 43వ వార్షికోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శాస్త్రీయ పరిశోధనల, పద్ధతుల ద్వారా లాలాజీ, చారిజి, దాజి గురుపరంపరలో మూడు తరాల అనుభవాలను జోడించి హార్ట్ ఫుల్ నెస్ ప్రపంచవ్యాప్తంగా ధ్యాన సేవలను అందిస్తుందని అన్నారు. నాగరిక సమాజంలో నిరంతరం మానసిక ఒత్తిడితో సతమౌతమవుతున్న మానవాళికి మానసిక ప్రశాంతతకు ఏకైక ఔషధం ధ్యానం మాత్రమేనని ఆయన వివరించారు భారతీయ సంస్కృతిలో ధ్యానం ఒక భాగం అని అన్నారు. దృఢ సంకల్పానికి, వినూత్నమైన ఆధ్యాత్మికతకు లోతైన అంతఃకరణ శుద్ధికి, నూతన ఆవిష్కరణలకు ధ్యానం అవసరమని డాక్టర్ శరత్ తెలిపారు. నాగార్జునసాగర్ రామచంద్ర మిషన్ గత 43 సంవత్సరాలుగా ధ్యానులకు ధ్యాన , ఆధ్యాత్మిక సేవలందిస్తుందని జోనల్ కోఆర్డినేటర్ గురునాథరెడ్డి వివరించారు. యువతకు, మహిళలకు, యువతకు, విద్యార్థులకు, అన్ని వయసుల వారికి శాస్త్రీయంగా జ్ఞాన పద్ధతులను అందిస్తున్నట్లు తెలిపారు. తొలుత కార్యక్రమంలో స్టేట్ కోఆర్డినేటర్ నాగార్జునసాగర్ ఇన్చార్జి సత్యేంద్ర ప్రకాష్ స్వాగతం పలికారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో చేపట్టిన యోగా మహోత్సవం కార్యక్రమంలో భాగంగా యోగా, ప్రాణా యామ, ధ్యానాన్ని కుల, మత,వర్గ ప్రాంతాలకతీతంగా అంతర్జా తీయంగా ధ్యాన,జ్ఞాన న్ని అందించడమే రామచంద్ర మిషన్ లక్ష్య మన్నారు. కోఆర్డినేటర్ నరేంద్ర రెడ్డి మానసికంగా, శారీరకంగా, భావోద్వేగా పరంగా అన్నింటిని అధిగమించడానికి ధ్యానం ఒక్కటే నివారణ అని తెలిపారు. తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల వివిధ జిల్లాల నుండి రిసెప్టర్స్, అభ్యాసులు, ధ్యానులు దాదాపు 400 మంది పాల్గొన్నారు. 43వ వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేసినందుకు స్థానిక ధ్యానులు హృదయపూర్వకంగా స్వాగతం తెలిపారు. ద్యానులు తమ అనుభవాలను పంచుకున్నారు. నాగార్జునసాగర్ కేంద్రాన్ని మొదటి నుంచి సేవలందించిన వారికి ఆత్మీయ అభినందనలు, కృతజ్ఞతలను స్థానిక సెంటర్ నిర్వాహకులు చిరంజీవి రెడ్డి తదితరులు తెలిపారు. తదుపరి వీళ్ళ ప్రాంతాల నుంచి వచ్చిన వారు బుద్ధవనమ్, నాగార్జున కొండ ను సందర్శించారు.

## ఉప్పలమ్మకు మొక్కు తీర్చుకున్న సాగర్ పోలీసులు



నాగార్జునసాగర్, మార్చి 12 (మనం న్యూస్): నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్నటువంటి ఉప్పలమ్మకు నాగార్జునసాగర్ పోలీస్ సిబ్బంది మొక్కు తీర్చుకున్నారు. గత కొంతకాలంగా ప్రతి సంవత్సరం మార్చి నెలలో ఈ విధంగా చేయడం ఆనవాయితిగా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ డ్యాం ఎస్పీఎఫ్ కమాండెంట్ చంద్రశేఖర్ నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగరాజు ఎస్ఐ రాంబాబు రాష్ట్ర నాయకులు బ్రహ్మారెడ్డి వైన్స్ ప్రసాద్ నాగార్జున సాగర్ సర్కిల్ ఎస్ఐలు తొమ్మిదో వార్డు కౌన్సిలర్ రామకృష్ణ ఐదవ వార్డ్ కౌన్సిలర్ రమేష్ జి మూడో వార్డు కౌన్సిలర్ మరియు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు మోహన్ నాయక్ పోలీస్ సిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు

## నూతన కమిటీ హాల్ కు శంకుస్థాపన చేసిన ఎన్‌బిఆర్ చైర్మన్



మాడుగులపల్లి, మార్చి 12 (మనం న్యూస్): పాములపాడు గ్రామంలో బిఆర్ అంబేద్కర్ కమిటీ హాల్ నిర్మాణం ఎన్. బి.ఆర్. ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ ఆదివారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఇటీవల మరణించిన శేషగాని పర్వతమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే ఆమె కుటుంబానికి గ్రామ సర్పంచి లక్ష్మి నరేందర్ రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు చింతకాయల సైదులు, వార్డ్ మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు ఏమయ్యాయి..తక్షణమే నెరవేర్చాలి..

- జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూం, ఇళ్ల స్థలాలు ఏమయ్యాయి..?
- బీజేపీ జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఎండి ఫహీం



పెద్దపల్లి, మార్చి 12, (మనం ప్రతినిధి): రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జర్నలిస్టులకు గతంలో ఇచ్చిన హామీలు డబుల్ బెడ్‌రూం, ఇళ్ల స్థలాలు ఏమయ్యాయని, జర్నలిస్టులకు తక్షణమే హామీలను నెరవేర్చాలని పెద్దపల్లి జిల్లా బీజేపీ మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఎండీ ఫహీం ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని పాత్రికేయులకు ఇంతవరకు ఇళ్ల స్థలాలు, పడక గదులు అందించడంలో పూర్తిగా ప్రభుత్వం విఫలమయ్యారని ఆరోపించారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదిగా ఉండే పాత్రికేయులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు సంక్షేమాలలో భాగంగా డబుల్‌బెడ్‌రూం ఇస్తామని హామీ ఇచ్చి ఎన్నికల అనంతరం హామీలను విస్మరించారని ఆరోపించారు. ఇకనైనా తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవెర్చాలని డిమాండ్ చేశారు. లేనియెడల బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఆయన వెంట బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కందేపి రాణి ప్రసాద్‌కు ఘన సన్మానం



రాజన్న సిరిసిల్ల, మార్చి 12 (మనం న్యూస్): మానేరు రచయితల సంఘం, సిరిసిల్ల సాహితీ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ కందేపి రాణి ప్రసాద్ ను ఆదివారం గ్రంధాలయం చైర్మన్ ఆకునూరి శంకరయ్య, రాజన్న సిరిసిల్ల జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఎలగొండ రవి, జనపాల శంకరయ్యలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆకునూరి శంకరయ్య మాట్లాడుతూ కందేపి రాణిప్రసాద్ బాలసాహి త్యంలో35 సంవ త్సరాలుగా సేవలం దించడం అభినందనీయమని, ఆమె చేసిన సేవలకు రాష్ట్ర పురస్కారం అందు కోవడం హర్షణీయమన్నారు. బాల సాహిత్యంతో పాటు వ్యర్థ పదార్థాలతో కళాకృతులు చేయడం, విద్యా ర్థుల్లో అవగాహన కల్పించడం గొప్ప విషయమన్నారు. జిల్లా అధ్యక్షులు ఎలగొండ రవి మాట్లాడుతూ మానేరు రచయితల సంఘం ద్వారా 1999లో పూల తోటతో కవిత సంకలనం తీసుకొచ్చారన్నారు. ప్రముఖ కవి జూకంటి జగన్నా ధం మాట్లాడుతూ రాణి ప్రసాద్ రచనలను కొనియాడారు. కవులు సాహిత్యం ద్వారా సమాచా రంలో జరిగే మార్పును గ్రహిస్తూ సమాజ శ్రేయస్సును దృష్టిలో ఉంచు కొని రచనలు చేయాలని సూచించారు. అనంతరం కందేపి రాణి ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటివరకు 46 పుస్తకాలను వెలువరించినట్లు, త్వరలో వంద పుస్తకాలు తీసుకురావాలన్నది తన అభిమతమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆడేపు లక్ష్మణ్, జనపాల శంకరయ్య, చిటికెన కిరణ్ కుమార్, బూర దేవానందం, వెంగల లక్ష్మణ్, నేరోజు రమేష్, కోడం నారాయణ, అనిత, కొలిపాక భాగ్యలక్ష్మి, నారాయణ గౌడ్, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## దళిత బంధు అమలు చేయాలంటూ హుజురాబాద్‌లో ఆందోళన

- ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఇంటికి వినతి పత్రం అతికించిన బాధితులు




హుజురాబాద్, మార్చి 12, (మనం న్యూస్): దళిత బంధు పథకం అమలులో తమను నిర్లక్ష్యం చేస్తున్నారని పేర్కొంటూ హుజురాబాద్ నియోజకవర్గంలోని దళితులు ఆదివారం ఆందోళన నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు దళితులందరికీ పథకాన్ని వర్తింప జేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నిరసిస్తూ హుజురాబాద్‌లోని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ ఇంటి వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ అందుబాటులో లేకపోవడంతో ఆయన నివాసానికి వినతి పత్రాన్ని అతికించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వంద శాతం దళిత బంధును అమలు చేశామని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు చేస్తోన్న ప్రకటనల్లో వాస్తవం లేదన్నారు. నియోజక వర్గంలోని కొద్ది మందికే ఈ పథకాన్ని వర్తింపజేశారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇచ్చిన హామీ మేరకు దళితులందరికీ దళిత బంధు పథకాన్ని వర్తింపజేయాలని లేని పక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## వెల్గటూరులో చోరీ



వెల్గటూర్, మార్చి 12 (మనం న్యూస్): వెల్గటూర్ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో ఉన్న ఇంటిలో దొంగలు భీభత్సం సృష్టించి 3లక్షల 87 వేల 500 విలువైన బంగారు ఆభరణాలను చోరీ చేశారు. ఎస్సై నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన బీరెల్లి శ్రీనివాస్ దంపతులు ఈ నెల 9 న హైదరాబాద్ లోని శుభ కార్యానికి వెళ్లారు. శ్రీనివాస్ వేరే పనిపై హైదరాబాద్ లోనే ఉండి తన భార్య వనితను ఈ నెల 11 న వెల్గటూర్ పంపించారు. ఇంటికి తిరిగి వచ్చే సరికి తాళం పగులగొట్టి, కప్ బోర్డు లో దాచిన ఆభరణాలు కనిపించక పోవడంతో హైదరబాద్‌లో వున్న శ్రీనివాస్ కు ఫోన్ లో సమాచారం అందించింది. శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి క్లూస్ టీం, పోలీస్ జాగిలాలను రంగంలోకి దింపి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

## నేడు శ్రీరాములపేటలో మహా అన్నదాన కార్యక్రమం

వీణవంక-మార్చి 12 (మనంన్యూస్): మండలంలోని శ్రీరాములపేట గ్రామంలో నేడు (సోమవారం) ఉదయం శ్రీ సీతారామాంజనేయస్వామి గుడి సింహద్వారము వేదబ్రాహ్మణులచే ఏర్పాటు చేయనున్నట్లు తదుపరి మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ బొబ్బల సమ్మిరెడ్డి ఆదివారము ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ గ్రామాల్లో, పట్టణాల్లో స్థిరపడ్డ గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

## ఖేలో ఇండియా.. జీతో ఇండియాతో క్రీడాకారులకు ప్రోత్సాహం

- నైపుణ్యం పెంపొందించడానికే క్రీడా పోటీలు
- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం వాసుదేవ రెడ్డి



కరీంనగర్, మార్చి 12 (మనం న్యూస్): దేశవ్యాప్తంగా ఖేలో ఇండియా .. జీతో ఇండియా కార్యక్రమం ద్వారా మోడీ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, క్రీడా పోటీల కన్వీనర్ కళ్లెం వాసుదేవరెడ్డి, బిజెపి మీడియా సెల్ జిల్లా కన్వీనర్ కటకం లోకేష్ అన్నారు. 'ఖేలోకరీంనగర్ జీతో కరీంనగర్' క్రీడా పోటీల్లో భాగంగా ఆదివారం కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజవర్గ స్థాయి క్రీడా పోటీలు జరిగాయి. ఈ క్రీడా పోటీలను ప్రారంభించిన అనంతరం వాసు దేవరెడ్డి, లోకేష్‌లు మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్య, ఉత్తేజకరమైన జీవితాన్ని అందించ డంలో కీలకపాత్ర, ముఖ్య భూమిక పోషిసా యన్నారు. క్రీడా కార్యకలాపాలు శారీరక శ్రేయస్సును మెరుగుపరచడమే కాకుండా ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని నివారించ డంలో, మానసిక సమస్యలను తగ్గించడానికి ఎంతో దోహదపడతాయనన్నారు. యువతలో నైపుణ్యాలను, ప్రతిభను గుర్తించడానికి ఇలాంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడ తాయన్నారు.

క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో , క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు కల్పించాలనే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి నగరం, పట్టణంలో క్రీడా ఉత్సవాలు నిర్వహించే కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో క్రికెట్, కబడ్డీ, కోకో, వాలీబాల్, అథ్లెటిక్ ఈవెంట్లతో కూడిన క్రీడా కార్యక్రమాలు ఈనెల 20 వరకు కొనసాగుతాయన్నారు. పార్లమెంట్ పరిధిలో క్రీడా మహోత్సవ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభిస్తుందని , యువత ఉత్సాహంగా క్రీడా పోటీల్లో పాల్గొనటానికి ముందుకు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు లడ్డు ముందడ, బిజెవైఎం కరీంనగర్ జిల్లా కార్యదర్శి జూపల్లి ధీరజ్, సౌత్ జోన్ అధ్యక్షులు శ్రీమంతుల అక్షయ్, వెస్ట్ జోన్ అధ్యక్షులు పొన్నాల రాము, నాయకులు నేదునూరి అనిల్, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ చిత్రపటానికి క్షీరాభిషేకం



రాజన్న సిరిసిల్ల, మార్చి 12 (మనం న్యూస్): సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బిజెపి పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ అధ్వర్యంలో బండి సంజయ్ చిత్రపటానికి ఆదివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవిత లిక్కర్ స్కామ్ నుండి ప్రజలను దారి మళ్లించడానికే బిఆర్ఎస్ నాయకులు బండి సంజయ్ పై విమర్శలు చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు మహిళలను అవమాన పరిచే విధంగా మాట్లాడితే లేవని నోర్లు ఇప్పుడు ఎందుకు లేస్తున్నాయని ప్రశ్నించారు. దళిత, గిరిజన బిడ్డలపై అత్యాచారాలు జరిగినప్పుడు స్పందిం చని మహిళా కమిషన్ ఇప్పుడు ఎందుకు స్పందించిందని ప్రశ్నించారు. కెసిఆర్ బిడ్డ ఒక్కతే మహిళనా, తెలంగాణ ఆడబిడ్డలు మహిళలు కాదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆడెపు రవీందర్, మున్సిపల్ కౌన్సిలర్ జిల్లా ఉపా. ధ్యక్షులు గూడూరు భాస్కర్, జిల్లా అధికార ప్రతినిధి సిహెచ్ కమలాకర్ రావు, నవీన్ యాదవ్, చొప్పదండి అంజన్న, ఉరగొండ రాజు, పోతు శ్రీనివాస్, గుండెల్లి వేణు, గుడ్ల విష్ణు, ద్యావనపల్లి భాస్కర్, గాజుల సదానందం, నల్ల సంతోష్, కోడం శ్రీని వాస్, మ్యాన రాంప్రసాద్, కొండ నరేష్, ఎల్లంకి సతీష్, ద్యావనపెల్లి రామకృష్ణ, శ్రీరామ్ రాజ మౌళి, గంగుల భాస్కర్, కోడం రామకృష్ణ, నరేష్, మహేషుని అనిల్, దూడం శ్రీనివాస్, మొగిలి రాజు, దేవేందర్ రెడ్డి, చొప్పదండి శ్రీనివాస్, కిరణ్ నాయక్, చిలుక శ్రీకాంత్ సంగీతం సాయిరాం, సిరిమల్లె మల్లేశం, కోడం ఆనంద్ బాబు, బసబత్తిని రాజమౌళి సుంకోజీ రమేష్ చారి, కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవ సదస్సుకు తరలిన ఉద్యమకారులు

- ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్
- జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్



పెద్దపల్లి,మార్చి12(మనంప్రతినిధి)హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తలపెట్టిన తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మగౌరవ సదస్సుకు పెద్దపల్లి జిల్లా గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం భారీ ఎత్తున తరలివెళ్లారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించిన అనంతరం బస్‌ను ప్రారంభించారు. జైతెలంగాణ... తెలంగాణ అమరవీరులకు జోహార్... అంటూ నినాదాలు హోరెత్తాయి. ఈసందర్బంగా పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 13ఏళ్ల ఉద్యమం చేశామని, రాష్ట్రం వస్తే బతుకులు మారుతాయని, ఎన్నడు వెనుతిరిగి చూడకుండా బతుకులు పనంగా పెట్టి ఉద్యమాన్ని ముందుకు నడిపామని గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర సిద్దించి 9సంవత్సరాలు గడుస్తున్న తమను కనీసం గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో, రాష్ట్రం కోసం పోరాటం చేసిన తమలాంటి ఉద్యమకారులు మళ్లీ సమావేశాలు ఏర్పాటు చేసుకొని మళ్లీ తమ కోసం ఉద్యమం చేయాల్సిన పరిస్థితి రావడం చాలా భాదాకరం అన్నారు. తెలంగాణ ఉద్యమంలో చాలామంది పేద, మధ్యతరగతి ఉద్యమకారులున్నారని, రాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేసామని, రాష్ట్రం కోసం ఎన్నో వనరులు వేచి చేసామని చాలా ఆర్థికంగా నష్టపోయామని కనీసం ఇప్పుడైనా సీఎం కేసీఆర్ తమను గుర్తించి ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలోతెలంగాణ ఉద్యమకారులు నూనె రాజేశం, కదార కళాధర్‌రెడ్డి, దబ్బెట చంద్రకళ, బండ నిఖిల్‌కుమార్ యాదవ్, గోగుల రాజిరెడ్డి, బత్తుల శంకర్, పిడుగు క్రిష్ణ, గడ్డం సమ్మక్క, అక్కపాకలక్ష్మీ, సిరివెరి సుధాకర్, కూకట్ల నాగరాజు, జంగం కొమురయ్య, అమ్ముల మల్లయ్య, లలితా ఠాగూర్, గట్టు సమ్మయ్య, ఎండి కతిజా, పెంచాలా మల్లన్న, పంగ రవీందర్‌రెడ్డి, పెద్దిరెడ్డి రాజిరెడ్డి, తానిపర్తి బుచ్చారావు, కాలువల తిరుపతి, భీముడ కొండన్న, కొండ వెంకటేశ్వర్‌రావు, కూరెళ్ల రవీందర్, కారుకూరి పోచన్న, పోసన్నగౌడ్, కృష్ణారెడ్డి, ఆవుల కుమార్, మద్దెల పోచాలు,చీకటి కొమురయ్య,కానుగుల సదయ్య, గుండేటి కుమార్, రెడ్ల కేశవరెడ్డి, పెండం చేరాలు,పిట్టల హన్మండ్లు, ఉడుత రాజయ్య, వేల్పుల హరీష్, పిట్టల రవీందర్, పెద్దిరెడ్డి భగవాన్ రెడ్డి, భారీ ఎత్తున ఉద్యమకారులు తరలివెళ్లారు.

## పోస్టర్ ఆవిష్కరణ



మెట్ పల్లి, మార్చి 12 (మనం న్యూస్): మండలంలోని వెల్లుల్ల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఈనెల 19వ తేదీన డబ్ల్యు 3 భారత్ షోటోకాన్, రియా కరాటే ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల పోస్టర్‌ను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, జడ్పి చైర్ పర్సన్ దావ వసంతలు ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారు సాయి రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ, కరాటే మాస్టర్ సురేష్, కరాటే ఇన్‌స్ట్రక్టర్‌లు కార్తీక్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఎక్సైజ్ సీఐ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



పెద్దపల్లి, మార్చి 12 (మనం ప్రతినిధి): పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని 8వ వార్డుకు చెందిన రిటైర్డ్ ఎక్సైజ్ సీఐ మాదాడి రాజిరెడ్డి ఇటీవల అనా రోగ్యంతో మర ణించడంతో ఆయన కుటుంబ సభ్యులను ఆదివారం ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులు మాదాడి సంపత్‌రెడ్డిని కలిసి పరామర్శించి, ప్రగాడ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు అజీజ్, గజవెల్లి పురుషోత్తం, వెన్నం రవీందర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

## అడవి పందుల కోసం పెట్టిన కరెంట్ తీగకు తగిలి రైతు మృతి





చిగురుమామిడి, మార్చి 12, (మనం న్యూస్): మండలంలోని పీచుపల్లి గ్రామ శివారులో గల వ్యవసాయ పొలానికి అడవి పందుల కోసం పెట్టిన కరెంట్ తీగతగిలి గూడూరు స్వామి రెడ్డి (54) అనే రైతు మతిచెందడం జరిగిందని చిగురుమామిడి ఎస్సైసుధాకర్ తెలిపారు. పర్లపల్లి గ్రామానికి చెందిన భూనాద్రి ఐలయ్య, చిన్న ముల్కనూర్ గ్రామానికి చెందిన లోకిని రాములు కలిసి పీచుపల్లి లోని వ్యవసాయభూమి రైతుకు తెలువకుండా అతని యొక్క పంట చేనులో అడవి పందుల కోసం కరెంట్ తీగను చుట్టగా ఆదివారం తెల్లవారుజామున పక్కనున్న వ్యవసాయభూమి యజమాని స్వామిరెడ్డి తన పొలానికి నీరు పెట్టడానికి వెళ్ళగా వైరు తగిలి కరెంట్ షాక్‌తో మతి చెందాడు. కరెంట్‌షాకు పెట్టడం వల్ల మనుషులకు ప్రమాదం ఉంటుందని తెలిసి కూడా అడవి పందుల కోసం వైరును పెట్టి స్వామి రెడ్డి మతికి కారకులైన ఐలయ్య, రాములు ల పైన మతుని భార్య భాగ్యలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది. మృతునికి ఇద్దరు కుమర్తెలు ఉన్నారు.

## ఉద్యోగులు, పెన్షనర్లకు కరవు భత్యం ప్రకటించాలి



కరీంనగర్, మార్చి 12 (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్లకు బకాయి ఉన్న మూడు విడతల కరవు భత్యాన్ని వెంటనే విడుదల చేయాలని బిజెపి విశ్రాంత ఉద్యోగ ఉపాధ్యాయ రాష్ట్ర సెల్ రాష్ట్ర కో-చైర్మన్ నరహరి లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రతి నెల మొదటి తేదీనే ఉద్యోగులందరికీ వేతనాలు అందించాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు సంబంధించిన సమస్యలు పరిష్కరించకపోగా కరవు భత్యం అందించకపోవడం, సరైన సమయంలో వేతనాలు అందించకపోవడం శోచనీయమని తెలిపారు.

## కరీంనగర్ పెద్దపల్లి

## బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం



సైదాపూర్, మార్చి 12 (మనం న్యూస్): ఎమ్మెల్సీ కవిత పై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సైదాపూర్ మండల కేంద్రంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపిపిల ఫోరం అధ్యక్షులు సారాబుడ్ల ప్రభాకర్ రెడ్డి, సైదాపూర్ పాక్స్ చైర్మన్ కొత్త తిరుపతి రెడ్డి, వెన్నంపల్లి పాక్స్ చైర్మన్ బిల్లా వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సోమారపు రాజయ్య, మండల ప్రధాన కార్యదర్శి చెల్మెల రాజేశ్వర్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు ఓరుగంటి దేవేంద్ర రెడ్డి, సర్పంచులు కాయిత రాములు, బర్మావత్ శ్రీనివాస్ అక్షయ, బొడిగ కొమురయ్య, తొంట రజనికాంత్, ఎంపిటిసి సభ్యులు తొంట ఓదెలు, నాయకులు బొమ్మగాని రాజు, పైడిపల్లి రవీందర్, గోపగాని నవీన్, కనుకుట్ల విజయ్ కుమార్, బోనగిరి అనిల్, వంగ రజినీకాంత్, తల్లపెల్లి నరేష్ సుద్దల నర్సింగ్, బోళ్ళ హరీష్,రాగుల మహేష్ బాబు,వెన్నమల్ల రమేష్,పృధ్వీరాజ్,మద్దెల నిఖిల్, మెదరి శ్రీరాఘున్, తదితరులు పాల్గొన్నారు.

## దిష్టిబొమ్మలు దహనం చేస్తే ధర్మం.. అధర్మం కాదు

- బీజేపీ ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి



ఇల్లందకుంట, మార్చి 12 (మనం న్యూస్): బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ దిష్టి బొమ్మలు తగలబెట్టినంత మాత్రానా ధర్మం అధర్మం అవ్వదని మండల బిజెపి ప్రధాన కార్యదర్శి బైరెడ్డి రమణారెడ్డి వ్యాఖ్యానించారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామెత ముచ్చటను రాజకీయం చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. మద్యం కుంభకోణంలో ప్రమేయమున్న కవిత తెలంగాణ ఆడబిడ్డల పరువు తీసిందని ధ్వజమెత్తారు. కవిత చేసిందే పాడు పని అని, అది కప్పిపుచ్చుకునేందుకు రిజర్వేషన్ల బిల్లు గురించి మాట్లాడటం ఏంటని ఇతర రాష్ట్రాల మహిళలు ప్రశ్నిస్తున్నారన్నారు. ఒక దళిత మహిళ సర్పంచ్ పట్ల బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాట్లాడిన తీరు సిగ్గు చేటని, బిఆర్ఎస్ అధినాయకులున్నట్లే ఎమ్మెల్యేలు ఉన్నారని విమర్శించారు. సిఎం కెసిఆర్ నిండు సభలో డికె అరుణను అవమానించినప్పుడు ఆమె ఒక మహిళ అని గుర్తు రాలేదా? అని ప్రశ్నించారు. పాడి కౌశిక్ రెడ్డి ముందు నీవు నడవడం నేర్చుకో.. మమ్మల్ని గల్లీలో తిరగనివ్వరా? నాలుగు పార్టీలు మారినా నీవు మాట్లాడతావా? అని ప్రశ్నించారు. ఇకనైనా కోడి గుడ్డు మీద ఈకలు పీకడం మానేయాలని ఎద్దేవా చేశారు.

## మండలంలో సర్వేయర్‌ను నియమించాలి



వీణవంక, మార్చి 12, (మనం న్యూస్): మండలంలో ప్రభుత్వ సర్వేయర్ లేక ప్రజలతో పాటు రైతులు ,గ్రామపంచాయతీ అధికారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జిల్లా ఎంపిటిసి ల ఫోరం అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి ఘన్ముక్ల గ్రామంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 9నెలల కాలం నుండి మండలానికి సర్వేయర్ లేక గ్రామాలలో నెలకొన్న భూ సమస్యలకు పరిష్కారం లేక రైతులు ,ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ కార్య క్రమాలు నిర్వహించే గ్రామ కార్యదర్శులు,విఆర్‌ఏ లు సర్వేయర్ లేక పూర్తిస్థాయిలో పనులు చేయలేకపోతున్నారని అన్నారు.ఈ విషయమై జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే మండలానికి సర్వేయర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు



కరీంనగర్, మార్చి 12 (మనం న్యూస్): కరీంనగర్ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి భోనాల జాతరను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని కమాన్ సమీపంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం నుండి పెద్ద ఎత్తున మహిళలు బోనాలు ఎత్తుకొని పోచమ్మ దేవాలయం వరకు డప్పు చప్పుళ్లు, కోలాటాల నృత్యాలతో ర్యాలీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరై పోచమ్మ తల్లి బోనం ఎత్తుకున్నారు. అనంతరం 9 డివిజన్ పరిధిలోని కోతి రాంపూర్ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు ఐలేందర్ యాదవ్, నాంపెల్లి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ గొట్టెముక్కుల ఉమారాణి రమణ, విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు గొల్లపల్లి శ్రీనివాస్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పరీక్షలను పండుగలా భావించాలి

చిగురుమామిడి, మార్చి 12, (మనం న్యూస్): మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు హ మ్ స్వచ్ఛందసంస్థ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఆదివారం సంస్థ సభ్యుడు కొడిత్యాల శశిధర్ సౌజన్యంతో పరీక్ష సమాగ్రిని అందజేయడం జరిగిందని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ధనపురి సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పినట్లు విద్యార్థులు పరీక్షలను పండుగలా భావించాలని, భయాన్ని వీడాలని ,ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరుకావాలని అప్పుడే మంచి ఫలితాలు సాధిస్తారని తెలిపారు. అలాగే ఈ వార్షిక పరీక్షల్లో 9.8 జిపిఎ సాధించిన విద్యార్థులకు 2016,10/10 జిపిఎ సాధించినవారికి 5016 నగదు పారితోషికం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు కోడిత్యాల శశిధర్, కే.రజిత,పెసరి కుమార్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## మహబూబ్‌నగర్

### నారాయణపేట-వనపర్తి

## గుర్తు తెలియని వాహనం ఢీ కొని ఒకరు మృతి



చర్ల, మార్చి 12 (మనం న్యూస్): పశువుల హాస్పిటల్ ఎదురుగా ఒక ట్రాక్టర్, మోటారు సైకిల్ ఢీ ,స్పాట్ లోనే ఒక వ్యక్తి మృతి, మరొక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఢీ కొట్టిన ట్రాక్టర్ ఎవరిది అనేది తెలియాల్సి ఉంది మృతి చెందిన వ్యక్తి చతిస్గడ్ వాసిగా తెలిసింది. గాయపడిన వ్యక్తిని స్థానిక వైద్యశాలకు తరలించారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న బొమ్మెర రామ్మూర్తి



ఎర్రుపాలెం, మార్చి 12 (మనం న్యూస్): ఎర్రుపాలెం మండలం పెద్దగోపవరం నందు ఇనపనూరి రాజా షాలిని కుమారుడు అన్నప్రాసన వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మధిర నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ బొమ్మెర రామ్మూర్తి . ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఇనపనూరి శివాజీ , బొబ్బిలిపాటి బాబురావు, యువజన విభాగం నాయకులు చింటూ , సొసైటీ వైస్ చైర్మన్ తాటి సురేష్ , రవీంద్రబాబు ,చేకూరి సతీష్ నరేష్ , తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఎర్రుపాలెం, మార్చి 12 (మనం న్యూస్): ఎర్రుపాలెం మండల పరిధిలోని జెడ్పిహెచ్ఎస్ రామన్నపాలెంలో నిర్వహించిన 1999-2000 అకాడమిక్ ఇయర్ కు సంబంధించిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో విద్యాబుద్దులు నేర్పిన గురువులు ఘనంగా సన్మానించారు. లెక్కల మాస్టర్ శ్రీనివాస్ , తెలుగు మాస్టర్ రామారావు, సైన్స్ మాస్టర్ ఆదాం , ఇంగ్లీష్ మాస్టర్ ఇబ్రహీంల ను ఆనాటి విద్యార్థులు శాలవతో ఘనంగా సత్కరించారు. వారిలో వెల్లంకి కంతారావు, రామక్రిష్ణ, పుల్లారావు, ప్రభాకర్, రత్నాకర్ తదితరులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన పాలేరు ఎమ్మెల్యే కందాళ

తిరుమలాయపాలెం, మార్చి 12 (మనం న్యూస్): మండలంలోని దమ్మాయిగూడెం గ్రామంలో సర్పంచి ఆలస్యం నాగేశ్వరరావు పెద్దమ్మ అయి నా కమలమ్మ చంద్రు తండాలో మాజీ సర్పంచ్ జర్పుల అమర్ సింగ్ కుటుంబాల్ని సందర్శించి పరామర్శించి వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న దమ్మాయిగూడెం సర్పంచ్ ఆలస్యం నాగేశ్వరరావు చంద్రు తండా సర్పంచ్ బోడ మంచా నాయక్ బోడ రంగా తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్ రాయల నాగేశ్వరావు కుటుంబాన్ని పరామర్శించిన పాలేరు ఎమ్మెల్యే



తిరుమలాయపాలెం, మార్చి 12 (మనం న్యూస్): మండల పరిధిలోని పిండిపూరు గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన గ్రామ సర్పంచ్ రాయల నాగేశ్వరావు కుటుంబాన్ని ఆదివారం పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఆయన సతీమణి కందాల విజయమ్మ పరామర్శించి రాని నాగేశ్వరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంద రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్ మండల కార్యదర్శి కమ్మకోమటి నాగేశ్వరరావు రాయల రాజా టిఆర్ఎస్ మండల మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న తదితరులు పాల్గొన్నారు

## మండల బిఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

కొత్తగూడెం/జూలూరుపాడు, మార్చి 12 (మనం ప్రతినిధి : గౌరవ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను స్థానిక జూలూరుపాడు మండల కేంద్రంలో మండల అధ్యక్షుడి ఆధ్వర్యంలో బిజెపి బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం మండల అధ్యక్షులు పొన్నెకంటి సతీష్ మాట్లాడుతూ, ఇలాంటి సంస్కారహీనుడైన బండి సంజయ్ ఒక జాతీయ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఉండడం సిగ్గుచేటు అని, అతని వెంటనే పదవి నుండి తొలగించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలియజేశారు. అతని ఇంట్లో కూడా ఆడవాళ్లు ఉన్నారని ఇలాంటి సంస్కారహీన మాటలు మాట్లాడడానికి సిగ్గు లేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లావణ్య సోనీ, నాయకులు లేకపోతే గిరిబాబు, బి ఆర్ ఎస్ మండల కార్యదర్శి నున్నా రంగారావు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మెచ్చాను సన్మానించిన ఎంపీపీ









అశ్వారావుపేట రూరల్, మార్చి 12 (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చానాగేశ్వర రావు ని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి అశ్వారావుపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ జల్లిపల్లి.శ్రీరామమూర్తి మరియు బీఆర్ఎస్ మండల నాయకులు, ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అశ్వారావుపేట కు సెంట్రల్ లైటింగ్ అనేది ఒక చిరకాల కోరిక అనీ, పట్టువిడని విక్రమార్కుడు గా హైదరాబాద్ లో ఉండి సీఎం కెసీఆర్ తో మాట్లాడి అశ్వారావుపేట కు సెంట్రల్ లైటింగ్ కొరకు 23 కోట్ల 50 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసిన జవో నూ విడుదల చేపించినందుకు మండల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ అశ్వారావుపేట చరిత్రలో మీ పేరు నిలిచి పోతుందని, రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో మిమ్మలిని గెలిపించి ఇంకా ఉన్నత స్థానంలో చూస్తామని తెలియజేస్తూ శాలువా కప్పి ఘనంగా సన్మానించిన అశ్వారావుపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ జల్లిపల్లి. శ్రీరామమూర్తి,అలాగే వినాయక పురం ముత్యాలమ్మ తల్లి గుడి నూతన కమిటి సభ్యులు చైర్మన్ మర్యాదా పూర్వకంగా కలిసి సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే నూతన కమిటి సభ్యులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు వినాయక పురం ఎంపిటిసి మారుతి లలిత,ఘట పార్టి మండల ఉపాధ్యక్షులు బండారు. శ్రీనివాస రావు, టెలికాం అడ్వైజర్ బిర్రం వేంకటేశ్వర రావు, సొసైటీ చైర్మన్ చిన్నంశెట్టి.సత్యనా రాయణమండల నాయకులు తాడేపల్లి రవి,యూ.ఎస్. ప్రకాష్,కాసాని.చంద్ర మోహన్, నార్లపాటీ.రాములు, కలపాల.శ్రీనివాస రావు, చిప్పనిపల్లి.శ్రీను,గంధం వేంకటేశ్వర రావు, దేరంగుల.శ్రీను,మీడియా మిత్రులు నాగబాబు, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ సుబ్బారావు, అభిమానులు,కార్యకర్తలు,నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు, దేవస్థానం ఈఓ, ప్రసాద్ పంతులు, యువజన విభాగం అధ్యక్షులు మోటూరీ.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధత గల నాయకుడు రాయల నాగేశ్వరరావు




తిరుమలాయపాలెం, మార్చి 12 (మనం న్యూస్): తాను నమ్మిన సిద్ధాంతానికి తుది శ్వాస వరకు కట్టుబడి చేసిన రాయల నాగేశ్వరావు ధన్యుడని నిబద్ధత గల నాయకునిగా ఆయన పేరొందారన రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామ సహాయం మాధవరెడ్డి తెలిపారు తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామ సర్పంచ్ రాయల నాగేశ్వరావు చిత్రపటానికి గ్రామ సహాయం మాధవి రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో నిర్బంధాలు ఎదురైన పార్టీ నిర్ణయానికి సిద్ధాంతానికి కట్టుబడిన వ్యక్తిగా పేరొందారని ఆమె తెలిపారు పిండిప్రోలు గ్రామ అభివృద్ధికి విశేష కృషి చేసిన రాయల అభివృద్ధి ప్రదాతగా పేరొందారన్నారు రాయల కుటుంబం ఎర్ర జెండాకు అంకితమై పని చేశారని ఆమె అన్నారు అటువంటి వ్యక్తి అకాల మరణం చెందడం అత్యంత బాధాకరమని ఆయన అన్నారు నివాళులర్పించిన వారిలో జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నీరుడు లాజరస్ బత్తుల సోమయ్య చామకూరి శ్రీనివాస్ రావూరి యాకుబ్ రావు నాగండ్ల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



సత్తుపల్లి, మార్చి 12 (మనం న్యూస్): సత్తుపల్లిలోని మాధురి ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన 164 మంది లబ్ధిదారులకు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయినా రూ 87,38,500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, సత్తుపల్లి మండలానికి చెందిన 32 మంది లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల పెళ్ళికానుకగా అందిస్తున్న రూ 32,03,712 విలువగల కళ్యాణలక్ష్మి, షాది ముభరక్ చెక్కులను, చెక్కుతోపాటు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వారి సొంత ఖర్చులతో పెళ్లికూతురుకు చీరను బహుకరించి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్ ఓ వె.శినిహస రావు, ఎంపీ డి ఓ , సుభాషిని ,మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మోనార్క రఫీ, ప్రధాన కార్యదర్శి మల్లూరు అంకం రాజు, పలువురు వార్డు కౌన్సిలర్లు అద్దంకి అనిల్, చాంద్ బాషా, తడికమల్ల ప్రకాశరావు, మందపాటి పద్మజ్యోతి, కంటే నాగలక్ష్మి, పలువురు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జీవన్ శ్రీ మల్టీ స్పెషాలిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




అశ్వారావుపేట, మార్చి 12 (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం నారాయణపురం గ్రామంలో అశ్వారావుపేట కు చెందిన జీవన్ శ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి అద్వర్యం లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ ప్రాంతంలో గిరిజనులు వైద్యం గురించి సరైన అవగాహ లేక ఇబ్బందులు పడుతున్నారు. గిరిజనుల కు సేవ చేయాలి అని ఉద్దేశం తో జీవన్ శ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, అశ్వారావుపేట వారు ఒక్క రోజు నారాయణపురం లో ఉచిత విద్య శిబిరాన్ని ఇఛి చిన్నంశెట్టి వరలక్ష్మి మరియు సర్పంచ్ కంగాల పరమేష్ ప్రారంభించారు. ఈ శిబిరం లో చుట్టూ పక్కల ఉన్న గ్రామాల నుండి గిరిజనులు హాజరు అయ్యారు.

వీరి అందరికి వైద్య శిబిరం నందు ఉచితం గా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా బీ పి, షుగర్ మరియు వివిధ రకాలైన మందులు ఉచితంగా పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో జీవన్ శ్రీ మల్టీ స్పెషాలిటీ వైద్యులు ౄట. పూర్ణ చంద్, ౄట. భవ్య సుధ శ్రీ, గ్రామస్తులు చిన్నంశెట్టి నర్సయ్య, చందా కుమార స్వామి, ఆకుల శ్రీను, ఆకుల శివ , మానుకొండ వెంకటేశ్వరవు, హాస్పిటల్ సిబ్బంది కిషోర్, సురేష్, శ్రీ వాణి కాసిమ్ మరియు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోణార్క్ రైలులో గంజాయి పట్టివేత



మధిర, మార్చి 12 (మనం న్యూస్): ముంబై నుంచి భువనేశ్వర్ వెళుతున్న కోణార్క్ ఎక్స్ ప్రెస్ రైల్లో 65 కేజీల ఎండు గంజాయిని ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. మధిర రైల్వే స్టేషన్ లో కోణార్క్ రైల్లో ఎక్సైజ్ పోలీసులు జనరల్ బోగీని తనిఖీ చేస్తుండగా భోగిలోంచి గంజాయి బ్యాగులు రైల్వే ట్రాక్ పై నిందితులు విసిరివేసి పారిపోయారు. 65 కిలోల ఎండు గంజాయి బ్యాగులను ఎక్సైజ్ పోలీసుల స్వాధీనం చేసుకున్నారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ఇస్తున్నట్లు ఎక్సైజ్ నాగేశ్వరరావు తెలియజేశారు. ఈ సోదాల్లో ఎల్. అచ్చారావు, జీ లాలూ, రజాలీ, వలరాజు, లాజరు, గోపయ్య, ముస్తఫా, మరియు జిఆర్పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్ వేముగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## మైనేని నారాయణ సతీమణి మృతి

**- నివాళులర్పించిన కాంగ్రెస్ మండల కమిటి**

బోనకల్, మార్చి 12 (మనం న్యూస్): మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రావినూతల సొసైటీ అధ్యక్షులు మైనేని నారాయణ సతీమణి మైనేని సుజాత గుండెపోటుతో ఆదివారం మరణించగా ఆమె మృతదేహానికి పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, కోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావులు సందర్శించి ఆమె మృతదేహానికి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు వారి కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో మండల, కో ఆప్షన్ సభ్యులు షేక్ జమాలుద్దీన్, మరియు ఇతర నాయకులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## రాములమ్మ కుటుంబాన్ని పరామర్శించిన మాధవరెడ్డి



తిరుమలాయపాలెం, మార్చి 12 (మనం న్యూస్): మండల పరిధిలోని బాలాజీ నగర్ తండలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మూడు రాములమ్మ కుటుంబాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామ సాయం మాధవరెడ్డి ఆమె కుటుంబాన్ని సందర్శించి పరామర్శించి రాములమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఆమె పిల్లలకు మనోధైర్యాన్ని కల్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నీరుడు లాజరస్ బత్తుల సోమయ్య గుగులోతు వీరన్న రామావత్ నరేష్ ధారావత్ నరేష్ మూడు లింగ తదితరులు పాల్గొన్నారు

# నోరు అదుపులో లేకపోతే ఖబర్దార్



- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉమాశంకర్
- కారేపల్లిలో బండి సంజయ్ దిష్టి బొమ్మ దహనం

కారేపల్లి, మార్చి 12 (మనం న్యూస్) : నోరు అదుపులో పెట్టుకుని జాగ్రత్తగా మాట్లాడకపోతే తెలంగాణ సమాజం తిరగనివ్వదని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ అన్నారు. ఎమ్మెల్సీ కవిత పై బండి సంజయ్ వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం మండల పార్టీ ఆధ్వర్యంలో కారేపల్లిలో బండి సంజయ్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. పార్టీ కార్యాలయం నుండి స్థానిక బస్‌స్టాండ్ సెంటర్ వరకు సంజయ్ దిష్టి బొమ్మతో ర్యాలీ నిర్వహించి, బస్‌స్టాండ్ సెంటర్‌లో దిష్టి బొమ్మకు చెప్పుల దండవేసి, చీపురులతో కొట్టారు. అనంతరం దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ మాట్లాడుతూ మహిళను గౌరవించి మాట్లాడలేని సంజయ్ ఒక పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండటానికి అనర్హుడన్నారు. కక్ష్య పూరితంగా కేసులు పెట్టినా, విచారణకు పిలిచినా చట్టాన్ని గౌరవించి విచారణకు హాజరౌతున్న కవితను పలకాడానికే సిగ్గుపడే విధమైన భాషలో విమర్శించడం సిగ్గుచేటన్నారు. విమర్శ నిర్మాణాత్మకంగా ఉండాలని మానసికంగా కుంగదీసేలా ఉండ కూడదన్నారు. కేంద్ర ప్రభుత్వ కక్ష్య సాధింపు చర్యలకు రాష్ట్రంలో బిజేపి నాయకులు వత్తాసు పలుకుతూ ప్రజలకోసం పనిచేయాల్సిన ఏజెన్సీలను అధికారం కాపాడుకోవడం కోసం దుర్వినియోగం చేస్తున్నార న్నారు. తెలంగాణ ప్రజానీకం చైతన్యవంతమైనదని, ప్రజలందరూ రాష్ట్రంలో, కేంద్రంలో బీజేపి విధానాలు గమనిస్తున్నారని, సరమైన సమ యంలో తగిన బుద్ధిచెపుతారన్నారు. కవితకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాగే మరోసారి పునావృతం అయితే బిజేపి నాయకులు బయటకు తిరిగే పరిస్థితి లేకుండా చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు బాణోత్ పద్మావతి, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాస్‌రావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్‌రావు, వైస్ చైర్మన్ ధారావత్ మంగిలాల్, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, బిసి, యూత్ సెల్ అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి రఘు, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్ నాయక్, షాదీఖానా చైర్మన్ షేక్ షఫీ, నాయకుల బత్తుల శ్రీనివాస్‌రావు, అజ్మీరా వీరన్న, అడపా పుల్లారావు, చెవుల చందు, ఆదెర్ల రామారావు, జూపల్లి రాము, నర్సయ్య, తొగరు శ్రీను, బాణోత్ కోటి, బాణోత్ వీరన్న(చక్రం), దుగ్గినేని సత్యనారాయణ, గుట్టకింద గుంపు ఉపసర్పంచ్ గౌస్ పాషా, ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## యర్రబోయినపల్లిలో షార్ట్ ఫిల్మ్ సందడి



కల్లూరు, మార్చి 12 (మనం న్యూస్): మండలంలో యర్రబోయినపల్లి గ్రామపంచాయతీ నందు కల్లూరు అప్పయ్య షార్ట్ ఫిల్మ్ షూటింగ్ ప్రారంబంతో గ్రామంలో సినీ సందడి నెలకొంది. ఖమ్మం ప్రముఖ వ్యాపారవేత్త తుళ్లూరు శ్రీనివాస్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా, సీనియర్ జర్నలిస్ట్ మారెడ్డి నాగేందర్ రెడ్డి పూర్తిస్థాయి స్క్రిప్ట్ అందజేశారు.అనంతరం స్థానిక ఎంపీపీ బీరవల్లి రఘు గౌరవ దర్శకత్వం వహించి షూటింగ్ ప్రారంభించారు. యర్రబోయినపల్లి గ్రామవాసి మిమిక్రీ ఆర్టిస్ట్ నల్లగట్ల కిషోర్ ప్రధాన పాత్ర పోషించగా, ఎన్నో షార్ట్ ఫిల్మ్ లకు దర్శకత్వం వహించి , అరుదైన అవార్డులను అందుకున్న షార్ట్ ఫిలిం డైరెక్టర్ కొత్తపల్లి శేషు రచించి తెరకెక్కిస్తున్న చిత్రం 'కల్లూరు అప్పయ్య'. గ్రామంలో వరుస మరణాలతో అంతు చిక్కని సస్పెన్స్ థ్రిల్లర్ తో కూడిన చిత్రమని, సమాజంలో జరుగుతున్న ప్రజా మాధ్యమాలను మేళవించి అద్భుతంగా తెరకెక్కిస్తున్న లఘు చిత్రమని తెలిపారు. మనిషిని మనిషిగా చూడాలని, ప్రతి మంచి మనిషిలో దేవుడు ఉంటాడని, స్వార్థాలు మాని మానవత్వంతో మసులుకోవాలనేది కథ సారాంశమని డైరెక్టర్ కొత్తపల్లి శేషు తెలిపారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీపీ బీరవల్లి రఘు మాట్లాడుతూ మిమిక్రీ ఆర్టిస్ట్ గా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో ప్రదర్శనలు చేసి, తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకొని అందరికీ సుపరిచితులు అయిన నల్లగట్ల కిషోర్ హీరోగా తెరకెక్కుతున్న' కల్లూరు అప్పయ్య' షార్ట్ ఫిల్మ్ తన సొంత గ్రామమైన యర్రబోయినపల్లిలో షూటింగ్ జరుపుకోవడం ఆనందించదగ్గ విషయమని అన్నారు. కల్లూరు పేరు ప్రతిష్టలు ఈ చిత్రంతో రాష్ట్రవ్యాప్తంగా మారు మ్రోగుతుందని, కిషోర్ మరెన్నో చిత్రాల్లో నటించి మంచి నటుడుగా గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు. చిత్ర యూనిట్ ఆర్థికంగా అధిక లాభాలను గణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ మహేశ్వరి ,కో డైరెక్టర్ రవితోపు ,గుణకర్ మొగిలి, చెరుకుపల్లి వెంకటేశ్వరరావు, శేషాచార్యులు పఠాని మోహన్ రావు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి పర్యటన

ఖమ్మం/కొత్తగూడెం, మార్చి 12 (మనం బ్యూరో): ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు, ఖమ్మం రూరల్ మండలం కోదాడ క్రాస్ రోడ్ లోని మణికంఠ నగర్ కాలనీ, గొల్లగూడెం, రెడ్డిపల్లి, కాచిరాజుగూడెం, చిన్నతండా, ఖమ్మం నగరంలోని జి.యం.ఆర్ ఫంక్షన్ హాల్, జీ.ఆర్.ఆర్ శ్రీనివాసం, తల్లాడ మండలంలోని వెంకటగిరి, దమ్మపేట మండలంలోని అంకపాలెం తదితర ప్రాంతాల్లో జరిగిన పలు శుభ కార్యాక్రమాల్లో పాల్గొన్నారు. పట్టువస్త్రాలను కానుకగా సమర్పించి దీవెనలు అందజేశారు. పలు దేవాలయాల్లో జరిగిన ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు.

## బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేసిన మండల బీఆర్ఎస్ పార్టీ



దుమ్ముగూడెం, మార్చి 12 (మనం న్యూస్): ఎం.ఎల్.సి, తెలంగాణా ఉద్యమకారులు,జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల.కవిత పై తన స్థాయి మరచి అనుచిత వ్యాఖ్యలు చేసి,మహిళల పట్ల తమ పార్టీ వైఖరి అద్దం పట్టెట్లుగా మాట్లాడిన బండి.సంజయ్ వైఖరిని నిరసిస్తూ బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో లక్ష్మీ నగరం ప్రధాన రహదారిపై బండి.సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసు.లక్ష్మీ, మండల ప్రధాన కార్యదర్శి కణితి రాముడు, అధికార ప్రతినిధి ఎండి. జానీ పాషా, ఎంపీటీసీ తెల్లం భీమరాజు, సోడి తిరుపతి రావు, సర్పంచ్‌లు మట్టా వెంకటేశ్వర రావు, సోడి జ్యోతి, కార్యదర్శులు కణితి లక్ష్మణ్, కెల్లా శేకర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మొత్కురి శ్రీకాంత్, జిలకర గంగరాజు, జంగిటి రాము, కొప్పుల సాగర్, పరికపల్లి వెంకటేశ్వర రావు, పాయం వెంకటేశ్వర రావు, నాగరాజు, రఘు, గణేష్ తదితరులు పాల్గొన్నారు

## మార్చి 28న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

ఖమ్మం, మార్చి 12 (మనం న్యూస్) : బిజెపి అధికారంలోకి రాగానే ఎస్సీ వర్గీకరణను 100 రోజుల్లో చేస్తానని నమ్మించి మోసం చేసి నేటికీ ఎస్సీ వర్గీకరణను చేయకుండా నాన్చుడ్ ధోరణి చేస్తున్నారని ఖమ్మం ఉమ్మడి జిల్లా ఎమ్మెస్పీ సదస్సులో ఎంఎస్పి రాష్ట్ర అధ్యక్షులు తీగల ప్రదీప్ గౌడ్ దుయ్యబట్టారు.. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెస్పీ సదస్సు ఖమ్మం అంబేద్కర్ భవనంలో జరిగింది ఈ సదస్సుకు ఎం ఎస్ పి జిల్లా కోఆర్డినేటర్ ఏపూరి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా ప్రదీప్ గౌడ్ మాట్లాడుతూ... బిజెపి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేయకుండా మాదిగలను మాదిగ ఉపకులాలను ఇకనైనా వచ్చే పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకపోతే తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో బిజెపి పార్టీకి పుట్టగతులు లేకుండా చేస్తామని కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు.... ఎస్సీ వర్గీకరణ సాధనకై ఈనెల 28న చలో ఢిల్లీ విజయవంతానికే ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి వేలాదిగా ఎం ఎస్ పి పార్టీ శ్రేణులు పిలుపునిచ్చారు..

## ''రెజొనెన్స్ ఇన్ఫో''లో ఘనంగా వీడ్కోలు వేడుకలు




ఖమ్మం టౌన్, మార్చి 12 (మనం న్యూస్) : నగరంలోని వి.డి.వోస్ కాలనీ రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాల పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక జరిగింది. ఎప్పుడూ పుస్తకాలతో కుస్తీపట్టే చిన్నారులు ఉత్సాహంతో కేరింతలు కొట్టారు. వేదిక చప్పట్లతో మారుమ్రోగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రఖ్యాతి చెందిన మోటివేటర్ వెంకటరమణ, రెజొనెన్స్ డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్రకుమార్, కె శ్రీధర్‌రావు, నీలిమ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసారు. ముఖ్య అతిథి వెంకటరమణ మాట్లాడుతూ జీవితంలో ప్రధానమైన అంశాలు తల్లిదండ్రులు మరియు గురువులు. గురువు దేశ ప్రతిష్ట, ఉన్నత శిఖరాలు ఎదగటానికి బాలబాలికలు విద్యార్థి దశ నుండి మంచి క్రమశిక్షణతోడ్పడుతుందని అటువంటి క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన మన రెజొనెన్స్ పాఠశాలలో మాత్రమే జరుగుతుందని తెలియజేశారు. చదువుతో పాటు గుణం కూడా ముఖ్యం, మన మనసు వెళ్ళిన ప్రతి చోటుకు శరీరం కూడా వెళ్ళాలి అనిపిస్తుంది కాబట్టి మనసుని మంచి పనుల మీద విద్యార్థులు పెట్టాలని, ఖర్చు పెట్టే ప్రతి రూపాయి ఎక్కడినుండి వచ్చాయనేది గ్రహించాలని, ప్రతి విషయాన్ని క్షుణంగా పరిశీలించాలని, దాని వలన జీవితంలో ఒక గమ్యం ఏర్పడుతుందని, మంచి ప్రవర్తన మనలో కలిగిస్తుందని తెలియజేసారు. ఆర్.వి.నాగేంద్రకుమార్ పిల్లలను ఉద్దేశించి ప్రతి విద్యార్థి పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని చేరే వరకు విశ్రమించరాదన్నారు. విలువలతో కూడిన విద్యను అందిస్తూ, విద్యార్థులను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ సామాజిక అవగాహన పెంచే విధంగా విద్యార్థులను తీర్చి దిద్దుతున్నామని ఆయన తెలిపారు. శక్తి సామర్థ్యాలను పెంచుకునేందుకు విద్యార్థులు కృషి చేయాలన్నారు. విద్యార్థి తన జీవితంలో ఉన్నతంగా ఎదగటానికి చిన్నతనంలో పాఠశాలలో నేర్చుకున్న జ్ఞానమే దోహదప డుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి దేశభక్తిని పెంపొందించుకొని సమాజం పట్ల బాధ్యతగా మెలగాలని తల్లిదండ్రులను, అధ్యాపకులను గౌరవించాలని ఉద్భోదించారు.కె. శ్రీధర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులకు మొదటి గురువులు తల్లిదండ్రులైతే, వారి తరువాత అధ్యాపకులదే ప్రముఖ స్థానమని, కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా ఆటపాటలతో పాటు అన్ని రంగాలలో విద్యార్థులు ముందుండే విధంగా తమ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. పాఠశాల దశను ముగించుకొని పై చదువులకు వెళుతున్న విద్యార్థులకు జీవితంలో విజయం సాధించాలంటే నిజాయితీతో కష్టపడాలని ఆయన ఈ సందర్భంగా సందేశమిచ్చారు. ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా ధైర్యంగా వాటిని అధిగమించాలని తద్వారా విజయానికి చేరువౌతామని విద్యార్థులకు తెలిపారు. నీలిమ మాట్లాడుతూ పాఠశాల జీవితం బంగారం లాంటిదని, ఈ బాల్యం చాలా సున్నితమైనదని, చాలా విలువైనదని, స్కూల్ దశలో వేసే పునాది తదుపరి జీవితకాలం ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు. నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదిగి చదువుకున్న పాఠశాలకు పేరుతేవాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్స్ మొగల్ అన్వర్‌బేగ్, గోపాలకృష్ణ, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## విజయవంతమైన గంగాధర్‌రావు మెడికల్ క్యాంపు

- ప్రజల నుంచి విశేష స్పందన
- నూతక్కి గంగాధర్‌రావు సేవా కమిటీ నిర్వాహకులు రామిరెడ్డి



నేలకొండపల్లి, మార్చి 12 (మనం న్యూస్) : మండల కేంద్రంలోని సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో నూతక్కి గంగాధర్ రావు సేవా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మెడికల్ క్యాంపు విజయవంతమైనట్లు సేవా కమిటీ నిర్వాహకులు, సిపిఎం మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి తెలిపారు. ఈ మెడికల్ క్యాంపులో బీపీ, షుగర్ తో పాటు సాధారణ జబ్బులకు కూడా వైద్యులు పరీక్షలు నిర్వహించారన్నారు. ఖమ్మంకు చెందిన డాక్టర్ కే అనుదీప్ (జనరల్ మెడిసిన్), డాక్టర్ గుడిపూడి రాజేష్ చెవి ముక్కు గొంతు (ఈ ఎన్ టి) ప్రత్యేక వైద్య నిపుణులు రోగులకు బిపి షుగర్ తో పాటు ఇతర సాధారణ జబ్బులకు, శరత్ మాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ వారిచే కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. వైద్య శిబిరంలో 72 మంది రోగులకు బీపీ షుగర్ తోపాటు సాధారణ వైద్య సేవలను అందించారని, మరో 28 మంది రోగులకు చెవి ముక్కు గొంతుకు సంబంధించిన వైద్య సేవలను, 54 మంది రోగులకు కంటి సంబంధిత వైద్య సేవలను అందించడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో ల్యాబ్ టెక్నీషియన్ ఈగ అనిల్ కుమార్, గ్రామీణ వైద్యుల సంఘం బాధ్యులు మహమ్మద్, శ్రీనివాస్, నాగేశ్వరరావు, తానీషా రోగులకు వైద్య సేవలు అందించారన్నారు. గత మూడు నెలలుగా ప్రతి నెల రెండవ ఆదివారం నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపుకు నేలకొండపల్లి మండలంతో పాటు పరిసర ప్రాంత రోగుల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. ఆరోగ్యం ఖరీదైన నేటి ఆధునిక సమాజంలో కార్పొరేట్ ఆసుపత్రులలో పేదలు మెరుగైన వైద్య సేవలను పొందడం భారంగా మారిందన్నారు. బీపీ, షుగర్ ఇతర సాధారణ జబ్బులకు సైతం లక్షలాది రూపాయలు వెచ్చించాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. ఈ నేపథ్యంలో పేదోడి ప్రాణానికి, ఆరోగ్యానికి కొంతమేరకు భరోసా, భద్రత కల్పించాలనే సదుద్దేశంతో సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ఉద్యమాలకే పరిమితం కాకుండా పేద ప్రజలకు వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. రానున్న కాలంలో వైద్య సేవలతో పాటు ఇతర సేవా కార్యక్రమాలను సైతం విస్తృతం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. ప్రతి నెల రెండవ ఆదివారం ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు కొనసాగే మెడికల్ క్యాంపులో రోగులు సకాలంలో హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య విజయవంతం చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ నిర్వాహకులు ఏటుకూరి రామారావు, గుడవర్తి నాగేశ్వరరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, ఏలూరి కోదండ రామారావు, సామల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థినికి ఓయూ డాక్టరేట్



తల్లాడ, మార్చి 12 (మనం న్యూస్): యలగందుల కనకదుర్గ 1998లో అన్నారు గూడెం ప్రభుత్వ పాఠశాల లో 10వ తరగతి చదివి ఇంటర్మీడియట్ తల్లాడ సూర్య కళాశాలలో అభ్యసించి ఖమ్మం డిగ్రీ ఉమెన్స్ కళాశాలలో బిఏ తెలుగు పూర్తి చేసి హైదరాబాద్ కోటి ఉమెన్స్ కళాశాలలో ఎంఏ తెలుగు ఉత్తీర్ణత సాధించి ఉస్మానియా యూనివర్సిటీలో డాక్టరేట్ పట్టా పొందారు.అన్నారు గూడెం గ్రామ నివాసి అయిన యలగందుల రంగాచార్య గోవిందమ్మల కుమార్తె కనకదుర్గకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది విశ్వబ్రాహ్మణ కుల వృత్తులైన పంచాననం కుల విజ్ఞానం ఒక పరిశీలనం అనే అంశంపై ఓయూ తెలుగు శాఖ ప్రొఫెసర్ వారిజా రాణి పర్యవేక్షణలో చేసిన పరిశోధనకుగాను ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది ఈ సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్యులు తెలుగు శాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ సికాసిం పాఠ్యప్రణాళిక సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ సాగి కమలాకర శర్మ తెలుగు శాఖ పూర్వాధ్యక్షులు ప్రొఫెసర్ సూర్య ధనుంజయ ప్రొఫెసర్ ఎస్ రఘు , ప్రొఫెసర్ విజయలక్ష్మి, ప్రొఫెసర్ వారిజా రాణి కనకదుర్గ ను అభినందించారు..తల్లిదండ్రులుసోదరసోదరులు ,బంధుమిత్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.అన్నారుగూడెం గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.



## చిన్న దానం సైతం అవసరంలో ఉన్న వారి పెద్ద సమస్యను తీరుస్తుంది

- పురోహితులు అవదానుల రామకృష్ణశాస్త్రి



మధిర, మార్చి 12 (మనం న్యూస్): దానాలు ఎన్నో ఉన్న కొన్ని చిన్న దానాలు సైతం పెద్ద అవసరం ఉన్న వారి సమస్యను తీరుస్తాయి. అన్నా అవయవ వస్తుదానంతో పాటు వస్త్ర దానం కూడా ఎంతో అవసరాలను తీరుస్తుంది. మనం దుస్తులు మరీ అలాంటప్పుడు మిగిలిన మోజు తీరిన బట్టలు వేరే వారికి ఇస్తే, లేనివారు పేద వారు అనాధలు, యాచకులు స్వంతోషముగా స్వీకరిస్తారు. అదే భావనతో మధిర పట్నంలోని అజాద్ రోడ్డు ప్రముఖ సామాజిక సేవకులు (లంకా సేవా ఫౌండేషన్ నిర్వహకులు) లంకా కొండయ్య బృందం నడుపు తున్న మహాత్మాగాంధీ ఉచిత పాతబట్టలకేంద్రంనకు సిరిపురం గ్రామానికి చెందిన ప్రముఖ పురోహితులు, మధిర మండలం బ్రాహ్మణ సంఘం సభ్యులు శ్రీ అవధానులు రామ కృష్ణశాస్త్రి తమ ఇంట్లో ఉన్న రకరకాల దుస్తులు అవకాశం ఉన్నపుడు ఈ బ్యాంక్ కు అందజేస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం మరి కొన్ని దుస్తులు సామజిక సేవకులు లంకా కొండయ్య గృహానికి వచ్చి అందించినారు. మధిర పట్నంలో ఉన్న ప్రముఖులు సీనియర్ న్యాయవాది కావూరి రమేష్, విశ్రాంతి డిప్యూటీ డియంహెచ్ఓ మహబూబా బాద్ (మధిర నివాసి )డాక్టర్ వడ్లకుంట భాస్కర్ రావు, విశ్రాంత ఉపాధ్యాయులు జె నారాయణ తూములూరి సింధు దెందుకూరు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్లపూడి అప్పారావు తదితరులు ఈ బ్యాంక్ కు ఈవారంలో దుస్తులు అందించినారు అని కొండయ్య వివరించారు. ఈ బట్టలను ఒరిస్సా, రాజస్థాన్, మహారాష్ట్ర నుండి వచ్చిన మిర్చి కూలీలకు అందచనున్నట్లు కొండయ్య తెలిపినారు. ఈ సందర్భంగా రామకృష్ణశాస్త్రి మాట్లాడుతూ మానవసేవే భగవంతుని సేవగా ప్రతి ఒక్కరు ఈలాంటి పుణ్య కార్యాలు చేయాలి అని ఆయన సూచించారు. ఈ బ్యాంక్ ను అద్భుతంగా నడిపిస్తున్న లంకా కొండయ్య బృందానికి అభినందనలు తెలిపారు.

# ఖమ్మం కొత్తగూడెం

## ఏప్రిల్ 5 న రైతు శ్రామిక ప్రజల గళం ఢిల్లీలో వినిపించాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు




కొణిజర్ల, మార్చి 12 (మనం న్యూస్ ): ఏప్రియల్ 5 న ఢిల్లీ లో వ్యవసాయ ఉత్పత్తుల ధరలకు చట్టబద్ధత కల్పించాలని, దేశవ్యాప్తంగా రైతు రుణమాఫీ చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు పార్లమెంట్ నుంచి ఉపసంహరించుకోవాలని, ఉపాధి హామీ పథకం కు నిధులు కేటాయింపు పెంచాలని లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, ఆహార భద్రత కొనసాగించాలి డిమాండ్ తో పది లక్షల మంది రైతులు కార్మికులు మహా ప్రదర్శన జరుగుతుంది అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఆదివారం కొణిజర్ల మండలం సింగరాయపాలెం గ్రామం లో ఏప్రియల్ 5 ఢిల్లీ మహా ప్రదర్శన జయప్రదం కోరుతూ తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో గ్రామం లో పాదయాత్ర నిర్వహించారు ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా కార్మిక కర్షక శ్రామిక ప్రజల గళం ఢిల్లీ లో వినిపించాలి అని అన్నారు నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల పై కక్షపూరితంగా వ్యవహరిస్తూ కేంద్ర బడ్జెట్ లో ఎరువులు సబ్సిడీ ఏభై వేల కోట్ల రూపాయలు కోత విధించింది అని అన్నారు, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ మూసి వేయాలనే ఆలోచన విరమించుకోవాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు చెరకు మల్లి కుటుంబరావు మండల కార్యదర్శి యర్రమల మాధవరెడ్డి, మండల నాయకులు ఖాసిం బేగ్, రోషన్ బేగ్, వడ్లమూడి మధు యనమద్ది రామకృష్ణ, ఎస్ కె అఫ్జల్, రవి ,నరసింహరావు, తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ వ్యాఖ్యలకు బీఆర్ఎస్ శ్రేణులు నిరసన

- బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం



కొణిజర్ల, మార్చి 12 (మనం న్యూస్): ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మీద బండి సంజయ్ వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు, వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ ఆదేశాలతో ఆదివారం కొణిజర్ల మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన బండి సంజయ్ డౌన్ అంటూ నినదించి నిరసన తెలిపి అనంతరం బండి సంజయ్ యొక్క దిష్టిబొమ్మ దహనం చేసినారు. ఈ కార్యక్రమంలో కొణిజర్ల మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస్ రావు, సుడా డైరెక్టర్ బండారు కృష్ణ,జిల్లా బిఆర్ఎస్ నాయకులు పోట్ల శ్రీనివాసరావు,బోడ పోతుల బాబు, దొడ్డపినేని రామారావు, మండల ఎస్టీ సెల్ కార్యదర్శి భూక్యా నరసింహ నాయక్, బుర్ర ప్రసాద్,పొట్లపల్లి జిడ్డయ్య, దావా విజయ్,కుమార్ కొచ్చర్ల బిక్షం, రాయల నాగేశ్వరరావు, రాంబాబు,ఎస్ కే సొందు,సతీష్,జగన్ లకావత్ దేవేందర్ భానోతు నరసింహారావు, గాలిబు,నరసింహారావు,వీరన్న, బానోతు రవి,అలవాల గోపి బొల్లిపోగు వెంకటి, వినోద్,దావా నరసింహ, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్ష,కార్యదర్శులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు ఉన్నారు.

## సీసీ రోడ్లను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు



పినపాక, మార్చి 12 (మనం న్యూస్): పినపాక మండలం జానంపేట గ్రామపంచాయతీలో పరిధిలోని గణేష్ కాలనీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు ఎంఎన్ఆర్ఇజిఎస్ సిసి రోడ్ లను తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల సంఘం ప్రధాన కార్యదర్శి, జానంపేట సర్పంచ్ బాడిశ మహేష్, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ రవి శేఖర్ వర్మ , ఆత్మ కమిటీ చైర్మన్ పటేల్ భద్రయ్య ఎంపీటీసీ పోలిశెట్టి హరీష్ ప్రారంభించారు. మారుమూల గ్రామాలకు సైతం సీసీ రోడ్లను ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాయల సత్యనారాయణ , పీఏసిఎస్ డైరెక్టర్ పటేల్ కామేశ్వరరావు , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాగిరాజు వీరభద్రరాజు (బుల్లిబాబు) , గాండ్ల అశోక్ , సింహాద్రి చిన్న సత్యం, పూనెం భాస్కర్ , బుల్లి వెంకన్న , ఎనిక రాము, కబ్బాక సతీష్, తాటి రాము, బాలకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## నాయుడు చెన్నారావును పరామర్శించిన కూరపాటి

దమ్మపేట, మార్చి 12 (మనం న్యూస్): అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నాయుడు చెన్నారావు గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో చికిత్స పొందుతున్నాడు. ఆదివారం దమ్మపేటలోని వారి ఇంటి వద్ద పరామర్శించిన పార్లమెంట్ అబ్జర్వర్ కూరపాటి వెంకటేశ్వర్లు. ఆయన వెంట అశ్వరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం కోఆర్డినేటర్ కట్రం స్వామి దొర పార్లమెంటు నాయకులు సీతయ్య మండల కోఆర్డినేటర్ ఎస్ కే వలీ భాష సత్తుపల్లి బొంతు శ్రీనివాసరావు పాకాల పాటి సీతారాం పాల్గొన్నారు.

# పోలింగ్ విధులకు నియమించబడిన అధికారులు, సిబ్బంది ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదు

**- జిల్లాలో 15 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు**

**- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రవి నాయక్**

మహబూబ్‌నగర్, మార్చి 12, మనం న్యూస్: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ విధులకు నియమించబడిన అధికారులు, సిబ్బంది ఎలాంటి పొరపాట్ల కు తావివ్వకుండా పోలింగ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రవి నాయక్ ఆదేశించారు. ఆదివారం అయన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ నిర్వహణకు నియమించబడిన ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బంది, సూక్ష్మ పరిశీలకులు, పోలీస్ తదితర అధికారులకు తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు.ఎప్పటికప్పుడు వివిధ ఎన్నికలు నిర్వహిస్తున్నప్పటికీ ఏ ఎన్నికలకు ఆ ఎన్నికలలో ప్రత్యేకత ఉంటుందని, అందువల్ల ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా అన్ని అంశాల పట్ల పూర్తి జాగ్రత్త తీసుకోవాలని అన్నారు. సకాలంలో పోలింగ్‌ను ప్రారంభించాలని ,పోలింగ్ నిర్వహణలో ఆయా పోలింగ్ కేంద్రాలకు నియమించబడిన మొత్తం బృందం బాధ్యత వహించాల్సి ఉంటుందని, అదే సమయంలో ఎవరి విధులు వారు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ విషయమై ఇదివరకే శిక్షణ ఇవ్వడమే కాకుండా, హ్యాండ్ బుక్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సామాగ్రి పూర్తిగా భద్రంగా ఉండేలా చూసుకోవాలని, పోలింగ్ నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఆదివారమే పూర్తి చేసుకోవాలని, పోలింగ్ సకాలంలో ప్రారంభం కావాలని, అంతేకాక పోలింగ్ ముగిసే వరకు మొత్తం టీమ్ అక్కడే ఉండి సరైన విధంగా ఎన్నికల సామాగ్రిని సీల్ చేయడం, ఆ తర్వాత హైదరాబాద్లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రంలో అప్పగించాలని ఆదేశించారు. ఎక్కడ చిన్న పొరపాటు జరగవద్దని, ఎవరైనా ఎన్నికల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎన్నికల నిబంధన మేరకు తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. రెవెన్యూ, స్థానిక సంస్థల అదనపుకలెక్టర్ కె.సీతారామారావు మాట్లాడుతూ ఎన్నికల పోలింగ్ అధికారులు, సిబ్బంది పోలింగ్ కేంద్రంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. అదనపు ఎస్పి రాములు మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు గాను విస్తృతమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, 5 రూట్లుగా విభజించినట్లు ఆయన వెల్లడించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో







మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, జిల్లాలో 15 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని,ఇవన్నీ మండల కేంద్రాల్లోనే ఉన్నాయని, మొత్తం 3461 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారాణి ఇందులో 1881 మంది పురుషులు, 1580 మంది మహిళ ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. డి.ఎస్.పి మహేష్, ఎమ్మెల్సీ ఎన్నికల నోడల్ అధికారులు ,తాసిల్దార్లు, పిఒ,ఏ పి ఓ లు, సిబ్బంది ఉన్నారు.

# ఖబడ్దార్ బండి సంజయ్

**ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడు... మహిళా లోకం అసహ్యించుకుంటుంది**

**- కవితపై అనుచిత వ్యాఖ్యల పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన వైరా ఎమ్మెల్యే**

**- 'బండి' పాడి మోస్తూ నిరసన.. రాస్తారోకో .. దిష్టిబొమ్మ దగ్ధం**



వైరా, మార్చి 12 (మనం న్యూస్) : ఎమ్మెల్సీ కవితపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా వైరాలో ఆదివారం నిరసన సెగ వెల్లువెత్తింది.. వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ ఆధ్వర్యంలో వైరా క్యాంపు కార్యాలయం నుంచి బండి సంజయ్ దిష్టిబొమ్మను ప్రదర్శనగాఖబర్దార్ బండి సంజయ్... డాం డాం బండి సంజయ్ కవితమ్మకు క్షమాపణ చెప్పాలి అంటూ కార్యకర్తలు నాయకులు హోరెత్తిన నినాదాలు చేస్తూ శవయాత్ర నిర్వహించారు రింగ్ రోడ్డు వద్దకు చేరుకున్న బండి సంజయ్ దిష్టిబొమ్మను టిఆర్ఎస్ మహిళా ప్రతినిధులు ప్రజా ప్రతినిధులు చెప్పులతో కొట్టి తమ నాయకురాలు పై వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.అనంతరం బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో ఉండి మహిళలంటే గౌరవం లేకుండా వ్యవహరించిన తీరు తో యావత్ దేశం ఖండిస్తున్నదన్నారు . ప్రపంచమంతా మహిళల దినోత్సవం జరుపుకుంటున్న వేళ ఒక తెలుగింటి ఆడబిడ్డ గౌరవప్రదమైన పదవిలో ఉన్న వ్యక్తి ని తన నోటికి ఇష్టం వచ్చినట్లు అహంకారపూరితంగా మాట్లాడినటువంటి బండి సంజయ్ రాబోయే రోజులలో ఇలాగే ప్రవర్తిస్తే ఇంతకంటే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. బండి సంజయ్ ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు లేకుంటే ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని ఆయన హెచ్చరించారు రాబోయే రోజులలో ఇలా పిచ్చోడిలాగా ప్రవర్తిస్తే ఇంతకంటే మహిళల చేతిలో భంగపాటు తప్పదని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బీడే కే రత్నం, మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు ,జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, జడ్పి కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్ మహమ్మద్ ,పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి ,పట్టణ నాయకులు పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ మోటపోతుల సురేష్, వైరా రైతు సమన్వయ సమితి కన్వీనర్ రవీందర్ రెడ్డి , జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్ట కృష్ణ అర్జునరావు,జిల్లా నాయకులు పసుపులేటి మోహన్రావు, మచ్చ బుజ్జి, డాక్టర్ కాపా మురళీకృష్ణ, సీనియర్ నాయకులు అండ్ కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య ,సీనియర్ నాయకులు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు, కౌన్సిలర్స్ మాదినేని సునీత ,కర్నాటి నందిని ఎదునూరి పద్మజ ,దారెల్లి పవిత్ర కుమారి, ఇమ్మడి రామారావు, తడికమల్లి నాగేశ్వరరావు,మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు షేక్ బీభ సాహెబ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు పట్టణ నాయకులు కర్నాటి హనుమంతరావు ,ఎదునూరు శ్రీను మరికంటి శివ, సూర్యదేవర శ్రీధర్, హనుమంతురావు , మండల యువజన విభాగం అధ్యక్షులు నాగరాజు,వేముల రవి ,చాపల సురేష్, యువజన నాయకులు చల్లా సతీష్ ,మణిదీప్, సర్పంచులు సాధం రామారావు ,బుద్దా సురేష్, ఉపసర్పంచ్ సత్యానంద్, కంచర్ల నాగేశ్వరరావు ,దాసరి శ్రీను ,గంజి ప్రసాద్,నాగటి సైదులు చిన్ని, ప్రసాద్, ముత్తయ్య,లక్ష్మయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# అందరివాడు అన్వరుడు

**సామాజిక కార్యకర్త, అయాన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు**

**అయాన్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్, మొహమ్మద్ అన్వర్**

**యువత ను సన్మార్గములో పెట్టడమే ఆయాన్ ఫౌండేషన్ లక్ష్యం**

**అన్యాయాన్ని ఎదురించడమే ''ఆయాన్'' టార్గెట్**

**దేశానికి యువతే వెన్నముక... రాష్ట్రాలలో పలు కౌన్సిలింగ్ సెంటర్స్**

**అన్వర్ సేవలను గుర్తించి అవార్డు అందజేసిన ఆల్ ఇండియా మైనారిటీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్**





ఎన్జీఓస్ కాలనీ, మార్చి 12, మనం న్యూస్ : తెలంగాణ ఆల్ ఇండియా మైనారిటీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా సామాజిక సేవ యూత్ ఎంపవర్మెంట్ మహిళా సాధికారిక తదితర సమాజ సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నందుకుగాను, సామాజిక కార్యకర్త, అయాన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, అయాన్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్, మొహమ్మద్ అన్వర్ ను ఘనంగా సన్మానించి అవార్డు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ ఈ సందర్భంగా అన్వర్ సేవలను గుర్తించి ఆల్ ఇండియా మైనారిటీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ ఈ అవార్డును ఇవ్వడము గర్వకారణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి ఎంప్లాయిస్, ఎంప్లాయిస్ అసోసియేషన్ పురుష, మహిళా విభాగాల ప్రతినిధులు గెజిటెట్, నాన్ గెజిటెడ్ ఉద్యోగ ఎంప్లాయిస్ హాజరయ్యారు.'

## రూ. 2 కోట్ల 40 లక్షల సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన వైరా ఎమ్మెల్యే



కొత్తగూడెం/జూలూరుపాడు, మార్చి 12 (మనం ప్రతినిధి) : జూలూరుపాడు మండలం కొత్తూరు గ్రామపంచాయతీ నందు జంక్షన్ నుండి రాజారావుపేట వెళ్లే సీసీ రహదారిని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ కృషితో 1.40 కోట్లు వ్యయంతో నిర్మించనున్న రహదారి శిలాఫలకాన్ని ఆవిష్కరించి శంకుస్థాపన చేశారు. మండల పరిధిలోని మాచినేని పేట తండా నుండి సీసీ రహదారి 1 కోటి రూపాయల వ్యయంతో మంజూరైన రోడ్డుకు శిలాఫలకాన్ని ఆవిష్కరించి శంకుస్థాపన చేశారు. మొత్తం రోడ్లురెండు కోట్ల నలబై లక్షలు రూపాయలు విలువ గల రహదారి పనులకు శంకుస్థాపన చేసారు. జూలూరుపాడు మండలంలో మొత్తం 16 సీఎంఆర్ఎఫ్ చెక్కులు 5లక్షల 31వేల రూపాయల విలువైన చెక్కులను లబ్ధిదారులకు వైరా నియోజకవర్గ శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ అందజేసారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు ఎంపీపీ లావుడియా సోనీ, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పొన్నెకంటి సతీష్, కార్యదర్శి నున్న రంగారావు, నాయకులు లకావత్ గిరిబాబు, మండల నాయకులు, సర్పంచులు ఎంపీటీసీలు,ప్రజా ప్రతినిధులు,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు,గ్రామ పెద్దలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇల్లందును రెవిన్యూ డివిజన్‌గా.. కొమరారం, బోడులను మండలాలుగా ప్రకటించాలి

**సంఘీభావం తెలిపిన సీపీఎం తెలుగుదేశం పార్టీ నాయకులతో పాటు**

**పొంగులేటి వర్గీయులు, జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య**

ఇల్లందు, మార్చి 12 (మనం న్యూస్) : సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం 9వ రోజు పాదయాత్ర కొమరారం నుండి ఇల్లందు చెరువు కట్ట మీదుగా అంబాజర్ కూడలి నుండి పాత బస్ స్టాండ్ వరకు నిర్వహించారు. పాదయాత్ర ముగింపు సందర్భంగా వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యవర్గ సభ్యులు ఆవునూరి మధు. పొంగులేటి వర్గీయులు జిల్లా జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య. ఇల్లందు సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకులు నాగేశ్వరరావు. గుండాల ఎంపీపీ ముక్తిసత్యం. వి.మతిలాల్. కొమరారం మండల సాధన కమిటీ నాయకులు లాయర్ సత్యనారాయణ. యదలపల్లి సత్యం. లు మాట్లాడుతూ కొమరారం బోడు మండలాలు ఇల్లందు రెవిన్యూ డివిజన్ సాధన కోసం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మార్చి 4వ తేదీన ప్రారంభమైన పాదయాత్ర నేటికీ 9 రోజులు అవుతుంది. . ఆదివాసి గూడెలు తండాలు ఎక్కువగా ఉన్నయని కోమరారం బోడు మండలాలు ఇల్లందు రెవిన్యూ డివిజన్ ప్రకటించెంత వరకు పోరాటాలు చేస్తామని తక్కువ విస్తీర్ణం తక్కువ జనాభా కలిగిన జిల్లాలో మండలాలుగా గుర్తించారని అన్ని కలిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొమరారాం బోడు మండలాలుగా ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించకపోతే ప్రజా ఉద్యమాలు తప్పవని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మండల సాధన పాదయాత్ర కు న్యూడెమోక్రసీ జిల్లా నాయకులతోపాటు సి.పి.ఎం పార్టీ నాయకులు ఎస్.కే నభి. తెలుగుదేశం పార్టీ నాయకులు ముద్రగడ వంశీ, నాయకులు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఇల్లందు మండల కార్యదర్శి.పొడుగునరసింహారావు,పోచారం సర్పంచ్ శ్రీను, పోలారం సర్పంచ్ సరోజిని, కొమరారమ్ సర్పంచ్ నాలి కృష్ణవేణి, బోయితండ సర్పంచ్ సంతు, మణిక్యారం సర్పంచ్ మోకాళ్ళ కృష్ణ, పి, డి, ఎస్, యు జిల్ల ప్రధాన కార్యదర్శి ఇర్ప రాజేష్ అరుణోదయ జిల్ల అధ్యక్ష కర్యదర్షులు కోడి శ్రీరాములు, చిరంజీవి మంగ్య, మంగీలాల్, నరసింహారావు హర్జ్యా, మాలు, జోగా క్రిష్ణ, జరపల రాంబాబు, లక్ష్మణ్, రాంసింగ్, పొంగులేటి వర్గీయులు సర్పంచులు, ఎం పి టి సి లు తదితరులు పాల్గొన్నారు.

మండలాల డివిజన్‌ల సాధన కొరకు ఏర్పాటుచేసిన పాదయాత్రకు సంఘీభావం తెలిపిన జెడ్పీ చైర్మన్ కోరం.సీ. పీ.ఐ (ఎం ఎల్) : న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు ఆధ్వర్యంలో కొమరారం, బోడు లను మండల కేంద్రాలుగా ప్రకటించాలని గత తొమ్మిది రోజులుగా చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా నేడు కొమరారం నుంచి ఇల్లందు పట్టణం వరకు నిర్వహించిన పాదయాత్రకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్. కోరం కనకయ్య. కార్యాక్రమాన్ని ఉద్దేశించి జెడ్పీ చైర్మన్ గారు ప్రసంగిస్తూ, కొమరారం,బోడు లను మండల కేంద్రాలుగా తక్షణమే ఏర్పాట్లు చేయాలని,ఎనబై శాతానికి పైగా ఉన్న ఆదివాసీ గిరిజన ప్రజలు ఎక్కువగా వ్యసాయ రంగంపై ఆధారపడటం చిన్న, చిన్న పనులకు సైతం సుమారు ఇరవై కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి మండల కేంద్రాలకు ప్రయాణం చేయటం వలన సమయపాలన, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నూతన




మండల కేంద్రాలలో పాటు ఇల్లందు ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించెంత వరకు చేపట్టనున్న కార్యాచరణకు పూర్తిస్థాయిలో తమ మద్దతుతో పాటుగా సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు..ఈకార్యాక్రమంలో వారివెంట సర్పంచులు పాయం స్వాతి,కల్తీ పద్మ, తాటి చుక్కమ్మ, చాట్ల భాగ్యమ్మ, ఎంపీటీసీలు మండల రాము, నాయకులు మడుగు సాంబమూర్తి,బోళ్ళ సూర్యం, తాటి బిక్షం,సువర్ణపాక సత్యనారాయణ,మూతి కృష్ణ,ఐలయ్య,ఆముదాల ప్రసాద్,రావూరి సతీష్,మైమూధ్,ప్రసన్న కుమార్ యాదవ్,శివ, అజ్జూ, అని పూనం సింఘ్,మన్ సింగ్, పీ.కే వెంకన్న,సన్నాయిల సరస్వతి,కొండపల్లి మధారమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్ఫోర్స్ అధ్యాపన్



కరీంనగర్, మార్చి 12 (మనం న్యూస్): స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టినిటాట్స్ పాఠశాలలో ఆదివారం అధ్యాపన్ పేరిట వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ కలెక్టర్ ఆర్వి.కర్ణన్, జడ్పీ సిఇవో ప్రియాంక, అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన 'వి షాల్లో కమ్', 'తెల్లతెల్ల వారిగా, కురగాయాలు.... కురగాయాలు'. 'అమ్మ నాన్న...ఓ చెల్లి' నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పలువురు విద్యార్థులు ఆలపించినటువంటి గేయాలు, నాటికలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వార్షిక ప్రణాళికలో భాగంగా అద్భుతంగా రాణించిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ చిత్రపటానికి పాలాభిషేకం



కరీంనగర్, మార్చి 12 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌక్‌లో బిజెపి ఆధ్వర్యంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ చిత్రపటానికి ఆదివారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత లిక్కర్ దందా, ఈడీ కేసుల నుంచి దృష్టిని మరల్చడానికి ప్రగతి భవన్ డైరెక్షన్‌లో బిఆర్ఎస్ పార్టీ చిల్లర, పనికిమాలిన రాజకీయం చేస్తుందని విమర్శించారు. ప్రత్యేక తెలంగాణను సాధించుకోవడంలో తెలంగాణ భాష యాస పాత్ర , ప్రాధాన్యత మరిచి, కన్నతల్లిలాంటి సొంత భాషనే మర్చిపోయేంత అహంకారంతో కెసిఆర్ కుటుంబం, బిఆర్ఎస్ శ్రేణులు వ్యవహరిస్తున్నాయన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ తెలంగాణ యాసలో మాట్లాడిన భాషను వక్రీకరించిన బిఆర్ఎస్ శ్రేణులు, మహిళా జాతినే అవమానించినట్టు చిత్రీకరిస్తూ ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం సిగ్గుచేటని మండిపడ్డారు. రాష్ట్ర గవర్నర్ పైనే అనుచిత వ్యాఖ్యలు, అధికార పార్టీ సర్పంచి విషయంలో అసభ్యకరంగా ప్రవర్తించే విధంగా బిఆర్ఎస్ పార్టీ ఉండి, సహజంగా మాట్లాడే వ్యాఖ్యలను భూతద్దంలో చూపిస్తూ పనికిమాలిన రాజకీయం చేస్తుందన్నారు. రాష్ట్రంలో గ్రామం నుంచి హైదరాబాదు లాంటి మహానగరం వరకు ప్రతిరోజు మహిళలపై వేధింపులు కొనసాగుతూనే ఉన్నాయని. అనేక సంఘటనలు జరుగుతూనే ఉన్న బిఆర్ఎస్ ఏనాడు స్పందించలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కూతురే ఈడి విచారణ ఎదుర్కోవడం తమ పార్టీ పరువు పోతుందని తెలిసి విషయాన్ని పక్కదారి పట్టించడానికి మీడియా అటెన్షన్ డైవర్ట్ చేయడానికి కెసిఆర్ ప్రభుత్వం రాజకీయ నాటకాలు ప్రదర్శించిందని ఎద్దేవా చేశారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు హత్యలు లైంగిక వేధింపులు , మహిళా రిజర్వేషన్ బిల్లు లు ఇన్నేళ్లకు బిఆర్ఎస్ పార్టీకి, ఎమ్మెల్సీ కవితకు గుర్తుకు వచ్చాయా ? అని ప్రశ్నించారు. లిక్కర్ దందాలలో ఇరుక్కుపోయిన కుమార్తె ,ఎమ్మెల్సీ కవిత ను రక్షించడానికి కెసిఆర్ పడరాని పాట్లు పడుతున్నారని, ఆయన కుటుంబ సమస్యను తెలంగాణ సమాజంపై రుద్దడానికి శతవిధాల ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. కెసిఆర్ కుట్రలు, కుతంత్రాలను , బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ పై చేస్తున్న అనవసర రాద్ధాంతాన్ని గ్రహించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరిటాల శివరామయ్య, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు కళ్లెం వాజ్జీవరెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ , బిజెపి మీడియా కన్వీనర్ కటకంలోకేష్, జాడి బాల్ రెడ్డి బిజెపి జిల్లా నాయకులు పుప్పాల రఘు, బండ రమణారెడ్డి, నాంపల్లి శ్రీనివాస్, నరహరి లక్ష్మారెడ్డి, మామిడాల చైతన్య రమేష్, వరాల జ్యోతి, సుధాకర్ పటేల్ ,మంతెన కిరణ్, తణుకు సాయి, అక్షయ్, రాము, హరి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా గుడ్ మార్నింగ్ పాలేరు

**- కాలనీలకు ఎమ్మెల్యే రాకతో ప్రజల నుంచి లభించిన విశేష స్పందన**



ఖమ్మం రూరల్, మార్చి 12 (మనం న్యూస్) : ఖమ్మం రూరల్ మండలం పెద్దతండ ఎదులపురం పంచాయతీలోని ఆదిత్య టౌన్ షిప్ సూర్యనగర్, కార్తికేయ టౌన్ షిప్ సాయినగర్ కరుణగిరి లలో 'గుడ్ మార్నింగ్ పాలేరు'కార్యక్రమంలో భాగంగా ఆదివారం పర్యటించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ఎజెండాగా వారితో మమేకమవుతూ ముందుకు సాగారు. ప్రజలు తెలిపిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వెళ్తూ అక్కడికక్కడే పరిష్కారం మార్గాలను సూచించారు. ఇప్పటికే ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే ఎమ్మెల్యే కందాల చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి విశేష స్పందన లభించింది . ఈ సందర్భంగా రెండు ఇండ్లలో ఏర్పాటు చేసిన ఆత్మీయ పలకరింపులో కాలనీ ప్రజలతో ఎమ్మెల్యే ముచ్చటించారు. అభివృద్ధి చెందిన యూరప్ కంట్రీస్ లో నైనా సరే అక్కడి ప్రభుత్వాలు దశలవారీగా అభివృద్ధిని పనులను చేపడుతుంటాయన్నారు. ప్రజలు తనకు ఓట్లు వేసి గెలిపించారని వారి బాగోగులు చూసుకోవలసిన బాధ్యత నాపై ఉందన్నారు. నేను ఎన్నికల్లో ఓట్ల హడావుడి కోసం మీ దగ్గరకు రాలేదని నిధులు తీసుకువచ్చి మీకు విధులు చేయాలన్న సంకల్పంతోనే పిలవకపోయినా వచ్చాను అన్నారు . చిన్న చిన్న పనులు ఏమైనా ఉంటే వాటిని మీ సొసైటీ ద్వారా పరిష్కారం చేసుకోవాలన్నారు. అందులో నా భాగస్వామ్యం కావాలంటే తప్పకుండా నా వంతుగా సొంత డబ్బులను వెచ్చిస్తానన్నారు. ప్రజలకు సర్వీస్ చేయాలని దృఢ సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చానన్నారు. అధికారులు నిత్యం గ్రామాలలోని శివారు ప్రాంతాల వరకు తిరిగి పర్యవేక్షణ జరిపి ఏ ఒక్క సమస్య కూడా ఉండకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం ఉమా, జెడ్పిటిసి ఎండపల్లి వరప్రసాద్ ,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, సుడా డైరెక్టర్ గూడా సంజీవరెడ్డి, కన్వీనర్ అక్కినపల్లి వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు ముత్యం కృష్ణారావు, బానోత్ రెడ్యానాయక్ ,మట్ట వెంకటేశ్వర్లు ,కొప్పుల ఆంజనేయులు, రెడ్యా నాయక్ , బానోతు మోహన్, నారపాటి రమేష్ గరుడ రమేష్ కందాల యూత్ మేకల ఉదయ్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

హుస్నాబాద్, మార్చి 12, మనం న్యూస్‌: అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ అన్నారు. హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ మాట్లాడుతూ ఈ నెల 20 న మంత్రి కేటీఆర్ (రామన్న) పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు, బహిరంగ సభకు హాజరవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభను విజయవంతం చేసేందుకు బీఆర్ఎస్ కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను సోషల్ మీడియా ద్వారా కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. దేశంలో బీజేపికి ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ పార్టీనేని ఆయన కొనియాడారు. భారతదేశ అభివృద్ధి కోసం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసారన్నారు. అభివృద్ధి చేయలేని వారు కూడా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. వెనుకబడిన హుస్నాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ సర్కార్‌ది అన్నారు. రైతు బంధు, రైతు బీమా 24 గంటల కరెంటు, ఆసరా పెన్షన్ల ద్వారా సంక్షేమాన్ని అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు.



హుస్నాబాద్ నియోజకవర్గంలో 13 సబ్‌స్టేషన్లు మంజూరి చేయించుకోవడం జరిగిందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం విద్యాహబ్‌గా తీర్చిదిద్దుకు న్నామని ఆయన పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజక వర్గంలో 48 వేల ఆసరా పెన్షన్లు అందజేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచారన్నారు. ఒకవైపు అభివృద్ధి, మరొకవైపు సంక్షేమంతో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో భారతదేశంలో

ముందుంచా రని ఆయన కొనియాడారు. గౌరవెల్లి ప్రాజెక్టును సైతం పూర్తి చేసుకున్నామని త్వరలోనే సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జడ్పీచైర్మన్ సుధీర్ కుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస, ఆయా మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

# సిద్దిపేట

## దుకాణాల లైసెన్స్ ఫీజులు, ఇంటి పన్నులు ఆన్‌లైన్‌లో చెల్లించాలి

### - మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్

తొర్రూరు, మార్చి 12 (మనం న్యూస్): దుకాణా లైసెన్స్ ఫీజులు ఇంటి పన్నులు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్ అన్నారు. తొర్రూర్ లో ఉన్నటువంటి దుకాణ దారులు తమ లైసెన్స్ ఫీజులను మీ సేవ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని లేనియెడల దుకాణాలను సీజ్ చేయబడతాయని అన్నారు. అలాగే ఇంటి పన్నులు కూడా సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించగలరు. మా బిల్ కలెక్టర్ మీ ఇంటి ముందుకు వచ్చినప్పుడు అతనికి సహకరించి మీ ఇంటి పనులు ఆన్లైన్లో కట్టేయాలన్నారు. దుకాణ ఫీజులు కూడా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలన్నారు. లేనియెడల 25 రెట్లు జరిమానా విధించబడుతుందని అన్నారు.తమ లైసెన్సులను రెన్యువల్ విషయంలో ఏమైనా సమస్యలు ఉన్నచో మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించగలరని అన్నారు. హౌస్ పర్మిషన్ ఆన్లైన్లో అప్లై చేసిన తర్వాతనే నిర్మాణం చేపట్టాలని. ఫ్రంట్ సైడ్ 1.5 మీటర్స్ సెట్ బ్యాక్. చుట్టూ కూడా వన్ మీటర్ వదిలిపెట్టి నిర్మాణం చేసుకోవాలన్నారు.

## టీ స్టాల్ ప్రారంభించిన ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్ పంజా కల్పన



తొర్రూరు, మార్చి 12 (మనం న్యూస్): మహబూబా జిల్లా తొర్రూర్ మండలంలోని పాలకేంద్రంలో గల మిషన్ భగీరథ ఉపకేంద్రం వద్ద ఆదివారం నూతనముగా ఏర్పాటు చేసిన టీ స్టాల్ న్ని మరియు ఎగ్ ఫ్రైడ్ రైస్ షాప్ ను ప్రారంభోత్సవం చేసిన ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ పాలకుర్తి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పంజా కల్పన ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ చిరు వ్యాపారస్తులను సమాజాన్ని ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని పిలుపునిస్తూ చిరు వ్యాపారస్తులు ఆత్మ విశ్వాసంతో ముందుకెళ్లాలని సూచిస్తూ వ్యాపారంలో వస్తున్న వడిదుడుకులను అధిగమించి ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ జలీల్, షాప్ యజమాని బంధు కొమురయ్య, జర్నలిస్టు ప్రతినిధులు మహ్మద్ అమీర్, రాజేందర్ నాయక్, పెందోట కిషన్ రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిట్టిమల్ల మహేష్, సామాజిక కార్యకర్తలు వడ్లకొండ యాకన్న, వీరస్వామి,మహమ్మద్ కరీం మరియు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## దశ దినకర్మకు హాజరైన ఎమ్మెల్యే రెడ్యానాయక్



కురవి, మార్చి 12 (మనం న్యూస్): కురవి మండలం నేరడ గ్రామానికి చెందిన జాతీయ కబడ్డీ క్రీడాకారుడు తుడుం ప్రశాంత్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు మరణించారు.ఈ రోజు వారి దశ దిన కర్మలకు డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ హాజరు అయి వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జురి పిచ్చిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట లాలయ్య,కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, ఆలయ మాజీ చైర్మన్ బాదావత్ రాజునాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మల్లెపాక మధు,ఉప సర్పంచ్ మామిడాల హేమంత్,మండల ఉపాధ్యక్షుడు నీలం నాగరాజు,మాజీ ఎంపీటీసీ కడియం సత్యం, బీఆర్ఎస్ కురవి మండల యూత్ అధ్యక్షుడు బాణోత్ రమేష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన శ్రీశైలం, యూత్ మండల నాయకులు బాణోత్ గణేష్,బీఆర్ఎస్ నాయకులు భద్రయ్య, మంద కృష్ణ, ఇరుగు నాగరాజు,విద్యార్థి ఉద్యమ నాయకులు పోలేపాక వెంకన్న,కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు స్కైలాబాబు, బీఆర్ఎస్ నాయకులు జక్కుల లింగన్న,సైదులు ఉన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే రెడ్యానాయక్

కురవి, మార్చి 12 (మనం న్యూస్): నేడు కురవి మండలం నేరడ ఎలుక చెట్టు తండా గ్రామ పంచాయతీ భద్రు తండా వాస్తవ్యులు భూక్యా సామ్యా -రంగి గార్ల కుమార్తె జమున -చందు ల వివాహ వేడుకకు హాజరై వారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చి రెడ్డి,బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తోట లాలయ్య, సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి,బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్,ఆలయ కమిటీ ఛైర్మన్ రాజు నాయక్,బి సి సెల్ కురవి మండల అధ్యక్షులు పెద్ద బోయిన శ్రీశైలం యాదవ్,బి ఆర్ ఎస్ యూత్ కురవి మండల అధ్యక్షులు బానోత్ రమేష్, బి ఆర్ ఎస్ వి నియోజకవర్గ నాయకులు బానోత్ గణేష్ మల్లెపాక మధు, ఉపసర్పంచ్ హేమంత్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నీలం నాగరాజు అమ్రిబాయి సర్పంచ్ , పార్టీ అధ్యక్షులు రమేష్ గుగులోత్ వీరన్న, రాజు,బానోత్ వీరన్న,మల్సూర్, భూక్యా భాస్కర్,బానోత్ ఉపేందర్, నరేష్,మాళోత్ శంకర్, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు..

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని దిష్టిబొమ్మ దహనం

తొర్రూరు, మార్చి 12 (మనం న్యూస్): తొర్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్దకు బీఆర్ఎస్ పార్టీ మహిళ నాయకురాల్లు కార్యకర్తలు ఊరేగింపుగా వెళ్లి బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండి సంజయ్ కెసిఆర్ కూతురు కవిత పై అనుచిత వాక్యలు చేసిన దానికి నిరసనగా మహిళల పట్ల బీజేపీ నాయకులు ప్రవర్తిస్తున్న తీరును వారు వ్యతిరేకించారు. వారికి రాబోయే ఎన్నికలలో మహిళలు బుద్ధి చెబుతారని అన్నారు తొర్రూర్ మండల మరియు పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలు పాల్గొని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ ఏఎంసీ చైర్మన్ పసుమర్తి శాంత ,తొర్రూర్ మండల మరియు పట్టణ మహిళా అధ్యక్షురాల్లు ఎస్కే రేష్మ ,గూగుల యశోద, మున్సిపల్ కౌన్సిలర్లు తూర్పాటి సంగీత ,కర్నే నాగజ్యోతి, సర్పంచ్ బానోత్ యాకమ్మ, ఎంపీటీసీ పల్లె దేవమ్మ మాడుగుల పూలమ్మ లతోపాటు తొర్రూర్ మండల మరియు పట్టణ పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, బిందు శ్రీనివాస్ ,ఎంపీపీ అంజయ్య ,జడ్పిటిసి జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్ మున్సిపల్ చైర్మన్ మంగళపెల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్ కో ఆప్షన్ సభ్యులు, ఎస్.కె అంకుస్,కౌన్సిలర్ గుగులోతు శంకర్, గజానంద్ నాగరాజు, తుర్పటి రవి పేర్ల జంపా , రాయిశెట్టి వెంకన్న ,ముద్దసాని సురేష్ ,రాయిషెట్టి ఉపేందర్ ,గుండాల రంజిత్ ,వేల్పు కొండ రమేష్ ,రామ్మూర్తి డివిజన్ పార్టీ అధ్యక్షులు కార్యదర్శి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తని పరామర్శించిన మహబూబాబాద్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చి రెడ్డి

కురవి, మార్చి 12 (మనం న్యూస్): కురవి మండలం కొత్తూరు సి ( గుజిలి తండా) వాసి జాటోత్ దేవేందర్ గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు గాయపడగా వారిని పరామర్శించి ఆరోగ్య స్థితి గతులను తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.కొత్తూరు సి సర్పంచ్ యానాల గంగాధర్ రెడ్డి,బి సి సెల్ కురవి మండల అధ్యక్షులు పెద్ద బోయిన శ్రీశైలం యాదవ్, జాటోత్ రాందాస్, ధారావత్ బాలు, రాందాస్,సామి,యానాల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

### - శాసనసభ్యులు డి ఎస్ రెడ్యానాయక్

కురవి, మార్చి 12 (మనం న్యూస్): నేడు ఉగ్గంపల్లి లో సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను వారి చేతుల మీదుగా లబ్దిదారులకు అందచేశారు..ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చి రెడ్డి ,బి ఆర్ ఎస్ కురవి మండల అధ్యక్షులు తోట లాలయ్య ,బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్ ఆలయ కమిటీ ఛైర్మన్ రాజు నాయక్,, కొత్తూరు సి సర్పంచ్ యానాల గంగాధర్ రెడ్డి, సీనియర్ నాయకులు గాడిపల్లి రాములు,మాజీ వైస్ ఎంపిపి పెద్ది వెంకన్న, రైతు సమన్వయ సమితి మోదుగుల గూడెం గ్రామ కో ఆర్డినేటర్ నాయిని దేవేందర్ రెడ్డి , బి సి సెల్ కురవి మండల అధ్యక్షులు పెద్ద బోయిన శ్రీశైలం యాదవ్,రైతు సమన్వయ సమితి కురవి గ్రామ కో ఆర్డినేటర్ బెడద వీరన్న, సీనియర్ నాయకులు బండారి రమేష్, యూత్ నాయకులు దుడ్డెల వినోద్ కందిపాటి వెంకన్న, కందికొండ గ్రామ పార్టీ అధ్యక్షులు కొల్లూరి సురేష్ ,అయిలి వీరేందర్ ,బుడిగె మధు తదితరులు పాల్గొన్నారు.

## 'బండి'పై గుర్రు



పెద్దవంగర, మార్చి 12 (మనం న్యూస్): రాష్ట్రంలో సంచలనం రేపిన రాష్ట్ర బిజెపి చీఫ్ బండి సంజయ్ వ్యాఖ్యలకు రాష్ట్ర బిఆర్ఎస్ మహిళలు బండిపై కేసు నమోదు చేయాలని వెంటనే క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు, ఆదివారం రోజున మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద బండి సంజయ్ చేసిన వాక్యాలను వెనక్కు తీసుకోవాలని ధర్నా చేస్తూ ఆయన దిష్టిబొమ్మను కలబెడుతూ, మహిళలపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఈదురు ఐలయ్య డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ అసభ్య పదజాల ంతో మాట్లాడిన బండి సంజయ్ ని మహిళలు రాష్ట్రం నుంచి తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డా యని, ఇది బిజెపి నాయకుల తీరు ప్రజాస్వామ్య వ్యవస్థకు సిగ్గుచేటని వ్యంగ్యాస్త్రాలను సంధిం చారు, ఇలాంటి మాటలు మరోసారి మాట్లాడితే సహించవమని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, మాజీ ఎఫ్ఎసిఎస్ వైస్ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్, మండల నాయకులు సలిదండి సుధాకర్, మహిళా సెల్ అధ్యక్షురాలు బొమ్మినేని రజిత, బొమ్మకల్లు గ్రామ పార్టీ అధ్యక్షులు రెడ్డబోయిన గంగాధర్, పాక్స్ డైరెక్టర్ అనపురం రవి, సుంకరి అంజయ్య, జాటోత్ వెంకన్న, ఎర్రసాని సమ్మయ్య, ఏదునూరి యాకయ్య, నిమ్మల శ్రీనివాస్, కూకట్ల యాకన్న, భూక్య శ్రీనివాస్, సునీత, పద్మ తుప్పతూరి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## నీళ్లు, కరెంటు లేక డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలోని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు

కురవి, మార్చి 12 (మనం న్యూస్): డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేసి ఏడాది అయిపోయిన ఇప్పటివరకు కరెంటు నీళ్ల లేకుండా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న పాలకుల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించడానికి సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. కొరివి మండల కేంద్రానికి కూతవేటు దూరంలో 30 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సిపిఐ బృందం పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడగా చెరువు లోతట్టు ప్రాంతంలో ఇండ్లను నిర్మించడం ,అవి నిర్మించిన రెండు సంవత్సరాలకు లబ్ధిదారులకు ఇవ్వటం ,ఇచ్చి సంవత్సరం అయినప్పటికీ కరెంటు, నీళ్ల సరఫరా చేయకపోవడం వల్ల మేము తీవ్రమైనటువంటి ఇబ్బందులకు



గురవుతున్నామని పాములు, తేళ్ల ,దోమలతో చీకట్లో బతుకులు వెల్లదిస్తున్నామని మేము ఎవరికీ చెప్పినా పట్టించుకోవడంలేదని ఇంటికి పదివేల రూపాయలు ఇస్తేనే కరెంటు ట్రాన్స్ఫార్మర్ వస్తుందని మేము నిరుపేదలం కాబట్టి అంత ఇచ్చుకోలేమని వారు తమ గోడును వినిపించారు ,ఈ సందర్భంగా నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఒక్కొక్క డబుల్ బెడ్ రూమ్ ఇంటిని రెండు కుటుంబాలకు కేటాయించడం విచిత్రంగా ఉందని మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న డబుల్ బెడ్ రూములు కనీస వసతులు లేకుండా ఇంత దీనావస్థలో ఉండడం పాలకుల అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని ఇప్పటికైనా పాలకులు అధికారులు స్పందించి వారికి కరెంటు నీటి సరఫరా తక్షణమే చేయించాలని లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్ లబ్ధిదారుల లబ్ధిదారులు పాల్గొన్నారు

## ప్రమాద భీమా చెక్కులు పంపిణీ చేసిన మంత్రి ఎర్రబెల్లి

తొర్రూరు, మార్చి 12 (మనం న్యూస్): పార్టీ సభ్యత్వం కలిగి గత ఏడాది వివిధ కారణాల వల్ల ప్రమాదంలో మరణించిన తొర్రూరు మండలం కేంద్రానికి చెందిన 1,మంగలపెల్లి రవి , 2,చికటాయ పాలెం గ్రామానికి చెందిన వెల్పుగొండ బుచ్చి వీరయ్య ల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ: 2 లక్ష రూపాయల చెక్కులను రాష్ట్ర మంత్రి శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళ పెల్లి శ్రీనివాస్, ఎంపిపి అంజయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ రామ చంద్రయ్య, బిందు శ్రీనివాస్ మాజీ ఎంపిపి గంపల శంకర్, మండల కో ఆప్షన్ అంకూస్, పార్టీ నేతలు బూర్గుల వెంకన్న, వేల్పుగొండ వెంకట సోములు, తండ వెంకటయ్య రాయి శెట్టి



ఉపేందర్ , తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి

- కాంగ్రెస్, బీజేపి తీరును ఎండగట్టాలి
- వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలి
- పార్టీ శ్రేణుల్లో పెరిగిన జోష్
- కండువా కప్పి స్వాగతం పలికిన ఎమ్మెల్యే సతీశ్

హుస్నాబాద్,మార్చి 12, మనం న్యూస్‌: నిరుపేద ప్రజలకు అండగా సీఎం కేసీఆర్ సారథ్యంలో అద్భుతమైన పథకాలు అమలుచేస్తున్నారని, గృహలక్ష్మి పథకం ప్రకటనతో బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ పెరిగిందని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ అన్నారు. కోహెడ మండలంలోని నకిరేకొమ్ముల గ్రామానికి చెందిన బిజేపి కార్యదర్శి తాళ్ళపల్లి పవన్, బిజేపి గ్రామకమిటీ సభ్యులు ముద్దమల్ల ప్రశాంత్, సిరిగిరి విజయ్, తాళ్ళపల్లి రాకేష్, తూర్పాటి అజయ్, సిరిగిరి శ్రీనివాస్, పర్వతం నరేశ్, వెల్ది అజయ్, బూర్ల అనిల్, బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని పార్టీలోకి కండువా కప్పి హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ స్వాగతం పలికారు. ఆనంతరం ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. కాంగ్రెస్, బీజేపి తీరును ఎండగట్టి, వాస్తవాలను ప్రజలకు తెలియపరచాలన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ స్థాపించిన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఉద్యమ పార్టీగా, అధికార పార్టీగా ఎంతో అభివృద్ధి సాధించుకుందన్నారు. దేశం కోసం కేసీఆర్ బీఆర్ఎస్‌గా మార్చారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజా సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అహర్నిషలు కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై



ఇతర పార్టీల నుండి నేతలు,బీఆర్ఎస్ పార్టీ వైపు పరుగులు పెడుతున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి పార్టీ ఆధ్వర్యంలో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి భీమా సౌకర్యాన్ని కూడా కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వ పథకాలు, సంక్షేమం చూసి, తట్టుకోలేక అధికార పార్టీ పై అసత్య ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని ఆయన మండిపడ్డారు. ప్రజలు వాస్తవ పరిస్థితులను గమనిస్తున్నారని, మోసపూరిత నాయకుల మాటలు వినే పరిస్థితుల్లో ప్రజలు లేరని ఆయన స్పష్టం చేసారు. కలిసికట్టుగా పార్టీ కోసం కృషి చేసి హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, ఎంపీపీ కొక్కుల కీర్తి-సురేశ్, జడ్పీటీసీ నాగరాజు శ్యామల, ఫ్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, బీఆర్ఎస్ పార్టీ మండల యువత అధ్యక్షుడు జాలిగం శంకర్, నకిరేకొమ్ముల గ్రామశాఖ అధ్యక్షుడు దొంగల తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షుడు గట్టు రమేశ్, గ్రామ యువత అధ్యక్షుడు కర్నాల అరవింద్, నూనే ప్రశాంత్, తదితరులున్నారు.

## తీరిన టెస్టు సెంచరీ దాహం

### మూడున్నరేళ్ల తర్వాత విరాట్ శతకం



అహ్మదాబాద్: టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ దాదాపు 1200 రోజుల నుంచి మోస్తున్న బరువును దింపేసుకున్నాడు. వన్డేలు, టీ20ల్లో సెంచరీలతో ఫామ్లోకి వచ్చిన విరాట్ కోహ్లీ.. టెస్టుల్లో మాత్రం మూడంకెల స్కోరు కోసం దాదాపు మూడున్నరేళ్లపాటు వేచి చూడాల్సి వచ్చింది. తాజాగా ఆసీస్తో అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్టు మ్యాచ్ తొలి ఇన్నింగ్స్లో విరాట్ కోహ్లీ సెంచరీ బాదాడు. విరాట్కు ఇది 28వ టెస్టు శతకం కాగా.. అన్ని ఫార్మాట్లు కలిసి మొత్తంగా 75వ సెంచరీ. మ్యాచ్ ఆరంభం నుంచి నిలకడగా ఆడుతూ వచ్చిన విరాట్ కోహ్లీ 241బంతుల్లో శతకం పూర్తి చేశాడు. 2019 నవంబర్ 22న బంగ్లాదేశ్పై టెస్టులో సెంచరీ నమోదు చేసిన విరాట్ కోహ్లీకి మరో శతకం సాధించడానికి దాదాపు 1200 రోజుల సమయం పట్టింది. దీని కోసం 41 టెస్టు ఇన్నింగ్స్లను తీసుకోవడం గమనార్హం. తన కెరీర్లో అత్యంత ఎక్కువ బంతులను తీసుకొని మరీ సెంచరీ సాధించడం ఇది రెండోసారి. ఇప్పుడు ఆసీస్పై 241 బంతుల్లో శతకం చేయగా.. గతంలో ఇంగ్లాండ్పై 289 బంతులను తీసుకున్నాడు.

**సెంచరీ విశేషాలు**

విరాట్ కోహ్లీ స్వదేశంలో దాదాపు పదేళ్ల తర్వాత ఆసీస్పై సెంచరీ నమోదు చేయడం గమనార్హం. గతంలో 2013లో చెపాక్ వేదికగా చేశాడు. దాదాపు 23 టెస్టుల్లోని 41 ఇన్నింగ్స్ తర్వాత విరాట్ కోహ్లీ సెంచరీ మార్కును తాకాడు. 2018/19 సీజన్లో బోర్డర్ - గావస్కర్ ట్రోఫీని దక్కించుకోవడంలో కోహ్లీ కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. విరాట్ కోహ్లీకిది 28వ టెస్టు సెంచరీ కాగా.. అన్ని ఫార్మాట్లలో కలిపి 75వ శతకం. దీంతో సచిన్ తెందూల్కర్ 'వంద' సెంచరీల రికార్డును అందుకోవాలంటే ఇంకా 25 శతకాలు చేయాలి. సచిన్ 664 మ్యాచుల్లో ఆడగా.. విరాట్ ఇప్పటి వరకు 493 మ్యాచులను మాత్రమే ఆడాడు.

# సెంచరీలతో విజృంభించిన కోహ్లీ, శుభ్మన్

### 571 పరుగులకి భారత్ ఆలౌట్



అహ్మదాబాద్: అహ్మదాబాద్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగో టెస్టు మ్యాచ్లో టీమిండియా మెరుగైన బ్యాటింగ్ ప్రదర్శన కనబర్చింది. తొలి ఇన్నింగ్స్లో ఆస్ట్రేలియా స్కోరు(480)ను దాటేసిన భారత్.. 571 పరుగులకి ఆలౌట్ అయ్యింది. దీంతో.. తొలి ఇన్నింగ్స్లో భారత్ 91 పరుగుల ఆధిక్యాన్ని సాధించింది. యంగ్ సెన్సేషన్ శుభ్మన్ గిల్ (128)తో పాటు టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (186) సెంచరీలతో చెలరేగడం వల్ల.. భారత్ ఇంత భారీ స్కోరు చేయగలిగింది. అక్షర్ పటేల్ (79), శ్రీకర్ భరత్ (44), పుజారా (42) కూడా బాగా రాణించగలిగారు. ఆస్ట్రేలియా బౌలర్ల విషయానికొస్తే.. టాడ్ మోర్ఫీ నథన్ లియోన్ చెరో మూడు వికెట్లు పడగొట్టగా, మిచెస్ స్టార్క్ మాథ్యూ తలా వికెట్ తీసుకున్నారు. సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా.. వికెట్ నష్టపోకుండా 3 పరుగులతో నాలుగో రోజు ఆటని ముగించింది. అంతకుముందు తొలి ఇన్నింగ్స్.. ఉస్మాన్ ఖ్వాజా (180), గ్రీన్ (114) అద్భుత సెంచరీలతో రాణించడంతో ఆస్ట్రేలియా 480 పరుగులు చేయగలిగింది. భారత బౌలర్లలో అశ్విన్ 6 వికెట్లతో విజృంభించగా.. షమీ రెండు వికెట్లు, అక్షర్ జడేజా చెరో వికెట్ తీసుకున్నారు. కాగా.. టీ20, వన్డేల్లో ఫామ్లోకి తిరిగొచ్చిన విరాట్ కోహ్లీ.. టెస్టుల్లో మాత్రం మూడంకెల స్కోరు కోసం దాదాపు మూడున్నరేళ్ల పాటు వేచి చూడాల్సి వచ్చింది. ఈ మ్యాచ్లో అతడు సెంచరీ బాదాడు. టెస్టుల్లో విరాట్కి ఇది 28వ శతకం కాగా, అన్ని ఫార్మాట్లు కలిపి మొత్తంగా 75వ సెంచరీ. మ్యాచ్ ఆరంభం నుంచి నిలకడగా ఆడుతూ వస్తున్న కోహ్లీ.. 241 బంతుల్లో శతకం పూర్తి చేశాడు. 2019 నవంబర్ 22వ తేదీన బంగ్లాదేశ్పై సెంచరీ నమోదు చేసిన కోహ్లీ.. ఇప్పుడు ఇంతకాలం గ్యాప్ తర్వాత ఆస్ట్రేలియాపై సెంచరీ సాధించాడు. సెంచరీ తర్వాత కోహ్లీ కాస్త జోష్ పెంచడాన్ని చూసి.. తప్పకుండా డబుల్ సెంచరీ చేస్తాడని అనుకున్నారు. కానీ.. 186 వ్యక్తిగత పరుగుల వద్ద మార్నస్కి క్యాచ్ ఇచ్చి, ఔటయ్యాడు.

చివరి రోజు ఆట తిప్పేస్తారా..?

ఇప్పుడిక భారత బౌలర్ల చేతిలోనే అంతా ఉంది. ప్రస్తుతం 88 పరుగులు వెనుకబడి ఉన్న ఆసీస్ను చివరి రోజు ఎంత త్వరగా ఔట్ చేయగలిగితే.. అప్పుడు మ్యాచ్ను భారత్ తన చేతుల్లోకి తీసుకోగలదు. సోమవారం ఆటలో తొలి సెషన్ కీలకంగా మారుతుంది. 150 లోపే కట్టడి చేస్తే మాత్రం భారత్ విజయం సాధించడం తేలికవుతుంది. అప్పుడు శ్రీలంక - కివీస్ సిరీస్ ఫలితంతో సంబంధం లేకుండా ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్కు టీమ్ఇండియా చేరడానికి మార్గం సుగమమవుతుంది.

## 'డబ్ల్యూటీసీ' ఫైనల్కు వెళ్తామా?



న్యూఢిల్లీ: ఇప్పుడంతా ఒకటే చర్చ.. ఆస్ట్రేలియాతో నాలుగో టెస్టు మ్యాచ్లో టీమ్ఇండియా గెలుస్తుందా.? లేదా..? ఎందుకంటే ఇక్కడ సిరీస్ విజయం కంటే అతి ముఖ్యమైన మరొక ఈవెంట్కు వెళ్లేందుకు బోర్డర్ - గావస్కర్ ట్రోఫీ ఫలితం కీలకంగా మారింది. ఆ ఈవెంటే ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్. బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో భాగంగా నాలుగు టెస్టుల సిరీస్లో భారత్ 2-1 ఆధిక్యంలో కొనసాగుతోంది. అహ్మదాబాద్ వేదికగా చివరి టెస్టు జరుగుతోంది. ఈ క్రమంలో సిరీస్ ఎలాగూ భారత్ నుంచి చేజారే అవకాశం లేదు. మ్యాచ్ డ్రా అయినా సిరీస్ మనదే అవుతుంది. ఇప్పుడున్న గందరగోళానికి తెరపడాలంటే సోమవారం వరకు ఆగాల్సిందే. ఎందుకంటే భారత్ - ఆసీస్ నాలుగో టెస్టుతో పాటు న్యూజిలాండ్ - శ్రీలంక తొలి టెస్టు చివరి రోజు వరకు వెళ్లింది.

**ఫైనల్ సమీకరణాలు ఇలా..**

'నాలుగో టెస్టులో ఆసీస్పై భారత్ విజయం సాధిస్తే.. టెస్టు సిరీస్ సొంతం చేసుకోవడంతో పాటు డబ్ల్యూటీసీ ఫైనల్కు టీమ్ఇండియా నేరుగా చేరుతుంది. అప్పుడు న్యూజిలాండ్పై శ్రీలంక 2-0 తేడాతో సిరీస్ విజయం సాధించినా భారత్కు ఎలాంటి ఇబ్బంది ఉండదు. 'ఒకవేళ నాలుగో టెస్టులో ఓడినా భారత్కు ఫైనల్ అవకాశం ఉంటుంది. కానీ, న్యూజిలాండ్ చేతిలో శ్రీలంక ఒక్క టెస్టు ఓడినా చాలు. అలాగే సిరీస్ డ్రా అయినా భారత్కు తిరుగుండదు. తొలి టెస్టులోనే కివీస్ గెలిచేస్తే రెండో టెస్టు ఫలితంపై మన ఫైనల్ బెర్తు ఆధారపడి ఉండదు.

## చరిత్ర సృష్టించిన నాథన్ లియోన్



అహ్మదాబాద్: ఆస్ట్రేలియా స్టార్ స్పిన్నర్ నాథన్ లియోన్ చరిత్ర సృష్టించాడు. భారతగడ్డపై అత్యధిక వికెట్లు పడగొట్టిన విదేశీ బౌలర్గా ఇంగ్లండ్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ డెరెక్ అండర్వుడ్ (16 టెస్టులలో 54 వికెట్లు) పేరిట ఉన్న రికార్డును తిరగరాశాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ-2023లో భాగంగా అహ్మదాబాద్ వేదికగా భారత్తో జరుగుతున్న నాలుగో టెస్టులో కేఎస్ భరత్ (44) వికెట్ పడగొట్టడం ద్వారా లియోన్ ఈ రేర్ ఫీట్ సాధించాడు. ప్రస్తుతం లియోన్ ఖాతాలో 55 వికెట్లు (11 టెస్టలలో) ఉన్నాయి. భారతగడ్డపై లియోన్ ఐదుసార్లు ఐదు వికెట్ల ఘనతను, ఓ సారి 10 వికెట్లు ఫీట్ను సాధించాడు. లియోన్, అండర్వుడ్ తర్వాత భారత గడ్డపై అత్యధిక టెస్ట్ వికెట్లు పడగొట్టిన విదేశీ బౌలర్ల జాబితాలో రిచీ బెనాడ్ (52), కోట్నీ వాల్ష్ (43), ముత్తయ్య మురళీధరన్ (40) మూడు నుంచి ఐదు స్థానాల్లో నిలిచారు.

**భారత్పై అత్యంత విజయవంతమైన స్పిన్నర్గా..**

ప్రస్తుత భారత పర్యటనలో చెలరేగిపోతున్న నాథన్ లియోన్.. పలు ఆసక్తికర రికార్డులను తన పేరిట లిఖించుకుంటున్నాడు. భారతగడ్డపై అత్యధిక వికెట్లు పడగొట్టిన విదేశీ బౌలర్ రికార్డుతో పాటు భారత్పై అత్యంత విజయవంతమైన స్పిన్నర్గానూ రికార్డు నెలకొల్పాడు. మొత్తంగా భారత్పై 26 టెస్ట్ మ్యాచ్లు ఆడిన లియోన్.. 9 సార్లు ఐదు వికెట్ల ఘనతతో పాటు 2 సార్లు 10 వికెట్ల ఘనత సాధించి 115 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. భారతపై ఏ స్పిన్నర్ ఇన్ని వికెట్లు పడగొట్టలేదు. అలాగే భారత్పై అత్యధిక ఫైఫర్లు సాధించిన బౌలర్గాను లియోన్ రికార్డు నెలకొల్పాడు. భారత్పై అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్ల జాబితాలో లియోన్కు ముందు ఇంగ్లండ్ వెటరన్ పేసర్ జేమ్స్ ఆండర్సన్ (139) మాత్రమే ఉన్నాడు.

## జగజ్జేత ఇంగ్లండ్కు ఘోర పరాభవం

### బంగ్లా పులుల చేతిలో సిరీస్ ఓటమి



ఢాకా: టీ20 వరల్డ్ ఛాంపియన్, 2022 పొట్టి ప్రపంచకప్ విన్నర్ ఇంగ్లండ్కు పసికూన బంగ్లాదేశ్ ఊహించని షాకిచ్చింది. స్వదేశంలో జరుగుతున్న మూడు మ్యాచ్ల టీ20 సిరీస్లో తొలి రెండు మ్యాచ్లు గెలవడం ద్వారా 2-0 తేడాతో సిరీస్ను కైవసం చేసుకుంది.ఢాకా వేదికగా ఇవాళ (మార్చి 12) జరిగిన రెండో టీ20లో 4 వికెట్ల తేడాతో జగజ్జేతను మట్టికరిపించిన బంగ్లాదేశ్.. వన్డే సిరీస్లో ఎదురైన పరాభవానికి (1-2) ప్రతీకారం తీర్చుకుంది.ఈ సిరీస్లో తొలి రెండు వన్డేల్లో ఓటమిపాలైన బంగ్లా పులులు.. ఆతర్వాత అనూహ్యంగా పుంజుకుని ఆఖరి వన్డేలో, తొలి రెండు టీ20ల్లో వరుస విజయాలు సాధించారు. సొంతగడ్డపై ప్రత్యర్థి ఎంతటి వారైనా తిరుగులేని ఆధిపత్యం ప్రదర్శించే బంగ్లా టైగర్స్..అండర్ డాగ్స్గా తమపై ఉన్న ముద్రను కొనసాగించారు.మ్యాచ్ విషయానికొస్తే.. రెండో టీ20లో టాస్ గెలిచి తొలుత బౌలింగ్ చేసిన బంగ్లాదేశ్.. ఇంగ్లండ్ను 117 పరుగులకే ఆలౌట్ చేసింది. మొత్తం 20 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేసిన బట్లర్ సేన.. ఒక్కో పరుగు రాబట్టేందుకు నానా తంటాలు పడింది. బంగ్లా సంచలన స్పిన్నర్ మెహిది హసన్ మీరజ్ (4-0-12-4) ఇంగ్లండ్ పతనాన్ని శాశించగా.. తస్కిన్ అహ్మద్ (1/27), ముస్తాఫిజుర్ (1/19), షకీబ్ అల్ హసన్ (1/13), హసన్ మహమూద్ (1/10) తలో చేయి వేశారు.ఇంగ్లండ్ ఇన్నింగ్స్లో సాల్ట్ (25), మొయిన్ అలీ (15), బెన్ డక్కెట్ (28), సామ్ కర్రన్ (12), రెహాన్ అహ్మద్ (11) మాత్రమే రెండంకెల స్కోర్ చేశారు. ఫలితంగా మ్యాచ్ గెలవడంతో పాటు సిరీస్ను కూడా కైవసం చేసుకున్నారు. ఇంగ్లండ్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్ 3 వికెట్లు పడగొట్టగా.. సామ్ కర్రన్, మొయిన్ అలీ, రెహాన్ అహ్మద్ తలో వికెట్ దక్కించుకున్నారు. బంతితో పాటు బ్యాట్తోనూ రాణించిన మెహిది హసన్కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది.

## రికార్డులు బద్దలు.. అశ్విన్పై కుంబ్లే స్పెషల్ ట్వీట్



న్యూఢిల్లీ: బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో టీమ్ఇండియా టాప్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అదరగొట్టేస్తున్నాడు. ఈ క్రమంలో పలు రికార్డులను అధిగమిస్తూ ముందుకు సాగుతున్నాడు. తాజాగా నాలుగో టెస్టులోనూ అశ్విన్ తొలి ఇన్నింగ్స్లో ఆరు వికెట్ల ప్రదర్శన చేశాడు. ఈ క్రమంలో క్రికెట్ దిగ్గజం అనిల్ కుంబ్లేకు చెందిన రెండు రికార్డులను అశ్విన్ అధిగమించాడు. దీంతో క్రికెట్ ప్రపంచమంతా అశ్విన్ను పొగడ్తలతో ముంచెత్తింది. తాజాగా అనిల్ కుంబ్లే కూడా స్పందించాడు. ''అశ్విన్ది అద్భుతమైన బౌలింగ్. అతడో క్లాసిక్ ప్లేయర్'' అనే అర్థం వచ్చేలా ట్వీట్ చేశాడు.ఆసీస్పై నాలుగో టెస్టులో 91 పరుగులకు అశ్విన్ ఆరు వికెట్లు తీశాడు. దీంతో బోర్డర్ - గావస్కర్ ట్రోఫీ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్గా అశ్విన్ అవతరించాడు. ఇప్పటి వరకు అశ్విన్ 113 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. భారత్ బౌలర్గా అనిల్ కుంబ్లే (111) పేరిట ఉన్న ఈ రికార్డును అశ్విన్ అధిగమించాడు. అలాగే ఒకే ఇన్నింగ్స్లో 5 అంతకంటే ఎక్కువ వికెట్లను స్వదేశం వేదికగా 26వ సారి అశ్విన్ పడగొట్టాడు. ఇందులోనూ అనిల్ కుంబ్లేను అధిగమించాడు. అయితే, అత్యధిక టెస్టు వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో అశ్విన్ (473) 9వ బౌలర్గా ఉన్నాడు. అనిల్ కుంబ్లే (619) ఐదో స్థానంలో ఉన్నాడు. నాలుగో టెస్టులో నాలుగో రోజు ఆట కొనసాగుతోంది. ఆసీస్ తన తొలి ఇన్నింగ్స్లో 480 పరుగులకు ఆలౌటైన విషయం తెలిసిందే.

# ప్రతి దానిలో మాకంటే నాన్న ఒక అడుగు ముందే ఉంటారు: రామ్ చరణ్



ఎన్నో రోజులుగా సినీ ప్రియులు ఎదురుచూస్తున్న ఆస్కార్ వేడుక మరికొన్ని గంటల్లో ప్రారంభం కానుంది. ప్రస్తుతం ఎక్కడ చూసినా ఆస్కార్ మాటే మారుమోగుతోంది. ప్రపంచ దేశాల ప్రేక్షకుల మనసులు దోచుకున్న 'నాటు నాటు' పాటకు ఆస్కార్ దక్కాలని అందరూ కోరుకుంటున్నారు. ఇక ఈ వేడుకకు హాజరయ్యే ముందు మెగా పవర్స్టార్ రామ్ చరణ్ అమెరికాలో అభిమానులతో ముచ్చటించారు. తన కోసం ఎక్కడెక్కడి నుంచో వచ్చిన ఫ్యాన్స్కు ధన్యవాదాలు తెలిపారు. ''అమెరికాలో ఓ సినిమాకు వెళ్లడం ఎంత కష్టమో నాకు తెలుసు. అలాంటిది నాకోసం చాలా దూరం నుంచి ఇంతమంది వచ్చారు. మీ అందరి ప్రేమాభిమానాల గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. అందుకే మిమ్మల్ని నా గుండెల్లో పెట్టుకుంటున్నాను. మేము ఇలా ఉన్నామంటే మీ అందరి అభిమానమే కారణం. తెలుగు వాళ్లుగా మనం 'ఆర్ఆర్ఆర్'తో చరిత్ర సృష్టించాం. అమెరికాలోని మెగా ఫ్యాన్స్ అసోసియేషన్ నిర్వహించిన ఈ ఈవెంట్కు మెగా అభిమానులు భారీగా హాజరయ్యారు. రామ్ చరణ్కు గ్రాండ్గా వెల్కమ్ చెప్పి.. ఆయనపై వారికి ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. అక్కడకు వచ్చిన అభిమానులు 'మెగాస్టార్కు భక్తులు ఉంటారు' అని కేరింతలు పెట్టగా.. చరణ్ భావోద్వేగానికి గురయ్యారు. పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నా రంటూ మెగా ఫ్యాన్స్ను రామ్చరణ్ అభినందించారు. విరాళాలు సేకరించి మంచి పనులకు ఉపయోగిస్తున్నారని.. సేవ చేయడం కోసం వేర్వేరు డ్రైవ్లను నిర్వహిస్తున్నందుకు అభిమాన సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఈవెంట్కు వచ్చిన వాళ్లందరితో చరణ్ ఫొటోలు దిగారు. ఈ ట్రిప్ను ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు.

## విల్స్మిత్ చెంపదెబ్బ.. ఇప్పటికీ నన్ను బాధిస్తోంది: క్రిస్ రాక్



ఆస్కార్ అవార్డు వేడుకల్లో అత్యంత వివాదాస్పద ఘటన విల్స్మిత్ చెంపదెబ్బ. గతేడాది జరిగిన ఆస్కార్ అవార్డు ప్రదానోత్సవం సందర్భంగా వ్యాఖ్యాత క్రిస్రాక్ వ్యవహార శైలికి మండిపడ్డ విల్స్మిత్ వేదిక పైనే ఆయనపై చేయిచేసుకున్నారు. అవార్డుల వేడుకలో ఉన్నవారితో పాటు, కార్యక్రమాన్ని వీక్షిస్తున్న కోట్లాది మంది ఒక్కసారిగా నివ్వెరపోయారు. ఆ ఘటన ఇప్పటికీ తనని బాధిస్తోందని తాజాగా క్రిస్ రాక్ చెప్పుకొచ్చాడు. ''ప్రతి ఒక్కరికీ తెలుసు. ఏడాది కిందట నేను చెంపదెబ్బ తిన్నాను. అందరి ముందు అతను నన్ను కొట్టాడు. 'ఆ సంఘటన మిమ్మల్ని బాధించిందా' అని కొంతమంది నన్ను అడిగారు. 'ఇప్పటికీ నేను బాధపడుతున్నా. ఆ దెబ్బ నా చెవుల్లో మార్మోగుతూనే ఉంది. అయితే నేను బాధితుడిని కాదు. అందుకు నేనేమీ కన్నీళ్లు పెట్టుకోను'' అని చెప్పుకొచ్చాడు.

**ఇంతకీ గతేడాది ఏం జరిగిందంటే?**

94వ ఆస్కార్ ప్రదానోత్సవం సందర్భంగా వ్యాఖ్యాతగా వ్యవహరించిన కమెడియన్ క్రిస్ రాక్ హాస్యాన్ని పండించే క్రమంలో ప్రముఖ నటుడు విల్ స్మిత్ భార్య జాడా పింకెంట్ ప్రస్తావన తీసుకొచ్చారు. అలోపేసియా అనే అనారోగ్యం జాడా పూర్తిగా గుండుతో కన్పించడంతో.. క్రిస్ రాక్ ఆమెను 'జీ.ఐ.జేన్' చిత్రంలో 'డెమి మూర్' పోషించిన పాత్రతో పోల్చారు. దీంతో సహించలేకపోయిన విల్ స్మిత్ నేరుగా వేదికపై వెళ్లి క్రిస్ చెంప పగలగొట్టారు. ఈ ఘటన జరిగిన కొద్ది సేపటి తర్వాత విల్ స్మిత్ ఉత్తమ నటుడిగా ఆస్కార్ అందుకున్నారు. అనంతరం, ఘటనపై స్పందించిన స్మిత్ అకాడమీ, సహచరులకు క్షమాపణలు తెలిపారు. అకాడమీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. అకాడమీ నిర్వాహకులు విల్ స్మిత్ని ఆస్కార్ వేడుకలకు హాజరుకా కుండా పదేళ్లపాటు నిషేధం విధించారు.

## అప్పుడు ఆత్మహత్య చేసుకోవాలనుకున్నా కపిల్ శర్మ సంచలన వ్యాఖ్యలు



ప్రస్తుతం బాలీవుడ్లో ఉన్న ప్రముఖ కమెడియన్లలో కపిల్ శర్మ ఒకరు. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఈ ఫీల్డ్లోకి అడుగుపెట్టిన అతడు.. అనతికాలం లో నే ఎవరికీ అందనంత స్థానానికి ఎదిగాడు. తమ సినిమా ప్రమోషన్ల కోసం బాలీవుడ్ స్టార్స్ అందరూ ఇతని షోకి క్యూ కడుతున్నారంటే, అతని రేంజ్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. అలాంటి కపిల్ శర్మ.. ఒకప్పుడు గడ్డు పరిస్థితుల్ని కూడా ఎదుర్కొన్నాడు. కొన్ని అనుకోని పరిస్థితుల కారణంగా అతని కెరీర్ డౌన్ఫాల్ అయ్యింది. అప్పుడు ఒంటరితనాన్ని అనుభవించిన కపిల్.. ఆత్మహత్య కూడా చేసుకోవాలని అనుకున్నాడట! ఈ సంచలన విషయాన్ని తన జ్విగాటో సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో భాగంగా తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో వెల్లడించాడు. కపిల్ శర్మ మాట్లాడుతూ.. ''2017లో నేను చేసిన ఫిరంగి సినిమా సరిగ్గా ఆడలేదు. ఆ టైంలో ఒంటరిగా అయిపోయినట్టు ఉంటుందని.. అలాంటి దశను దాటిన తర్వాతే మీ చుట్టూ జరుగుతన్న విషయాలను గమనించడం ప్రారంభిస్తారని అన్నాడు. ఒక కళాకారుడు సెన్సిటివ్గా ఉన్నాడంటే.. దానర్థం అతడు తెలివి తక్కువవాడు కాదని వివరించాడు. జీవితంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నాకే.. బాధ, సంతోషం ఏదైనా కొంతవరకే ఉంటాయని తనకు అర్థమైందని కపిల్ చెప్పుకొచ్చాడు.

మనం మూవీ

## 'నాటు నాటు'లో డ్యాన్స్ కంటే.. అదే కష్టంగా అనిపించింది: ఎన్టీఆర్



మరికొన్ని గంటల్లో జరగనున్న ఆస్కార్ వేడుక కోసం యావత్ సినీ ప్రపంచం ఆసక్తిగా ఎదరుచూస్తోంది. అంతర్జాతీయ వేదికపై తెలుగు సినిమా సత్తా చాటాలని కొన్ని కోట్లమంది కోరుకుంటున్నారు. ఇక ఈ వేడుక కోసం అమెరికా వెళ్లిన 'ఆర్ఆర్ఆర్' టీం వరుస ఇంటర్వ్యూలతో సందడి చేస్తోంది. తాజాగా ఎన్టీఆర్ ఓ హాలీవుడ్ ఛానల్తో మాట్లాడారు. 'నాటు నాటు' పాట రిహార్సల్స్ గురించి మాట్లాడారు. ''నాటు నాటు'లో మేము చేసిన డ్యాన్స్ కంటే మేమిద్దరం ఒకే సింక్లో చేయడం చాలా కష్టంగా అనిపించింది. నేను, చరణ్ ఆ పాట కోసం రోజుకు 3 గంటలు ప్రాక్టీస్ చేసే వాళ్లం. అలాగే షూటింగ్ సమయంలో, షూటింగ్కు ముందు ఎన్నోసార్లు రిహార్సల్స్ చేశాం. నా కాళ్లు ఇంకా నొప్పులు పుడుతూనే ఉన్నాయి. ఆ పాట షూటింగ్ సమయంలో రాజమౌళి మా ఇద్దరి మూమెంట్ ఒకేలా ఉండాలని ఎన్నో టేక్లు తీసుకున్నారు. ఇంతలా ప్రేక్షకులు గమనిస్తారా..? అని అనుకున్నాను. ఇక ఇంతకు మించి ఒక నటుడిగా నేనేం అడుగగలను. ఈ వేడుక కోసం నేను ఎంతగానో ఎదురుచూస్తున్నాను. ఓ నటుడిగా కాకుండా ఓ భారతీయుడిగా ఆ వేడుకకు హాజరవుతాను. నా వస్త్రధారణలోనూ భారతీయత కనిపించేలా ప్రయత్నిస్తాను'' అని ఎన్టీఆర్ అన్నారు.

## టాలీవుడ్లోకి మరో విలన్



ఓ సినిమాకు హీరో పాత్ర ఎంత ముఖ్యమో.. విలన్ పాత్ర కూడా అంతే ముఖ్యం. కథానాయకుడితో పోటాపోటిగా విలన్ పాత్ర ఉంటేనే ఆ సినిమా విజయం సాధిస్తుంది. ప్రతి సినిమాలోనూ హీరో, విలన్.. ఆ ఇద్దరూ తలపడే సీన్స్ మూవీలో మేజర్ హైలైట్ అవుతుంటాయి. అలా ఇప్పటికే తెలుగు తెరపై ఎందరో విలన్స్ లైమ్ లైట్ లోకి రాగా.. తాజాగా టైగర్ శేషాద్రి అనే మరో విలన్ గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్నారు. నటరత్నాలు అనే సినిమాతో విలన్గా ఆయన పరిచయం కాబోతున్నారు.సినిమా ప్రమోషన్స్లో భాగంగా తాజాగా విలన్ టైగర్ శేషాద్రి లుక్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ లుక్లో గుబురు గడ్డంతో ఎంతో సీరియస్ లుక్లో ఆయన కనిపిస్తున్నారు. ఈ సినిమాకు శంకర్ మహదేవ్ సంగీతాన్ని అందిస్తుండగా.. సుదర్శన్, ఇనయ సుల్తానా, రంగస్థలం మహేష్, టైగర్ శేషాద్రి కీలక పాత్రలు పోషిస్తున్నారు. త్వరలోనే సినిమా విడుదల తేదిని ప్రకటిస్తామని చిత్రబృందం పేర్కొంది.

## దసరా సినిమాకి కష్టాలు తప్పేలా లేవు...



నేచురల్ స్టార్గా తెలుగులో హిట్స్ కొడుతున్న నాని, పాన్ ఇండియా మార్కెట్ ని టార్గెట్ చేస్తూ 'దసరా' సినిమా చేస్తున్నాడు. శ్రీకాంత్ ఓడెల డైరెక్ట్ చేసిన ఈ మూవీలో కీర్తి సురేష్ హీరోయిన్గా నటించింది. రా అండ్ రస్టిక్ మేకింగ్తో ఆడియన్స్ దృష్టిలో పడిన దసరా మూవీపై భారి అంచనాలు ఉన్నాయి. ఈ మూవీతో నాని పాన్ ఇండియా హీరో అవుతాడని సినీ అభిమానులు కాన్ఫిడెంట్గా ఉన్నారు. అయితే నాని దసరా సినిమాతో పాన్ ఇండియా హిట్ కొట్టడం అంత ఈజీగా కనిపించట్లేదు. దసరా సినిమా రిలీజ్ అవుతున్న మార్చ్ 30నే బాలీవుడ్లో అజయ్ దేవగన్ నటించిన 'భోలా' సినిమా రిలీజ్ అవుతోంది. కార్తీ నటించిన ఖైదీ సినిమాకి రీమేక్ గా తెరకెక్కిన భోలా సినిమాపై బాలీవుడ్ బాక్సాఫీస్ భారీ ఆశలు పెట్టుకుంది. అక్కడి ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం అజయ్ దేవగన్ భోలా సినిమాతో సాలిడ్ హిట్ కోడతాడట. ఈ మూవీ కారణంగా హిందీలో దసరా సినిమాకి కష్టాలు తప్పేలా కనిపించట్లేదు. నార్త్లోనే కాదు దసరా సినిమాకి సౌత్లో కూడా స్ట్రాంగ్ కాంపిటీషన్ ఉంది. తమిళ్లో శింబు నటించిన 'పత్తు తల' సినిమా మార్చ్ 30న రిలీజ్ కానుంది. కన్నడ సూపర్ స్టార్ శివన్న నటించిన 'మఫ్టీ' సినిమాకి రీమేక్గా 'పత్తు తల' తెరకెక్కింది. టీజర్, సాంగ్స్తో పత్తు తల సినిమాపై అంచనాలు పెరుగుతున్నాయి. కన్నడలో టాలెంటెడ్ యాక్టర్ ధనంజయ నటించిన 'హోయిసాలా' మూవీ మార్చ్ 30న రిలీజ్ షెడ్యూల్ అయ్యి ఉంది. ధనంజయ పోలీస్గా నటించిన ఈ మూవీ హిట్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇలా హిందీలో 'భోలా', కన్నడలో 'హోయిసాలా', తమిళ్ లో 'పత్తు తల' సినిమాల నుంచి 'దసరా' సినిమాకి గట్టి పోటీ ఎదురవ్వనుంది. మరి ఈ కాంపిటీషన్ని దృష్టిలో పెట్టుకోని నాని 'దసరా' సినిమా రిలీజ్ని వాయిదా వేస్తాడా లేక కంటెంట్ని నమ్మి చెప్పిన డేట్కే మార్చ్ 30న రిలీజ్ చేస్తాడేమో చూడాలి.

## 'రానా నాయుడు'.. క్షమాపణలు చెప్పిన రానా



'రానా నాయుడు' సిరీస్ను అసహ్యించుకుంటోన్న వారికి నటుడు రానా క్షమాపణలు చెప్పారు. మరోవైపు ఈ క్రైమ్, యాక్షన్ డ్రామా నెట్ఫ్లిక్స్ ట్రెండింగ్ లోకి రావడం పట్ల ఆయన ఆనందం వ్య క్తం చేశారు. తమ సిరీ స్కు ఇంతటి ఆదరణ అందించిన సినీ ప్రియులకు ధన్యవాదాలు చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఉదయం ట్వీట్ చేశారు. అలాగే, ఈ సిరీస్ను కుటుంబంతో కాకుండా ప్రతి ఒక్కరూ ఒంటరిగా చూడాలని మరోసారి స్పష్టం చేశారు. వెంకటేశ్, రానా ప్రధాన పాత్రధారులుగా తెరకెక్కిన సరికొత్త వెబ్ సిరీస్ 'రానా నాయుడు'. సుప్రన్ వర్మ, కరణ్ అన్షుమన్ దర్శకత్వం వహించిన ఈ సిరీస్ నెట్ఫ్లిక్స్ వేదికగా ప్రేక్షకులకు అందుబాటులో ఉంది. మార్చి 10న విడుదలైన ఇది సు మారు రెండు రోజుల్లోనే నెట్ఫ్లిక్స్ టాప్ ట్రెండింగ్ లిస్ట్లోకి చేరింది. ఇదే విష యాన్ని సదరు ఓటీటీ ప్లాట్ఫఋూమ్ తెలియజేసింది. భారత్ టాప్ ట్రెండింగ్ షోల్లో 'రానా నాయుడు' ప్రథమ స్థానంలో ఉన్నట్లు వెల్లడించింది. దీనిపై తాజాగా రానా స్పందించారు. ఈ క్రమంలో రానా వాళ్లందరికీ సారీ చెప్పారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.